ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 16.06.2024 | సంపుటి : 10 సంచిక : 337 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# ఆరోగ్య తెలంగాణ



## భారీగా డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది నియామకానికి సర్కారు నిర్ణయం

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో మొత్తం 755 ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్**

**531 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 193 ల్యాబ్ టెక్నీషియన్, 31 స్టాఫ్ నర్సుల పోస్టులకు పచ్చజెండా**



**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో 755 ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 531 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. వివిధ ఆస్పత్రుల్లో 31 స్టాఫ్ నర్సులు, వ్యాధి నిర్ధారణ కోసం 193 ల్యాబ్ టెక్నీషియల్ పోస్టుల భర్తీ కోసం త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర వైద్యారోగ్య సేవల నియామక బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఓ వైపు వర్షాకాలం సీజనల్ జ్వరాలు ప్రబలుతుండటం, మరోవైపు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది కొరత ఉన్నందన వైద్యారోగ్య శాఖలో ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు ద్వారా ఈ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టిసారించింది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు.

# 20 మంది ఐఏఎస్‌ల బదిలీలు

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది.బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ ఝా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు.ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను

మిగతా 2లో..

## రాజకీయ కక్ష సాధింపు కోసమే

# కమిషన్



### మీ ముందుకొచ్చి నేనేం చెప్పినా ప్రయోజనం ఉండదు: కేసీఆర్

- చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు చేశాం
- తెలంగాణలో నిరంతర విద్యుత్ కోసం కృషి చేశాం
- ఈఆర్‌సి నిబంధనలు విరుద్ధంగా కమిషన్
- మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు
- కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు
- వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి
- జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డికి మాజీ సీఎం లేఖ

**హైదరాబాద్(జనంసాక్షి):** విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా

మిగతా 2లో..

**ఇదేందయా ఇది..!**

# ఇందిరా గాంధీనే 'మదర్ ఆఫ్ ఇండియా'



కమ్యూనిస్టు ఈకే.నాయనార్ కాంగ్రెస్ నేత మాజీ సీఎం కరుణాకరన్‌లు నా రాజకీయ గురువులు

కేంద్రమంత్రి సురేష్ గోపీ సంచలన వ్యాఖ్యలు

**త్రిశ్సూర్(జనంసాక్షి):** కేరళలోని త్రిశ్సూర్ లోక్‌సభ స్థానం నుంచి భాజపా తరఫున ఎన్నికైన సినీ నటుడు సురేశ్ గోపి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీని 'మదర్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించారు. కేరళకు చెందిన కాంగ్రెస్ మాజీ సీఎం కె.కరుణాకరన్, మార్క్సిస్టు నేత ఈకే నాయనార్‌లు తన రాజకీయ గురువులుగా పేర్కొన్నారు. మోదీ కేబినెట్‌లో సహాయ మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన.. శనివారం త్రిశ్సూర్‌లో పర్యటించారు. కరుణాకరన్ స్మారకమైన మురళీ మందిరాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన గురు సమానులైన కరుణాకరన్‌కు నివాళులర్పించేందుకే ఇక్కడికి వచ్చానని సురేశ్ గోపి పేర్కొన్నారు. దీనికి రాజకీయాలను ఆపాదించొద్దని విలేకరులకు సూచించారు. కరుణాకరన్‌తో తనకు మంచి సంబంధాలు ఉండేవని, ఆయన సతీమణి కల్యాణి కుట్టి తనకు తల్లి

మిగతా 2లో..

**త్వరలో ఏపీలోనూ మహిళలకు**

## ఉచిత బస్సు ప్రయాణం




ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

వార్త 2లో

# నీట్ పేపర్ ఖరీదు రూ.30 లక్షలు

### ఒక్కో అభ్యర్థి చెల్లించిన మొత్తమిది • దర్యాప్తులో నిగ్గుతేలుతున్న నిజాలు



**పట్నా(జనంసాక్షి):** దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ ప్రవేశ పరీక్ష 2024 లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్న పత్రం లీకైనట్లు సమాచారం రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దీన్ని తోసిపుచ్చింది. అయితే, తాజాగా బిహార్ ఆర్థిక నేరాల విభాగం చేపట్టిన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ చేసినందుకు కొందరు అభ్యర్థులు రూ.30 లక్షల చొప్పున చెల్లించినట్లు బయటపడిందట. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఇందులోభాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పని చేసే ఓ జూనియర్ ఇంజినీర్ కూడా ఉన్నాడు. పేపర్ లీక్ గ్యాంగ్‌తో కలిసి తాను

మిగతా 2లో..



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### ఒక భద్రతా సిబ్బంది సహా 8మంది మావోయిస్టులు మృతి

**రాయపూర్,జూన్15(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో మరోమారు ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు

మిగతా 2లో..

# కర్ణాటకలో పెట్రో రాష్ట్ర సుంకం పెంపు

### లీటర్ పెట్రోల్‌పై 3కు పైగా పెరుగుదల • వెంటనే అమల్లోకి ఆదేశాలు



**బెంగళూరు(జనంసాక్షి):** వాహనదారులకు కర్నాటకలో కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్లు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాహనదారులకు గట్టి షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పరిధిలోని సేల్స్

మిగతా 2లో..

# ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### లోయలోపడ్డ వాహనం • ఎనిమిది మంది మృత్యువాత



**నైనిటాల్(జనంసాక్షి):** ఉత్తరాఖండ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రప్రయోగ్ లోని బ్రదీనాథ్ హైవే సమీపంలో అదుపుతప్పి టెంపో వాహనం లోతైన లోయలో పడింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందారు. మరి కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో టెంపోలో 17 మంది ప్రయాణిస్తున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన ఔఆఖీఈ, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. లోయలో నుంచి

మిగతా 2లో..



# మేడిగడ్డ వద్ద బ్యారేజీను కేసీఆరే సూచించారు

### అంతా ఆయన చెప్పినట్టే చేశాం • మాకేం సంబంధం లేదు

- మేం తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీను సూచించాం • కానీ అప్పటి ప్రభుత్వం మా ప్రతిపాదన పట్టించుకోలేదు
- జస్టిస్ ఘోష్ ముందు రిటైర్డ్ ఇంజనీర్ల వాదన • కాళేశ్వరంపై విచారణ వేగవంతం చేసిన కమిషన్

**హైదరాబాద్,జూన్15(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నాటి ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ కర్త, కర్మ, క్రియ అని రిటైర్డ్ ఇంజనీర్లు తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజ్‌ను కేసీఆర్ సూచించారని.. తమ్మిడిహట్టి వద్ద ప్రపోజ్ చేసినా దాన్ని పక్కకు పడేశారని ఇంజనీర్లు వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 2015లో వేసిన అనంతరాములు కమిటీలోని రిటైర్డ్ ఇంజనీర్లతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఇంజనీర్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి కీలకమైన సమాచారాన్ని అందించారు. అనంతరాములు కమిటీ రిపోర్టును పట్టించుకోలేదని అన్నారు. రిపోర్టును అప్పటి ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావు కేసీఆర్‌కు అందించినా తాను సంతకం చేయకుండా ఓ మూలన పడేశారని వాపోయారు. అనంతరం జస్టిస్ ఘోష్ స్పందించారు. తాను పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని తేల్చిచెప్పారు. విచారణకు రాకపోతే తనకు ఏం చేయాలో తెలుసన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లతో సమావేశమైన ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టులోని సబ్ క్రాంటాక్ట్ వ్యవస్థపై ఆరా తీశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీల అకౌంట్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ పరిశీలించే యోచనలో ఉన్నారు. వీటితో పాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి డేటా తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఆ అకౌంట్ల లెక్కలు చూస్తే అసలు విషయం బయట పడుతుందని..

మిగతా 2లో..

# త్వరలో బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం

### పురోగతిలో చర్చలు • త్వరలోనే ప్రక్రియ పూర్తి • మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సూర్యాపేట(జనంసాక్షి):** బీజేపీలో బీఆర్‌ఎస్ పార్టీని విలీనం చేసేందుకు చర్చలు జరుగు తున్నాయని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరోలనే బిజెపిలో బిఆర్‌ఎస్ విలీనం కావడం ఖాయమని అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, కేసీఆర్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. సంతోష్ రావు, వినోద్ కుమార్, నమస్తే తెలంగాణ ఎండీ దామోదర్, కేటీఆర్ లు కలిసి.. బీఆర్‌ఎస్ పార్టీని విలీనం చేయడానికి బీజేపీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. ఎల్ నర్సింహారెడ్డి విచారణ కమిటీని కేసీఆర్ రద్దు చేయడం అనడం విడ్డూరమన్నారు. యాదాద్రి, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లలో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. త్వరలో ఆధారాలతో సహా నిరూపిస్తామని ఆయన చెప్పారు. కేసీఆర్ హయాంలో గొర్రెల స్కామ్ లో కూడా రూ.7 వందల కోట్ల స్కాం జరిగిందన్నారాయన. దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణ చేపట్టిందని తెలిపారు. ఢిల్లీలో రూ.11 వందల కోట్ల లిక్కర్ స్కామ్ చేసి.. కవిత జైల్లో ఊచల లెక్కబెడుతోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో ప్రభాకర్ రావుతో సహా అందరూ జైలుకు వెళ్తారని మంత్రి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే ఏడేళ్ల వరకు బెయిలు రాదన్నారు. అందుకే అమెరికా నుంచి ప్రభాకర్ రావును రానివ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్.. ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని మంత్రి విమర్శించారు.

### ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడైనా

# కూలిపోవచ్చు

కానీ మేం అలా జరగాలని కోరుకోవట్లేదు

ప్రధానికి మాత్రం మంచిని కొనసాగించే అలవాటు లేదు • ఖర్గే కీలక వ్యాఖ్యలు

**బెంగళూరు(జనంసాక్షి):** కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మోదీ సర్కారు పొరపాటుగా ఏర్పాటైందని, ఏ క్షణమైనా

మిగతా 2లో..



# ఇందిరా గాంధీనే 'మదర్ ఆఫ్ ఇండియా'

వంటి వారని పేర్కొన్నారు. మార్క్సిస్టు నేత నాయనార్, ఆయన భార్య శారద టీచరన్‌ను సైతం తల్లిదండ్రులతో సమానంగా భావిస్తానని చెప్పారు. కన్నూర్‌లోని నాయనార్ నివాసాన్ని ఇటీవలే సందర్శించినట్లు చెప్పారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీని మదర్ ఆఫ్ ఇండియాగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మూల పురుషుడు కరుణాకరన్ అని చెప్పారు. పాలనా విషయాల్లో ఆమె సాహసోపేత నిర్ణయాలు తీసుకునేవారని పేర్కొన్నారు. 2019లోనే మురళీ మందిరాన్ని సందర్శించాలని అనుకున్నానని, రాజకీయ కారణాల వల్ల అప్పట్లో కుదరలేదన్నారు.త్రిశ్శూర్ స్థానం నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. సీపీఐ నేత వీఎస్ సునీల్‌కుమార్‌పై 74 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. సురేశ్ గోపికి 4.12 లక్షల ఓట్లు రాగా, సునీల్ కుమార్‌కు 3.37 లక్షల ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ నేత కె.మురళీధరన్‌కు 3.28 లక్షల ఓట్లు పోలయ్యాయి. సురేశ్ గోపి కొనియాడిన కరుణాకరన్ తనయుడే ఈ మురళీధరన్.

# ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు

కూలిపోతుందని జోస్యం చెప్పారు. మోదీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు. ఇది మైనార్టీ ప్రభుత్వం. ఎన్డీయే సర్కారు ఎప్పుడైనా కూలి పోవచ్చు. కానీ, ప్రభుత్వం కూలిపోవాలని మేం కోరు కోవట్లేదు. దేశానికి మంచి జరగాలి. అందుకోసం కలిసికట్టుగా పనిచేయాలనే మేం ఆశిస్తున్నాం. కానీ, ప్రధానికి మాత్రం మంచిని కొనసాగించే అలవాటు లేదు. ఏదేమైనప్పటికీ దేశాన్ని బలోపేతం చేయడం కోసం మేం పూర్తి సహకారం అందిస్తాం" అని ఖర్గే వ్యాఖ్యానించారు.అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఎన్డీయే మిత్రపక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలను గుర్తుచేస్తూ ఖర్గేపై విమర్శలు గుప్పించాయి. "మెజార్టీ రాకుండానే పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలను నడిపించలేదా?అని జేడీయూ నేత ఒకరు ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే..

## వెన్నుపోటు పొడిచినవారికి తలుపులు మూసేశాం: ఉద్ధవ్ థాక్రే

ముంబై(జనంసాక్షి):మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను వీడిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోబోనని తెలిపారు. సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి ఈ మేరకు మెసేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో శనివారం ఆ కూటమి నేతలు సమావేశమయ్యారు. ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్, కూటమిలోని ఇతర సీనియర్ నేతలతో పాటు ఉద్ధవ్ ఠాక్రే కూడా మీడియాతో మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే శిబిరంలోని శివసేన నాయకులను వెనక్కి తీసుకునే అవకాశాన్ని ఆయన తోసిపుచ్చారు. 'నన్ను విడిచిపెట్టిన వారిని పార్టీలోకి తిరిగి తీసుకోను' అని స్పష్టం చేశారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రతిపక్ష కూటమి కలిసి పోటీ చేస్తుందని ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు.



# మేడిగడ్డ వద్ద బ్యారేజ్‌ను కేసీఆరే సూచించారు

ఎంత మొత్తం చేతులు మారాయనేదానిపై స్పష్టత వస్తుందన్నారు.ఇప్పటివరకు 10 నుంచి 15 సబ్ కాంట్రాక్టులు ఇచ్చారని ఘోష్ నేతృత్వంలోని కమిషన్ వాటి వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటికే అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించిన కమిషన్.. అవి పరిశీలించాక అవసరమైతే సీడబ్ల్యూసీ వారిని పిలుస్తామన్నారు ఘోష్. ఇక ఏఈఈ, డీఈఈలను విచారించాలా లేదా అనేదానిపై తర్వాత తెలుపుతామన్నారు. ప్రస్తుతానికి ఇంజనీర్లతో సమావేశం ముగిసిందని అఫిడవిట్లు వచ్చాకే తదుపరి విచారణ అంటూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ స్పష్టం చేశారు.

**పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనన్న ఘోష్**

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్నది కేసీఆర్ ప్లానేనని రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ కాళేశ్వరం కమిటీకి రిపోర్ట్ ఇచ్చింది. ఈ నివేదికలో కీలక అంశాలను ప్రస్తావించింది. తుమ్మిడిహెట్టి వద్ద తాము ప్రపోజ్ చేసినా వద్దని పక్కన పడేశారని తెలిపింది. రిపోర్ట్‌ను అప్పటి ఇరిగేషన్ మినిస్టర్, సీఎం కేసీఆర్‌కు అందించినా సంతకం చేయలేదని ఇంజినీర్లు తెలిపారు. ఈ మేరకు అప్పుడు ప్రపోజ్ చేసిన నివేదికను రిటైర్డ్ ఇంజినీర్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిటీకి అందజేశారు. అనంతరం పీసీ ఘోష్ మీడియాతో చిట్ చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం సబ్ కాంట్రాక్టర్లను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. ఆ సంస్థలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ ఆఫ్? కంపెనీస్ నుంచి తీసుకుంటామని చెప్పారు. ఆయా కంపెనీల ఖాతాలు, బ్యాంక్ స్టేట్మెంట్స్ పరిశీలిస్తే ఎంత మొత్తం చేతులు మారిందనేది తెలుస్తుందని చెప్పారు. అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్లను పిలువాలా.. వద్దా.. అనే అంశంపై కసరత్తు చేస్తున్నట్టు చెప్పారు. విచారణకు పిలిస్తే ఎవరైనా రావాల్సిందేనని పీసీ ఘోష్ అన్నారు. రాకుంటే ఏం చేయాలో తమకు తెలుసునని చెప్పారు. ఈ విషయంలో తనకు అధికారాలున్నాయని అన్నారు. అన్ని అఫిడవిట్లను పరిశీలించిన తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ వాళ్లను పిలుస్తామని చెప్పారు. ఏఈఈ, డీఈఈలను విచారించాలా..? వద్దా..? అన్నది తర్వాత ఆలోచిస్తామని చెప్పారు. ప్రస్తుతానికి ఇంజినీర్లతో విచారణ పూర్తయిందన్నారు. వాళ్ల నుంచి అఫిడవిట్లు వచ్చాక ముందుకు వెళ్తామని అన్నారు.

# 20 మంది ఐఏఎస్‌ల బదిలీలు

మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నందలాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇంకా అక్కడ్గ ÷రిరగ్ నడుస్తున్నట్లు చెప్పారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నది.

## త్వరలో ఏపీలోనూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**కడప(జనంసాక్షి):** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని త్వరలోనే అమలు చేస్తామని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో ఇప్పటికే ఉచిత ప్రయాణం అమలవుతున్నందున. .మరింత లోతుగా అధ్యయనం చేసి పొరపాట్లకు తావు లేకుండా రాష్ట్రంలో ప్రవేశపెడతామన్నారు. రవాణాశాఖ మంత్రిగా నియమితులైన తర్వాత తొలిసారి కడప విచ్చేసిన రాంప్రసాద్‌రెడ్డికి తెదేపా శ్రేణులు ఘనస్వాగతం పలికాయి.

# నీట్ పేపర్ ఖరీదు రూ.30లక్షలు

అక్రమాలకు పాల్పడినట్లు ఆ జూనియర్ ఇంజినీర్ విచారణలో అంగీకరించినట్లు స మాచారం. కొందరు నీట్ అభ్యర్థుల కుటుంబసభ్యుల తోనూ తాను టచ్‌లో ఉన్నట్లు చెప్పాడట. "మే 4వ తేదీ న ఆ గ్యాంగ్‌లోని మాకు నీట్ ప్రశ్నపత్రం లభించింది. ఈ పేపర్ కోసం కొంతమంది అభ్యర్థుల నుంచి మేం రూ.30లక్షల నుంచి రూ.32 లక్షల చొప్పున తీసుకు న్నాం. ఆ తర్వాత వారిని సేఫ్‌హౌస్‌కు తీసుకెళ్లి ప్రశ్నప త్రం చూపించాం" అని మరో ఇద్దరు నిందితులు విచారణలో అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. మొత్తం 13 మంది నీట్ అభ్యర్థులు ఈ పేపర్ లీక్‌లో భాగస్వాములైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో నలుగురిని ఇప్పటికే అరెస్టు చేయగా.. మరో 9 మందికి తాజాగా నోటీసులు జారీ చేశారు. సోమ, మంగళవారాల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. కాగా.. ఈ తాజా ఆరోపణలపై జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఇంకా స్పందించలేదు.కాగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ 2024 ఎంట్రన్స్ టెస్ట్ రిజల్ట్స్ పై లీకేజీ ఆరోపణలు, అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పరీక్ష రాసి.. అర్హత సాధించిన విద్యార్థులు కౌన్సెలింగ్ లో పాల్గొనాలో లేదోనన్న అయోమయంలో పడ్డారు. నీట్ కౌన్సెలింగ్ ను ఆపివేయాలని దాఖలైన పిటిషన్ పై ఇటీవలే సుప్రీంకోర్టు స్టే విధించింది. తాజాగా నీట్ 2024పై వస్తున్న ఆరోపణలపై మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. నీట్ 2024పై వస్తున్న ఆరోపణలన్నింటినీ ఆయన కొట్టిపారేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. అభ్యర్థులకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులు ఎలాంటి అనుమానాలు లేకుండా కౌన్సెలింగ్ లో పాల్గొనాలని కోరారు. నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానున్న క్రమంలో.. ఇలాంటి ఆరోపణలు చేసి.. వారి భవిష్యత్తుతో ఆడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు సూచించిన దానిప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోడానికైనా తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. గ్రేస్ మార్కులు కేటాయించిన 1563 మంది విద్యార్థులకు మళ్లీ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తామన్నారు.

# విద్యార్థుల వికృత క్రీడ

**ప్రొఫెసర్ కళ్లల్లో కారం చల్లి..కర్రలతో దాడి**

**మధ్యప్రదేశ్‌లో ఘటన**

భోపాల్(జనంసాక్షి):మధ్యప్రదేశ్‌లో దారుణం జరిగింది. స్టూడెంట్స్ వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయి. ప్రొఫెసర్‌పై విద్యార్థులు కారం చల్లి, కర్రలతో దాడి చేసిన ఘటన మధ్యప్రదేశ్ లోని ప్రభుత్వ జేహెచ్ పీజీ కళాశాలలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం సాయంత్రం ఏడుగురు విద్యార్థుల గుంపు కారం పొడి, కర్రలతో కళాశాలలోకి వచ్చారు. అనంతరం ఓ తరగతి గదిలోకి ప్రవేశించి అక్కడ విద్యార్థులకు క్లాస్ చెబుతున్న అసిస్టెంట్ ప్రొపెసర్ నీరజ్ ధాకడ్‌పై ఒక్కసారిగా దాడికి దిగి కళ్లల్లో కారం చల్లి, కర్రలతో కొట్టారు. ఈ హఠాత్పరిణామంతో కంగుతిన్న విద్యార్థులు, ఇతర అధ్యాపకులు దాడి చేస్తున్నవారిని ఆపడానికి ప్రయత్నించారు. నీరజ్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తీవ్ర గాయాలైనట్లుగా వైద్యులు పేర్కొన్నారు. దాడి దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నిందితులు పరా రీలో ఉన్నారని, అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలి

**వర్షాకాలంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

**మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సీఎం సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా స్పందించేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు వరకు విపత్తు నిర్వహణ వ్యవస్థలను విస్తరించాలని చెప్పారు. ఓఆర్‌ఆర్ వరకు ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు రేవంత్ రెడ్డి సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతోపాటు.. ట్రాఫిక్ పోలీసులు ప్రత్యక్షంగా రోడ్లపై ఉండాలన్నారు. సిబ్బంది కొరత లేకుండా హోంగార్డుల నియామకం చేపట్టాలన్నారు. ఎఫ్‌ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ ఇవ్వాలని చెప్పారు. హైదరాబాద్‌లో వరద తీవ్రత




ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను గుర్తించి ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టినట్లు సీఎంకు అధికారులు తెలిపారు. నీరు ఎక్కువగా చేరే ప్రాంతాల్లో హార్వెస్టింగ్ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కమాండ్ కంట్రోల్‌ను సీఎంతోపాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.

# నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేయాలి

- పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం
- సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్(జనంసాక్షి):** విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలని, పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం రాబట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ,ఇతరశాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలు నేరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకువ్చి, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో పూలు,పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను, మొక్కలను సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పే అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని ఆరాతీశారు. పహడిషరీఫ్ లో వక్ఫ్ భూములలో ఏర్పాటుచేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. తుమ్మల నాగేశ్వరరావు శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ మరియు సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరాలు అందించారు. 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలియజేసారు. అదేవిధంగా గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకెట్లు



కొనుగోలు చేశారని తెలియజేశారు. గతంలోనే ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా, లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఏపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుపగా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతు రాష్ట్రానికి అవసరమేర ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించేవిధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పంటల నమోదు పక్రియ పారదర్శకంగా ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్దేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటిసులు ఇచ్చామని తెలియజేసారు. అటువంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవల్సిందిగా మంత్రి సూచించారు. అదేవిధంగా డ్రిప్ మరియు స్పిం÷-రక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్ పాం పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింపచేసేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు

# రాజకీయ కక్ష సాధింపు కోసమే కమిషన్

అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.'రాష్ట్రం ఏర్పడినపుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది మందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయ పూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితులను గమనించే నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్తు అవసరాల దృష్ట్యా విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఎంతమాత్రం సరిపోదు. 2014 నాటి వినియోగాన్ని బట్టి దాదాపు 2,700 మెగావాట్ల కొరత ఉంది.నాటి ఆంధ్రప్రదేశ్ కరెంట్ సరఫరాను ఎగవేయడం వల్ల 1,500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి మరో 2,400 మెగావాట్ల లోటు ఏర్పడింది. మొత్తమ్మీద సుమారు 5,000 మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్తు రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడానికి శాశ్వత ప్రయోజనాలు కోసం విద్యుత్తు పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచాం. ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు 20,000 మెగావాట్లపైచిలుకుకు చేరింది. దేశంలోనే నాణ్యమైన నిరంతరాయ కరెంటు అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా మారింది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదళ్లలో అది 2,349 యూనిట్లకు పెరిగింది. ఈ విజయాలు ఆషామాషీగా సాధించలేదు. విద్యుత్తు కొనుగోళ్ల విధానంలో, నూతన విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో చట్టాలను, నిబంధనలను పాటించాం. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ అవసరమైన అన్ని రకాల అనుమతులను పొంది ఎస్.ఇ.ఆర్.సి తీర్పులకు లోబడే చర్యలూ తీసుకున్నాం. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఇ.ఆర్.సిలో ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై తీర్పు నచ్చకుంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చు. ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి తెలంగాణ ఇ.ఆర్.సికి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాతే తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఇ.ఆర్.సి. ఆమోదముద్ర వేసింది. అప్పుడు అభ్యంతరం ఉండి ఉంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు లేదా ఇతర కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉంది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకూ వెళ్లిన దాఖలాలు చేయలేదు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు విజయాలను సాధించిన గత ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిపై చర్చలు జరిగాయి. రెగ్యులేటరీ సంస్థల తీర్పులపై విచారణ చేయొద్దన్న ఇంగితం లేకుండా కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వ్యక్తి కూడా న్యాయ ప్రాధికార సంస్థల తీర్పులపై ఎంక్వైరీ చేయొద్దని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే, పరిగణనలోకి తీసుకోకుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. వాటిపై నా అభ్యంతరాలను మీకు తెలియజేస్తున్నానని కెసిఆర్ తన లేఖలో వివరించారు.

# కర్ణాటకలో పెట్రో రాష్ట్ర సుంకం పెంపు

ట్యాక్స్‌ను పెంచింది. దీంతో వీటి ధరలు రూ.3 మేర పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అంటే శనివారం నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై కర్ణాటక సేల్స్ ట్యాక్స్‌ను 25.92శాతం నుంచి 29.84శాతానికి పెంచారు. ఇక, డీజిల్‌పై అమ్మకం పన్నును 14.3 శాతం నుంచి 18.44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. తాజా పెంపుతో రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.3, డీజిల్ ధర రూ.3.05 మేర పెరుగుతున్నట్లు కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసిసోయేషిన్ తెలిపింది. దీంతో బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.102.86, డీజిల్ ధర రూ.88.94కు చేరింది. ఈ పెంపుతో రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.2,500-2,800 కోట్ల మేర ఆదాయం సమకూరనున్నట్లు కర్ణాటక ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. చివరిసారిగా రాష్ట్రంలో 2021 నవంబరులో అప్పటి భాజపా సర్కారు పెట్రోల్, డీజిల్ ధరలను సవరించింది. కొవిడ్ తర్వాత ప్రజలకు ఊరట కల్పించేందుకు పెట్రోల్‌పై రూ.13.30, డీజిల్‌పై రూ.19.40 మేర తగ్గించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ధరలను సవరించడం మళ్లీ ఇప్పుడే. కాగా.. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రభుత్వ నోటిఫికేషన్ అందుకున్న 'అఖిల కర్ణాటక ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్'.. నోటిఫికేషన్‌కు అనుగుణంగా పెట్రో రేట్లను సవరించినట్లు వెల్లడించింది.

## ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లోయలోపడ్డ వాహనం.. 8మంది మృత్యువాత**

ఇద్దరిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడ్డ వీరిని హాస్పిటల్ కు తరలించారు. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. ఐటీబీపీ, పోలీసులు సహాయక చర్యలు చేస్తున్నారని ట్వీట్ చేశారు. ప్రమాదంపై విచారణ చేయాలని జిల్లా మేజిస్ట్రేట్ ను ఆదేశించారు.

తెలంగాణ ప్రభుత్వము
సూపరింటెండింగ్ ఇంజినీరు వారి కార్యాలయము
ట్రైబల్ వెల్ఫేర్ సర్కిల్

e-procurement short Tender Notice NO.DB2/56/E-NIT/88/2024-25 Dt: 14.06.2024

ములుగుజిల్లాలో (మం)ఏటూరునాగారం దొడ్ల గ్రామం వద్ద కూలిపోయిన బ్రిడ్జీ స్థానంలో ఎంఎస్ తాత్కాలిక ఫుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మించుట. మొత్తం అంచనా విలువ రూ.35 లక్షలు. బిడ్ మొదలు తేది: 18.06.2024. క్లోజింగ్ తేది: 27.06.2024 సా॥ 3గ॥లకు. మిగతా వివరాలకు https://tender.telangana.gov.in. వెబ్‌సైట్‌లోచూడగలరు. 0870-2957645(7893235624టీఫ్డ- ఎస్ఈ)

సం/- సూపరింటెండింగ్ ఇంజినీరు

DIPR No.104-DP/CL/ADVT/1/2024-25

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ & బి) వారి కార్యాలయము, అసెంబ్లి బిల్డింగ్స్ డివిజన్, బషీర్‌బాగ్, హైదరాబాద్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్.నం.06/2024-25/ఏడీబీ/డీబీ/నిట్/...., తేది:....06.2024 హైదరాబాద్ ఎంఎస్ -2 బ్లాక్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నం. 304,408,501 హైదరాబాద్ టీ.ఎస్.ఎల్.ఏ సెక్రటరీ కింద మంజూరు చేయబడిన తదితర మూడుపనులు కోసం అర్హత కలిగిన గుర్తింపుపొందిన కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. ఈసీవీ రూ.12,28,345/- డిస్క్రిప్షన్ ఆఫ్ ఐటమ్స్,ఈఎండీ , ముఖ్యమైన తేదీలు, టెండరు షరతులు, టెండర్ల అర్హత మరియు మిగతా వివరాలు లభించును. డౌన్‌లోడింగ్‌కు మొదలు తేది: 15.06.2024 చివరితేది: 20.06.2024 వరకు.మిగత వివరాలకు https://www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్&బీ)అసెంబ్లీ బిల్డింగ్స్

DIPR No.118-DP/CL/ADVT/1/2024-25

## జగన్ లోటస్‌పాండ్ ఇంటిముందు ఆక్రమణలు

- రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు కూల్చివేత



హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రేవంత్ సర్కార్ ఊహించని ఝలక్ ఇచ్చింది. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో జగన్ ఇంటి ముందు ఉన్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కొరడా ఝులిపించింది. జగన్ ఇంటిముందు ఉన్న అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా అధికారులు కూల్చివే స్తున్నారు. గతంలో జగన్ భద్రత కోసం రోడ్డును ఆక్రమించి మరీ గదులను సిబ్బంది నిర్మించడం జరిగింది. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తున్నారు. నివాసం ముందున్న అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. లోటస్ పాండ్ వద్ద అక్రమంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ షెడ్లను జీహెచ్ఎంసీ తొలగించింది. రహదారికి అడ్డుగా ఉన్నాయన్న ఫిర్యాదుతో జీహెచ్ఎంసీ అధికారులు మూడు షెడ్లను కూల్చేశారు. అక్రమ నిర్మాణాలు తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి జీహెచ్ఎంసీ, పోలీసులు నిన్ననే ఆదేశాలు జారీ చేశారు. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలతో రాకపోకలకు ఇబ్బంది మారిందని ఫిర్యాదు అందడంతో ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు సామాన్య ప్రజలు, వాహనదారులు ఫిర్యాదులు చేశారు. ఈ వరుస ఫిర్యాదులో రంగంలోకి దిగిన అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. కాగా.. పోలీస్ బందోబస్తు మధ్య జగన్ ఇంటి ముందు నిర్మాణాలను అధికారులు కూల్చివేసారు.

## ఆరు గ్యారెంటీలను పక్కన పెట్టి ఆరు స్కామ్‌లు

- బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపణ



హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఆరు నెలల్లో ఆరు స్కాంలకు పాల్పడిందని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. బియ్యం స్కాం, లిక్కర్ స్కాం, యాష్ స్కాంలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని విమర్శించారు. జనవరి 11న ఆర్టీసీ డిజిటల్ టిక్కెట్ల కోసం ఇచ్చిన టెండర్‌ను రద్దు చేసి.. ఆఫ్‌లైన్ టెండర్‌ను తీసుకువచ్చారని మన్నె క్రిశాంక్ అన్నారు. ఎన్ని సంస్థలు వచ్చాయి, ఎంత అమౌంట్‌కు కోట్ చేశారో చెప్పలేదని తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా ఛలో మొబిలిటీ అనే సంస్థకు టెండర్‌ను కట్టబెట్టారని విమర్శించారు. ఆర్టీసీ టిక్కెట్ కమిషన్ నేరుగా ఆ కంపెనీ ఖాతాలోకి వెళ్తుందని అన్నారు. కాంట్రాక్టు గురించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు గోప్యత పాటించారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 13,200 మిషిన్స్ కొనుగోలు చేశారు.. ప్రతి టిక్కెట్ కమిషన్ కంపెనీకి వెళ్తుందని క్రిశాంక్ ఆరోపించారు. ఈ కమీషన్‌లో పొన్నం ప్రభాకర్ వాటా ఎంత అని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసుల ప్రభుత్వంగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో టెండర్ల ప్రక్రియ ఓపెన్‌గా జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం అంటూ డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. రవాణా శాఖలో అవినీతిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.

## కేసీఆర్ చట్టబద్ధ కమిషన్నే తప్పపడతారా?

- చైర్మన్ ను వైదొలగాలని బెదిరించడం ముమ్మాటికీ ధిక్కరణే
- కేంద్ర హోంమంత్రిత్వ సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : 'అవినీతికి పాల్పడకపోతే కరెంట్ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై వాస్తవాలెందుకు వివరించడం లేదు? తెలంగాణ ఉద్యమంలో జస్టిస్ నర్సింహారెడ్డి నిజాయితీ, ధైర్యసాహసాలను ప్రశంసించిన సంగతి మర్చిపోయారా? మీ తప్పిదాలను ఈఆర్సీపై నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా? మీ రాజకీయ లబ్ది కోసం ఎంతకైనా తెగించడానికి సిగ్గన్పించడం లేదా?' అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కేంద్ర హోంమంత్రిత్వ సహాయ మంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో ఓ ప్రకటన విడుదల చేశారు. చేసిన తప్పులను, అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్ ఎంతకైనా తెగిస్తారనడానికి ఫోన్ ట్యాపింగ్ నిదర్శనమని పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఫోన్ ట్యాపింగ్ అంశంపై అడ్డగోలుగా మాట్లాడి సుప్రీంకోర్టు ద్వారా చివాట్లు తిన్నాడని, ప్రత్యేక తెలంగాణకు అడ్డంకిగా ఉన్న శ్రీక్రిష్ణ కమిటీ రహస్య నివేదికను బట్టబయలు చేసేలా తీర్పు ఇచ్చిన ధైర్యశాలి జస్టిస్ నర్సింహారెడ్డి అని తెలిపారు. ఉస్మానియా వర్శిటీ వద్ద ముళ్ల కంచెలు తొలగించాలంటూ తీర్పులిచ్చి ఓయూ విద్యార్థుల పోరాటాలకు చేయూతనిచ్చారని, కమిషన్ ఛైర్మన్ నే అవమానిస్తూ ధిక్కరణకు పాల్పడిన కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం, గొర్రెల పంపిణీపై విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ జాప్యం అనేక అనుమానాలు కలిగిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ సహా బాధ్యులను అరెస్ట్ చేసి వాస్తవాలను ప్రజల ముందుంచి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అనేక అక్రమాలపై జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ తన దృష్టికి వచ్చిన సమాచారం ఆధారంగా వివిధ రూపాల్లో క్రాస్ ఎగ్జామిషన్ చేస్తుందని, అందులో భాగంగా అంతర్గతంగా, బహిరంగంగా విచారణ చేసే అధికారం ఆ కమిషన్‌కు ఉందని, తప్పు పట్టడం హాస్యాస్పదమని తెలిపారు.

## ప్రియుడి మోజులో భర్త హత్య

- సుపారీ ఇచ్చి హత్య చేయించిన భార్య
- ఆదిలాబాద్ టీచర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు



ఆదిలాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : జిల్లాలో ప్రభుత్వ టీచర్ హత్య కేసులో సంచలన విషయాలు బయట కొచ్చాయి. ప్రియుడి మోజులో పడిన భార్యనే సుఫారీ ఇచ్చి భర్తను దారుణంగా హత్య చేయించినట్లుగా పోలీసుల విచారణలో వెల్లడైంది. భార్య కదలికలపై అనుమానం వచ్చి ఆమె సెల్‌ఫోన్‌ను చెక్ చేయగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భర్త స్కూలుకు వెళ్లగానే ప్రియుడిని ఇంటికి పిలిపించుకుని ఎంజాయ్ చేయడం, వాటిని ఫోన్‌లో ఫొటోలు తీసుకున్నట్లుగా కూడా గుర్తించారు. ఇప్పుడు ఆ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా కూడా మారాయి. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం నాగులకొండకు చెందిన గజేందర్.. జైనథ్ మండలం కెనాల్ మేడిగూడలో గవర్నమెంట్ టీచర్‌గా పని చేస్తున్నాడు. భార్య విజయలక్ష్మితో కలిసి సంతోషంగా జీవిస్తున్నాడు. అయితే మహేశ్ అనే యువకుడితో విజయలక్ష్మి అక్రమ సంబంధం పెట్టుకుంది. భర్త ఉద్యోగానికి వెళ్లిపోగానే ప్రియుడితో కలిసి షికార్లు చేసేది. అతనితో ఎంజాయ్ చేస్తూ.. వాటిని ఫొటోలు తీసి మధుర జ్ఞాపకాలుగా ఫోన్‌లోనే దాచి పెట్టుకుంది. అయితే కొద్దిరోజులుగా వేసవి సెలవులు ఉండటంతో వాళ్లిద్దరూ కలుసుకోవడానికి కుదరలేదు. దీంతో భర్త ఉంటే ఎప్పటికైనా తమకు అడ్డే అని భావించిన విజయలక్ష్మి అతన్ని హత్య చేయాలని భావించింది. ప్రియుడితో కలిసి భర్త మర్డర్‌కు స్కెచ్ వేసింది. ఒక సుపారీ గ్యాంగ్‌ను కూడా సంప్రదించి.. తన భర్త గురించి పూర్తి వివరాలను వెల్లడించింది. స్కూల్ రీఓపెన్ రోజున ప్లాన్ చేసి గజేందర్‌ను చంపేశారు. ఆ తర్వాత ఏం తెలియనట్టుగా విజయలక్ష్మి తన భర్త కనిపించడం లేదని గజేందర్ భార్య విజయలక్ష్మి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసింది. విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఇంతలో గాదేగూడ మండలం పర్సువాడ వద్ద జూన్ 12వ తేదీన ఒక మృతదేహం అనుమానాస్పద రీతిలో కనిపించింది. దీంతో గజేందర్‌ను ఎవరు హత్య చేసి ఉంటారని పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో విచారణ చేస్తున్న పోలీసులకు భార్య విజయలక్ష్మి కదలికలపై అనుమానం వ్యక్తమైంది. దీంతో ఆమె సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని కాల్ డేటాను పరిశీలించారు. ఆ ఫోన్‌లో ఉన్న ఫొటోలను కూడా చూసి షాకయ్యారు. ప్రియుడి కోసమే భర్తను హత్య చేయించిందని పోలీసులు నిర్ధారించారు. ప్రియుడు మహేశ్‌తో పాటు విజయలక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

## భట్టికి సిఎం రేవంత్ బర్త్‌డే శుభాకాంక్షలు



హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అటు ప్రజా భవన్ లో భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో 50 కిలోల కేకును డిప్యూటీ సీఎం కట్ చేశారు. పార్టీ శ్రేణులు అభిమానుల రాకతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. అంతకుముందు ప్రజా భవన్ లోని పోచమ్మ దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి భట్టి విక్రమార్క పూజలు చేశారు. పలువురు మంత్రులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేస్తాం

- బి.సి జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్

హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : సమగ్ర కులగణన జరిపి, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బి.సి జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద బి.సి కుల, సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాహుల్ గాంధీ బి.సి లు ఎంతమందో వారికి అంత వాటా ఇస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఎత్తి వేస్తామని చెప్పి దేశ వ్యాప్తంగా బి.సి ల ఓట్లతో మెజార్టీ సీట్లను గెలుచుకోవడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. బి.సి ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి బి.సి కులగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కామారెడ్డిలో సమగ్ర కులగణన అంటూ, గవర్నర్ తో బి.సి కులగణన అని అసెంబ్లీలో మాట్లాడించడం ఎలా సరైందని అన్నారు. నొసలుతో ఒకటి, నోటితో మరొకటి మాట్లాడుతున్న రేవంత్ రాజకీయాలను బి.సి లు అర్థం చేసుకోవాలని అన్నారు. సమగ్ర కులజనగణన జరపకుండా ఎన్నికల్లోకి వెళ్లి చట్టపరమైన సమస్యలను సాకు చూపెట్టి బి.సి లకు అన్యాయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ కుట్రలను అర్థం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర అంతా కూడా బి.సి లకు వ్యతిరేకంగానే జరిగిందని, కాకా కలేల్కర్ కమీషన్ నుండి మండల్ కమీషన్ వరకు బి.సి లకు వ్యతిరేకంగా పని చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందని ఉన్నారు. బి.సి లకు నష్టం చేసి రేవంత్ రెడ్డి ఏమి సాధిస్తారని, వివిధ కులాలుగా ఆయా వృత్తుల ద్వారా ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తున్న బి.సి లకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని, బి.సి శక్తిని రాజకీయ శక్తిగా మార్చి బి.సి వాటా సాధిస్తామని అన్నారు. రాజ్యసభ సభ్యులు, బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఈ దేశ పాలకులు బి.సి లను బిక్షగాళ్ళను చేసారని, బి.సి ఓట్లతో రాజ్యమలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి లకు నష్టం చేస్తే ఊరుకునేది లేదని, ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర, హక్కుల కోసం రక్తం చిమ్మిన తెలంగాణ నేలపై బి.సి లకు అన్యాయం చేస్తే పాలకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు.

## గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వానిది ద్వంద్వ వైఖరి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోళ్లు, ఇరిగేషన్ శాఖకు సంబంధించి ప్రాజెక్టుల ఒప్పందాల్లో జరిగిన అక్రమాలు, కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై విచారణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ధ్వంధ్వ వైఖరిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రంగా ఎండగట్టారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సందర్భంలో విద్యుత్ కొనుగోళ్ల విషయంలో వివిధ కంపెనీలు, సంస్థలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో అనేక అక్రమాలు జరిగాయని, ముడుపులు చేతులు మారాయని నాడు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన స్కాంపై నాడు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి లాంటి నాయకులు తీవ్రంగా ఆరోపణలు గుప్పించారని, అయితే నేడు అధికారంలోకి వచ్చాక అక్రమార్కులను కాపాడేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మిన్నకుం డటాన్ని ఆయన తప్పుబట్టారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ నరసింహారెడ్డి సంఘం ఆధ్వర్యంలో విచారణను మరింత పారదర్శకంగా, సమగ్రంగా చేయాలన్నారు. నాడు ఆరోపణలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డితో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ఆధారాలతో సహా కమిషన్ ఎదుట హాజరుపర్చాలని, సమగ్రమైన విచారణ కోసం మరో వారం రోజుల పాటు గడువు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ మూడోసారి అధికారం చేపట్టిన సందర్భంగా మూడు రోజులుగా పలువురు కేంద్రమంత్రులను కలిసామని వెల్లడించారు.

## కమీషన్లు ఇవ్వనందుకే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కక్ష సాధింపు

- ఫ్లైయాష్‌పై కనీస అవగాహన లేకుండా వ్యవస్థపై చౌకబారు ఆరోపణలు
- రూ.150 కోట్ల పనులకు జరిగింది రూ.30 కోట్ల పనే.. 100 కోట్ల కుంభకోణం ఎలా సాధ్యం?
- ఆరోపణలు చేసే ముందు ప్రజాప్రతినిధిగా పూర్తి సమాచారం తెలిసుండాలి
- ముఖ్యమంత్రి, మంత్రుల మీద ఆధారల్లేకుండా ఆరోపణలా..?
- ఖండించిన ఫ్లైయాష్ ట్రాన్స్‌పోర్టర్స్ నేత సమద్ నవాబ్



హైదరాబాద్, జూన్ 15 (జనంసాక్షి) : బ్లాక్ మెయిలింగ్‌కు కేరాఫ్ అడ్రస్ అయినా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, గత కొన్ని రోజులుగా ఉనికిని చాటుకోవడం కోసం ఫ్లై యాష్ సరఫరాపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఫ్లైయాష్ ట్రాన్స్‌పోర్టర్స్ నేత సమద్ నవాబ్ తెలిపారు. బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై, ముఖ్యమంత్రిపై, ఇతర మంత్రులపై, హుజురాబాద్ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు వాస్తవ దూరమని విమర్శించారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఫ్లై యాష్ ట్రాన్స్పోర్టర్స్ నాయకుడు సమద్ నవాబ్ హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టిపిసిలో సింగరేణి నుండి వచ్చిన బొగ్గు ద్వారా విద్యుత్పత్తి జరుగుతుందని, తదనంతరం బూడిదగా మారిన బొగ్గు వేల ఎకరాల్లో పేరుకు పోతుందని, ఈ ఓవర్ బర్డెన్ లో భాగంగా దీన్ని ఎప్పటికపుడు తొలగిస్తే తప్ప నిరంతర విద్యుతుత్పత్తి సాధ్యం కాదని, ఇందుకోసం ఎన్టిపిసీ ఉచితంగా అక్కడ పేరుకుపోయిన ఫ్లైయాష్‌ను తరలించేందుకు ఆన్‌లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తుంటుందని స్పష్టం చేశారు. రామగుండం నుండి ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే ఫోర్ లైన్ రోడ్డుకు ఈ ఫ్లైయాష్ ను తరలిస్తున్నారన్నారు. ఇది నాలుగేళ్ళుగా జరుగుతున్న ప్రక్రియని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఆసిఫాబాద్ మంచిర్యాల జాతీయ రహదారికి, సంగారెడ్డి ప్రాంతంలో నిర్మాణం అవుతున్న జాతీయ రహదారికి, ఖమ్మం లోని నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులకు ఈ ఫ్లైయాష్ ను ఉపయోగించారని, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని నిందలు, ఆరోపణలు నేడు పాడి కౌశిక్ రెడ్డికి కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. కౌశిక్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి కూడా చాలా ఇబ్బందుల్లో ఉన్న లారీ ఓనర్లకు వ్యతిరేకంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ఒక ప్రక్క డిజీల్ ధరలు పెరిగి, కిరాయిలు లేక ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక చాలా ఇబ్బందులలో ఉన్న మాకు ఇబ్బంది కలిగించడం సమంజసమా అని ప్రశ్నించారు. ఎన్టీపీసీలో బొగ్గు వినియోగించిన తరువాత వచ్చే వేస్ట్ మెటీరియల్ బూడిద అని, అక్కడ ఎక్కువగా జమ కావడం వల్ల ఇతర ప్రాంతాల యందు వినియోగించడం కోసం అది తరలించుతాము. అలాంటి వేస్ట్ మెటిరియల్కు, వేబిల్లు ఉండదన్న విషయం ఎమ్మెల్యే గ్రహించాలన్నారు. ఎమ్మెల్యే కు ఏమైనా ఇబ్బంది కలిగితే, మంత్రిని రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ, రెక్కాడితే డొక్కాడని లారీ ఓనర్స్‌ను అడ్డం పెట్టి రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. బూడిద కాస్త పచ్చిగా ఉంటే బరువు ఎక్కువగా ఉంటుందని బూడిద ఎండుగా ఉంటే తక్కువ బరువు వస్తుందని వే బిల్లులు బూడిద సరాఫరాకు ఉండవని చెప్పారు. ఇలాంటి దిగజారుడు ప్రకటనలు చేసి మా పొట్ట కొడితే చూస్తూ ఊరుకో ఊరుకోబోమని తెలంగాణ వ్యాప్తంగా రవాణా వ్యవస్థను స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

## దర్జాగా దందా..

- ఇటుక బట్టీల నిర్వహణలో బోలెడు అక్రమాలు..
- యథేచ్ఛగా చెరువుల మట్టి తరలించడం..
- విద్యుత్ చౌర్యంతో నీటి వాడకం..
- హద్దులు దాటుతున్న నిర్వాహకులు..
- అధికారులకు కంట్లో నలుసులా మారిన పైరవీలు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం విలాసాగర్ ఇటుక బట్టీ వ్యాపారులు అధికార పార్టీ అండదండలతో దర్జాగా దందా చేసేస్తున్నారు. ఇటీవలె సింగరేణి బొగ్గు డంపు చేసుకున్న సంఘటనలో రశీదులు చంద్రాపూర్ వి, బొగ్గు గోదావరిఖనికి చెందినట్లు గుర్తించిన సింగరేణి సెక్యూరిటీ అధికారులు కాటారం పోలీసులకు ఫిర్యాదు చేయగా అధికార పార్టీ అండదండలతో అవలీలగా బయటపడ్డారు. అయితే ఒక్క బొగ్గు అక్రమాలే కాకుండా అడుగడుగునా ఆ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటుక బట్టిల నిర్వహణలో బోలెడు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తరలిస్తున్నారు. అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ పొలాలకు పారించే నీటిని వాడుతున్నారు. విలాసాగర్ ఇటుక బట్టి వ్యాపారులు హద్దులు దాటుతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ చెలరేగిపోతున్నారు. అధికారపార్టీ ముఖ్యమైన ప్రజాప్రతినిధి అండదండలతో తరుచూ పైరవీలు చేయడం ఇక్కడి అధికారులకు కంట్లో నలుసు పడ్డట్లవుతుంది.

### ఇటుకల తయారీకి చెరువులోని మట్టి తరలింపు..


విలాసాగర్ లో నిర్వహిస్తున్న బట్టీ వ్యాపారులు ఇటుకల తయారీకి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చెరువులో మట్టి తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటుకల తయారీకి అనుకూలమైన మట్టిని ప్రభుత్వ భూముల నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై ఇటుక బట్టీల వ్యాపారులను ప్రశ్నిస్తే, పొంతన లేని సమాధానాలు చెబుతూ మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. అయితే ఇటుకల తయారీకి అవసరమైన మట్టిని రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. బట్టీల వద్ద మట్టి ఉన్నా ఎవరికీ పట్టడం లేదు. అదేవిధంగా ఇటుకలను కాల్చేందుకు అవసరమైన బొగ్గును సైతం అక్రమంగా తరలిస్తున్నారని, ఇటుకలు కాల్చే సమయంలో వచ్చే దట్టమైన పొగతో సమీపంలోని గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

### విద్యుత్ చౌర్యంతో నీళ్లు తరలింపు..

ఇటుకల తయారీకి నీటి అవసరం ఉండటంతో విలాసాగర్ బట్టీ నిర్వాహకులు విద్యుత్ ను అక్రమంగా వినియోగిస్తున్నారు. అంతేకాకుండా బట్టీల వద్ద కూడా విద్యుత్ ను అక్రమంగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయానికి అందించే విద్యుత్ చౌర్యానికి గురవుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కాగా ఇటుకల తయారీకి కావాల్సిన మట్టి తరలింపుతో పాటు విద్యుత్ చౌర్యం విషయం సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇటుక బట్టీ నిర్వహకులపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లాలోని ప్రజలు కోరుతున్నారు.

### అక్రమార్కులకు అధికారపార్టీ అండదండలు..

విలాసాగర్ ఇటుక బట్టీ వ్యాపారులకు అధికారపార్టీ అండదండలు ఉండడం వల్లే వారు తమ ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అధికారపార్టీకి చెందిన ఓ ముఖ్యమైన నేత పేరు చెప్పి ఇక్కడి అధికారులను కూడా ఇటుకబట్టి వ్యాపారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. వీరి అక్రమాలను వెలికితీసి, తగు చర్యలు తీసుకునేందుకు అధికారులు ముందడుగు వేసినా, ఆ వ్యాపారులు పైరవీలతో తమను ఇబ్బందులకు గురిచేస్తారని, అధికారులు లోలోపల మదనపడు తున్నారు. వీరి పైరవీలు కంట్లో నలుసుగా మారడంతో అధికారులు చేతులెత్తేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ ఇటుక బట్టీ వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని, మంత్రి శ్రీధర్ బాబు ఉన్న వాట్సప్ డీపీ పెట్టుకుని ఈ దందాను దర్జాగా నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఈ ప్రాంతంలో వినవస్తున్నాయి.



# నిరుపేద కుటుంబాల పట్ల ప్రభుత్వం ఆలోచించాలి!

సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన నిరుపేదల జీవిత వ్యవస్థ పట్ల ప్రభుత్వాలు ఆలోచించాలని, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిరుపేదలుగా జీవిస్తున్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రపంచంతో పోటీపడే స్థాయిలో ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రపంచంలోనే ఉన్నత స్థానానికి తీసుకు వెళ్లడానికి ప్రయత్నిస్తామని ఆ వైపుగా పరిపాలన చేస్తామని పాలకులు హామీ ఇస్తున్నారే తప్ప ప్రపంచంతో పోటీ పడే ముందు ఈ దేశంలోని ఆశేష పేద వర్గాల గురించి ఆలోచించిన సందర్భం లేదు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఇంకెవరైనా ఈ దేశంలో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కానీ ఎన్నికల సందర్భంలో కానీ రైతులు విద్యా వైద్యం గురించి మాట్లాడుతున్నారే తప్ప పిడికెడు మెతుకులకు నోచని భూమిలేని పేద వర్గాల గురించి మాత్రం ఎక్కడ ప్రస్తావించిన దాఖలా అంతగా కనపడదు. కానీ ప్రకటించే రాయితీలు ప్రలోభాలు వాగ్దానాలు మాత్రం పేదల కోసమే తమ ప్రభుత్వం అన్నట్లు కనిపిస్తుంది ఆచరణలో మాత్రం నిండుతున్న. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని గతంలో ప్రధానమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచము ని వ్వేరా పోయే స్థాయిలో పరిపాలన చేస్తానని రైతుల ఆదాయాన్ని పెంచడానికి రైతుబంధు కార్యక్రమాన్ని ప్రకటించినట్లు చెప్పి భూస్వాములకు మాత్రమే అప్పజెప్పి పేద వర్గాలకు అంతంత మాత్రం సహకరించిన తీరు మనకు తెలియదా? ఆ పథకం లక్ష్యం భూస్వామ్య వర్గ ప్రయోజనం అందులో భాగంగా చిన్న కమతాల వారికి మేలు జరగవచ్చు కానీ ఆనాడు ఈనాడు ఏనాడైనా భూమి ఉన్న వాళ్లకు అనేక రకాల సహకారం చేస్తున్నారు భూమిలేని మాకు ఏ రకమైన సహకారం ఇస్తున్నారు మా సంగతి ఏమిటి? అని ప్రశ్నించిన సందర్భం అనేకం. భూమిలేని పేదల ప్రశ్నకు ఇప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర సమాధానం లేకపోవడం విడ్డూరం, విచారకరం.

జావా, కూరగాయలు, పాలు, రొయ్యలు వంటి చిరు వ్యాపారంతో రోడ్డు మీద బతికే వెతలతో జీవించే ఎన్నో బతుకులకు ఆసరా లేదు. నా అనేవారు లేక వలస కార్మికులు చేతివృత్తుల వాళ్లు చెమట వడిస్తేనే కానీ పూట గడవని కోట్లాదిమంది ఈ దేశంలో ఇప్పటికి భూమి లేకుండా ఇండ్లు లేకుండా బ్రతుకుతున్నారు. కనీస అవసరమైనటువంటి ఇండ్ల సౌకర్యాన్ని కల్పించలేదు. ఎంతసేపు భూములున్న వాళ్లకు కేంద్ర ప్రభుత్వ పథకం రాష్ట్ర ప్రభుత్వ పథకం పిడికెడు మెతుకులు లేని వారిని పక్కనపెట్టి పంచభక్ష భోజ్య పరమాన్నములతో కులుకుతున్న వాళ్లకు పట్టము కట్టినట్లు ప్రభుత్వ విధానం ఉంటే ప్రజలు ఆగ్రహంతో ఉద్యమాలలోకి రాకుండా ఊరుకుంటారా ?ఇల్లు లేని వాళ్లు, భూమిలేని వాళ్లు, ఉపాధి అవకాశాలు లేని వాళ్ళు, వృద్ధాప్యంతో జీవితాలు గడవడం కష్టం అవుతున్న వాళ్లు, అల్పాదాయ వర్గాల మీద ప్రత్యక్ష ప్రత్యేక సర్వే చేయడం ద్వారా కనీసం ఈ దేశంలో వాళ్ల సంఖ్య బాగోగులను బయట పెట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే సంపన్న వర్గాలు ఉద్యోగులు, మధ్యతరగతి వ్యాపార వాణిజ్య పెట్టుబడుదారులు ఎప్పుడు కూడా పేదల గురించి అసలే ఆలోచించరు. వాళ్లకు పేదవాళ్ళు ఉన్నారనే విషయం కూడా అర్థం కాదు. అక్కడక్కడ ఉద్యోగులు ఉపాధ్యాయులు బుద్ధిమంతులనే వాళ్ళు కూడా ఇప్పటికీ ఈ దేశంలో పేదవాళ్లు ఉన్నారా? అని ఆశ్చర్యపడుతున్నారంటే వాళ్ళ సోయి లేని తనం, బాధ్యతారాహిత్యం అర్థం చేసుకోవచ్చు. బుద్ధిజీవులు మేధావులు విద్యావంతులతో పాటు ప్రభుత్వ పక్షాన కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల బాగోగు లను సర్వే చేసి వీధి బతుకులు గడుపుతున్న, మసిబారుతున్న, పొగ చూరుతున్నటువంటి జీవితాల గురించి ఆలోచించకపోతే ఎలా? కంకులు కాల్చేవాళ్లు, పల్లి కాయ కాల్చుకొని అమ్మే వాళ్ళు, ఇతర కాయలు గడ్డలు వేర్లను కాల్చి అమ్మేవాళ్ళు సగం పొగ ఆకాశంలోకి పోతుంటే మిగతా సగం కడుపులోకి వెళ్తున్న అనారోగ్యాల పాలవుతున్న ఈ దేశంలో ఒక ప్రభుత్వం ఉన్నదని తమకోసం పనిచేస్తుందని నమ్మలేని ఊహించలేని అమాయక స్థితిలో ఇప్పటికి కోట్లాది ప్రజానీకం కొట్టుమిట్టాడుతుంటే ఈ పాలన ఒక పాలనేనా? ఆ ప్రజల బతుకులు బతుకులేనా ?

భూ పంపిణీ జరిగేంతవరకు భూమిలేని పేద వర్గాలకు ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకే వర్గానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి డబుల్ ప్రయోజనాలను రద్దు చేయాలి అనివార్యమైన అత్యవసరమైన సందర్భాలను వ్యవస్థలను వ్యక్తులను కుటుంబాలను సమూహాలను ప్రధానంగా చేసుకొని సర్వే సాగాలి సర్వే మేరకు కార్యం చరణ అమలు జరగాలి. అంతకు మించిన స్థాయిలో భూమిలేని కార్మికులు పేదవర్గాలు బజారు బతుకులు గడుపుతున్నటువంటి ప్రజల పట్ల పాలకులకు గౌరవము, శ్రమను ఆరాధించే తత్వము, ఉత్పత్తిలో భాగస్వాములవుతున్న వారి బాధ్యతను గుర్తించడం ద్వారా పాలకవర్గాలు తమ సంస్కారాన్ని ప్రకటించి పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. పరిపాలన సంస్కరించబడాలి, ప్రజా సంపద పేద వర్గాలకే ముందు వరుసలో అందాలి. పాలకుల



నిర్బంధము అణచివేత రాజ్యమేలుతున్న కారణంగా అప్పుడప్పుడు ఉద్యమాలు ఆగినప్పటికీ అది వ్యూహం మాత్రమే కానీ ప్రజల ఓటమి కాదు అని గుర్తిస్తే మంచిది.

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ఇదేనా డబుల్ ఇంజన్ సర్కార్?






ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ పదే పదే పేర్కొనే డబుల్ ఇంజన్ సర్కార్ లో ఏం జరుగుతుంది? ఒక్కసారి దృష్టి పెట్టాలి! గుజరాత్‌లోని ఒక ప్రాంతంలో 491పీఎం అవాస్ యోజన కింద ఇండ్లు మంజూరయ్యాయి. అందులో ఒక లబ్దిదారు ముస్లిం మహిళ ఉన్నది. ఆమె ఇల్లును రద్దు చేయాలని ఆందోళనకు దిగారు జనాలు!4 కిలోమీటర్ల దూరం దాకా అందరూ హిందువులే ఉంటారట, ఈ ఒక్క ముస్లింకు ఇల్లు ఎలా ఇస్తారని ఓ 33 మంది పిర్యాదు, ఆందోళన చేస్తున్నారు. విషయం కుల, మతాలకు అతీతంగా జీవించే లౌకిక భారత్ లో, సభ్య సమాజం సిగ్గుపడేదిగా ఉన్నది.2001 నుంచి 2014 దాకా ప్రస్తుత మన పీఎం నరేంద్ర మోడీ సీఎంగా ఉన్న గుజరాత్ రాష్ట్రం లోని తాజా పరిస్థితి ఇది! ఇక్కడ ఇప్పుడు బీజేపీ సర్కారే కొనసాగుతున్నది. మరోవైపు బీజేపీ సర్కార్ ఉన్న ఉత్తరఖండ్‌లో అడవికి నిప్పు అంటుకున్నది. ఇందులో వనరక్షణ విభాగం ఉద్యోగులు నలుగురు మంటల ను ఆర్పే పనుల్లోకి వెళ్లి మరణించగా చాలా మంది గాయపడ్డారు. వారిని పట్టించుకునే వారు లేరు! జాతీయ మీడియా లో ఇంత సీరియస్ విషయం, అక్కడ పరిస్థితి మీద జనం బాధితుల కుటుంబ సభ్యులు ఆందోళన చేసిన విషయం ను చూపడం, చెప్పడం కన్నా, పీఎం మోడీ ఇటలీ పర్యటన వార్తలే ఎక్కువ లా లైవ్ లో చూపెట్టారు. జాతీయ మీడియా లో మార్పు రాలేదు. వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అదే చెంచాగిరి, మణిపూర్ విషయంలోనూ మీడియా ఇలాగే వ్యవహారించింది. ఉత్తరాఖండ్‌లో అడవికి నిప్పు పెట్టారా? లేక నిప్పు అంటించారా? అనేది ఎవరికి అవసరం లేదు! మరో వైపు ఉత్తర్ ప్రదేశ్ లోని అయోధ్య లో బీజేపీ ఓటమి పాలు, ఎందుకు అయ్యింది? ఎలా అయ్యింది అనే విషయం మీద సంత్ లు సమావేశం అయి, పొలిటికల్ సమీక్ష జరుపుతున్నారట, ఇక్కడ కూడ డబుల్ ఇంజన్ సర్కారే ఉన్నది. పూజారులు, స్వాములు పొలిటికల్ సమీక్షలు జరుపడం అశ్చర్యం, ఆందోళన కలిగించే విషయమే కదా!దేశంలో ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో నైతికంగా లక్షన్నర మాత్రమే మెజారిటీ ఇచ్చి వారణాసి ఓటర్లు పీఎం మోడీని ఓడించినట్లే! ఎందుకంటే గత 2019 ఎన్నికల్లో 4 లక్షల 80 వేల మెజారిటీ ఇచ్చిన ఓటర్లు ఈసారి మోడీకి 3 లక్షల 30 వేల ఓట్లు తగ్గించారు, అంటే, మోడీ పట్ల, మోడీ పాలన పట్ల ఓటర్లలో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అయిపోతుంది. తన నియోజకవర్గం తో పాటు, చుట్టు పక్క నియోజకవర్గం లలోనూ తిరిగి పీఎం మోడీ ప్రచారం చేశారు. అయినా యూపీ ఓటర్లు చాలా పెద్ద ఝలక్ ఇచ్చారు. ఇదే నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, పీఎం మోడీ, అమిత్ షా ల మీద అహంకారులుగా ఇండైరెక్ట్ విమర్శలు చేశారు. ఇందరేష్ కుమార్ అనే ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు పీఎం మోడీని అహంకారి అన్నారు. మోడీ వారణాసి గెలుపు ను కొందరు, బలవంతపు గెలుపు అన్నారు. ఇంకా బీజేపీ లో రానున్న రోజుల్లో మోడీ పేస్ ఎన్నికల విజయానికి ఇక పనికి వచ్చే పరిస్థితి లేదనే చర్చ కూడ జరుగుతుంది.

### అబద్ధపు పునాదులపై ప్రచారం!

అబద్ధపు పునాదుల మీద నిలబడి పీఎం మోడీ ప్రచారం చేశారు.ఎన్నికల ప్రచారం, ప్రత్యర్థుల తో పోటీ అనేది అబద్ధం సహాయం ద్వారా, అబద్ధాలను ప్రచారం చేయడం ద్వారా ఉండబోదని, సమన్వయము, సంవనయం తో ఉండాలని ఆర్ఎస్ఎస్ పేర్కొనడం విశేషం! తాను ఒక్కడినే అందరి పైన అతి భారం లాగా చెప్పుకోవడం,తనని తాను దైవ దూతగా చెప్పుకోవడం, తనది బయోలాజికల్ జన్మ కాదని, కాంగ్రెస్, ఇండియా కూటమి గెలిస్తే బర్రెలు, మహిళల తాలిబొట్లు లాక్కుని ఇతరులకు ఇచ్చేస్తారని, బిసి ల రిజర్వేషన్స్ తగ్గించి ముస్లింలకు ఇస్తారని, రక రకాలు గా, నోటికి ఏది వస్తే ఆప్రచారం పీఎం మోడీ చేయడం వల్ల ఒక వర్గం ఓటర్లు అసలు బీజేపీ కి అస్సలు ఓటు వేయలేదు, అనే నిర్ధారణకు చాలా మంది వచ్చారు. మోడీ వ్యవహారం పట్ల సీనియర్ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు కూడ నిరసన భావం తో వ్యతిరేకత తో ఉన్నారు. అధికారం లో ఉన్న వాళ్ళు,విపక్షం ను విరోధి పక్షంగా కాకుండా, ప్రతి పక్షం గా చూడాలి!కాని మోడీ విరోధిల్లా చూసారు. అలాంటి విమర్శలు చేశారు.

### పది ఏండ్ల లో అంతా నాశనమే!

గత పది ఏండ్ల పాలనలో ఒక్క మంచి పని లేదు. అంతా నాశనమే! మొదటిది మానవ సంబంధం ను దెబ్బతీసే, విద్వేషాలకు, విద్వేషాల ఉపన్యాసాలకు ప్రాధాన్యత ఇవ్వడం చేసారు.పెద్ద నోట్ల రద్దు, రైతుల మీద నల్ల చట్టాల ను అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నపుడు కాని, కార్మిక చట్టాలను రద్దు చేసి కోడ్ లు గా ప్రకటించిన సందర్భంగా, జమ్మూ, కాశ్మీర్ లో 370 రద్దు విషయంలో, ఇలా చాలా కీలక నిర్ణయాల సందర్భంగా పీఎం మోడీ విపక్షాలతో ఎన్నడూ చర్చించలేదు, సూచనలు తీసుకోలేదు. అన్నీ స్వపక్ష, ఏకపక్ష నిర్ణయాలే తీసుకున్నారు. నిరుద్యోగం, అధిక ధరలు, నిర్భందాల మీద, మణిపూర్ సమస్య మీద చర్చే పెట్టలేదు. ఉన్నావ్, హత్రస్, అంకిత బండారి, ప్రజ్వల్ రేవన్న దాష్టికాల, లాంటి ఘటనలు, కేంద్ర మంత్రి అజయ్ తేని కొడుకు మంత్రి కారుతో నలుగురు రైతులను, ఒక జర్నలిస్ట్ ను తొక్కి, ఢీ కొట్టి చంపినప్పుడు, అంతర్జాతీయ కుస్తీ క్రీడా బిడ్డల మీద, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపుల కు పాల్పడిన ఆరోపణలు వచ్చినపుడు, న్యాయం కోసం కుస్తీ బిడ్డలు ఆందోళన చేసినపుడు, వారి మీద పోలీసులు లాటిలతో దాడి చేసినపుడు, ఇద్దరు మైనారిటీ యువకులను గోవులను దొంగిలించారని, సజీవంగా ఒక జీపులో ఉంచి దహనం చేసినపుడు, చత్తిస్ గడ్ లో ఇద్దరు ఆదివాసీ యువకులను గొడ్డుకూర తిన్నారని కొట్టి చంపినప్పుడు, పీఎం నియోజకవర్గం లోని యూనివరిసిటీ క్యాంపస్ లో ముగ్గురు బీజేపీ ఐటి సెల్ కార్యకర్తలు ఒక యువతి పై అత్యాచారం చేసినపుడు, విద్యార్థులు న్యాయం కోసం రోడ్డెక్కినపుడు ఒక్క మాట మాట్లాడని పీఎం మోడీ, వ్యవహారం అంతా ఓటర్లు చూసే 2024 లో బీజేపీ కి పూర్తి మెజారిటీ ఇవ్వలేదు. అయినా ఎన్డిఏ మిత్రులతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడో సారి, దేశానికీ పీఎం అయ్యారు, మోడీ! ప్రస్తుతం పాలనా వ్యవహారం లో మార్పు లేదు! వస్తుందేమో, వేచి చూడాలి! డబుల్ ఇంజన్ సర్కార్ తో మాత్రం పిడిత, తాడిత జనం ఎవ్వరు కూడ సంతోషం గా లేరు! వారిలో శాంతి లేదు!

# ఆదివాసీల్లో అశాంతికి రాజ్యహింసే మూలం

మధ్య భారతంలో అడవినే ఆధారంగా చేసుకొని జీవిస్తున్న ఆదివాసీలు రెండున్నర దశాబ్దాలుగా ప్రభుత్వ సాయుధ బలగాలచే వేటాడబడుతున్నారు, వెంటాడబడుతున్నారు. ఆ వేటలో రూపాలు మార్చుకుంటూ నేడు ఆపరేషన్ కగార్ రూపంగా అవతరించింది. ఈ కాలమంతా ఆదివాసీల జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడింది. బస్తర్ చట్టబద్ద పాలనకు పూర్తిగా దూరమైంది. అందుకే ఆదివాసులు నిరంతరం ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ రాస్తున్న సమయానికి కూడా సుమారు 28 చోట్ల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి ఆదివాసుల అమాయకులు, నేరం చేయడం కూడా తెలియని వాళ్ళని మనందరికి తెలుసు. మరి ఎంతుకు వాళ్ళు రాజ్యం చేత ఇంత సుదీర్ఘ కాలంగా నరసంహారానికి గురి కాబడుతున్నారు. అత్యంత అమానవీయంగా, అమానుషంగా ఆదివాసీల తలలు నరికివేయబడుతున్నాయి. మహిళలైతే వక్షజాలను నరుకబడుతున్నాయి, గర్భాలు చీల్చబడుతున్నాయి. ఆదివాసీల జీవితం వారి బాధలు మాట్లాడుకోవడానికి, రాసుకోవడానికి కూడా అందనంత దూరం వెళ్ళిపోయాయి. వారిపై జరుగుతున్న ఈ అమానవీయతను ప్రశ్నించడానికి, ప్రపంచానికి తెలియజేయడానికి 2021 ప్రాంతంలో మూలవాసీ బచావో మంచు ఏర్పాటు చేసుకున్నారు. దానిపై కూడా నిర్బంధం అమలవుతున్నది. ఇప్పటి వరకు అరెస్టులు జరిగాయి, కేసులు మోపబడ్డాయి. కాని నేడు ఎన్ కౌంటర్ పేరుతో హత్య చేస్తామనే బెదిరింపులు కూడా వస్తున్నాయి. మనం ఆదివాసీల గురించి మాట్లాడాలని ఈ దేశ ప్రజలుగా వాళ్ళు మన నుంచి కోరుకుంటున్నారు. మనం స్పందించే ప్రయత్నం చేద్దాం.

1990 నుంచే జన జాగరణ అభియాన్ పేరుతో ఆదివాసీ సమూహాల్లో దోపిడి స్వభావాన్ని కలిగి ఉన్న వాళు ఎ రాజకీయాల్లో ప్రవేశం చేస్తూ, వారి మాట అందరూ వినే విధంగా ఆధిపత్యాన్ని కొనసాగించే ఒక సాంస్కృతిక విధానాన్ని కట్టడిని సాంప్రదాయాల పేరుతో బలపరుస్తూ ముందుకు వచ్చారు. కానీ అప్పటికే ఆదివాసుల జీవితాల్లో ప్రవేశించిన విప్లవోద్యమాలు సమస్యలకు మూలం చెబుతూ తిరుగుబాటే పరిష్కారంగా ప్రజల్లో మహిళా సంఘాలను యువజన సంఘాలను ప్రోత్సహిస్తూ న్యాయం వైపు నిలబడే విధంగా చైతన్యాన్నిస్తూ వస్తున్నారు. అలాంటి స్థితిలో మహేంద్ర కర్మ లాంటి రాజకీయ, భూస్వామ్య స్థితిలో ఉన్న వాళ్ళు ఆదివాసీలను తన నియంత్రణలో ఉంచుకోవడం కోసం సమూహాలను చేరదీసి వాళ్ళకు ఆయుధాలు అందించి 2005 నుండి సల్వాజుడుం శాంతి యాత్ర పేరుతో 3000 ఆదివాసీ గ్రామాలన్నింటిని అగ్నికి ఆహుతి చేసి రహదారి శిబిరాల్లో, దోర్నపాల్, కుంట, ఎర్రబోరు లాంటి చోట్ల బేస్ క్యాంపుల పేరుతో ఒక్కొక్క క్యాంపులో 50 వేలకు పైగా ఆదివాసీలను సుదీర్ఘకాలం నిర్బంధించే ప్రయత్నం చేసింది. కానీ అప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏవీ కూడా ప్రజా సమూహాలు, రాజ్యాంగ వ్యతిరేకంగా సాయుధం అవ్వడం, నిరాయుధులపై దాడులు చేయడం గ్రామాలను విధ్వంసం చేయడమనే మౌళిక అంశాల పట్ల స్పందించగలిగినట్లయితే 23 మే 2023 లో సల్వాజుడుం సృష్టికర్త మహేంద్రకర్మ హత్యతో పాటు ఇంకా 19 మంది మరణించేవారు కాదు. కానీ ఘటన తర్వాత ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా ఆ రోజును వర్ణించారు. కానీ చట్ట ఉల్లంఘన జరగడం దానితో ప్రభుత్వ సాయుధ బలగాలు చట్టాపట్టాలు వేసుకొని తిరగడం, దాడులు చేయడం అన్నీ తన దృష్టిలో ఉన్నప్పటికి శాంతి భద్రతల పట్ల స్పందించకుండా మహేంద్ర కర్మ హత్య తరువాత మాత్రం ప్రజాస్వామ్యంపై ప్రకటన చేయడం, వాళ్ళకు చేయకూడని పనిగా మనం భావించాలి. ఆ సల్వాజుడుం బలగాలను ప్రొఫెసర్ నందిని సుందర్ నేతృత్వంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు వలన రద్దు అయ్యిందే కాని అది కూడా రూపం మార్చుకొని డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్ పేరుతో రాష్ట్ర సాయుధ బలగాలతో చట్టబద్ధంగా కలిసిపోయాయి. . సాల్వాజుడుం కాలంలో 519కి పైగా జరిగిన నేర ఘటనల్లో వారి పాత్ర ఉన్నప్పటికి, వాటికి



సంబంధించి ప్రముఖ గాంధేయవాది హిమాంష్ కుమార్ సుప్రీం కోర్టులో కేసులు నమోదు చేసినప్పటికి విచారణ జరపకపోగా పిటీషన్ దారుగా హిమాంష్ కుమార్ ఉన్నందుకు అతనికే 5 లక్షల నష్ట పరిహారం విధించింది సుప్రీం కోర్టు.

సల్వాజుడుం రద్దయిన తరువాత 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్ను మన్మోహన్ సింగ్, చిదంబరంలు ప్రారంభించారు. ఈ ఆకుపచ్చని వేట పేరుతో ఆదివాసీలను వేటాడటం వెంటాడడం సల్వాజుడుం డిఆరి బలగాలతో పాటు సిఆర్పిఎఫ్ పోలీసులు కూడా భాగస్తులయ్యారు. ఈ గ్రీన్ హంట్ కాలంలోనే పావురిగూడెం, బాసగూడ, పూవర్తి ఇలా అనేక ఎన్కౌంటర్ హత్యాకాండలు కొనసాగాయి. కానీ ఇందులో బాసగూడ హత్యాకాండలో 17 మంది గ్రామస్తులు చనిపోయారు. అందులో 5గురు మైనర్లు. అయితే ఈ విషయమై కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వాళ్ళే నిజ నిర్ధారణ చేసి ఇది బూటకపు ఎన్ కౌంటర్ అని శాసన సభకే తన నివేదికను అందజేసారు. ఈ ఎన్ కౌంటర్ విషయమై కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ అగర్వాల్ కమీషన్ కూడా ఇది బూటకపు ఎన్ కౌంటర్ అని తేల్చి చెప్పింది. ఇందులో మరణించింది పూర్తిగా ఆదివాసీలని కూడా స్పష్టం చేసింది. కానీ ఏ ప్రభుత్వము ఏ న్యాయవ్యవస్థ బాధిత కుటుంబాలకు ఇంత వరకు న్యాయం అందించలేకపోయింది. ఆదివాసీలను వేటాడడానికి సైనిక క్యాంపులను ఏర్పాటు చేసే క్రమం తీవ్రస్థాయిలో కొనసాగుతూ వస్తున్నది. 2011లో ఆపరేషన్ గ్రీన్ హంట్ రెండవ దశ కూడా ప్రారంభమైంది. ఈ గ్రీన్ హంట్ హత్యాకాండలకు వ్యతిరేకంగా అనేక రాష్ట్రాల్లో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, వెస్ట్ బెంగాల్, చెన్నై, ఢిల్లీ లాంటి చోట్ల గ్రీన్ హంట్ వ్యతిరేక కమిటీలు ఏర్పడి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ప్రపంచానికి ఈ జరుగుతున్న హత్యాకాండను తెలియబరుస్తూ ప్రపంచంలోని హక్కుల సంఘాల బుద్ధిజీవుల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేశారు. 2015లో ఆదివాసీల పక్షాన నిలబడడానికి, న్యాయసహాయం అందించడానికి జగదల్పూర్ న్యాయ సహాయ కమిటీ పేరుతో శాలిని గేర నాయకత్వంలో జగ్ అనే గ్రూపు స్థాపించి ఆదివాసీలకు న్యాయం అందించే ప్రయత్నం చేశారు. దాన్ని కూడా కొనసాగనివ్వకుండా న్యాయవాదులు ఎక్కడైనా ప్రాక్టీస్ చేయగలిగే హక్కు ఉన్నప్పటికి వారిని జగదల్పూర్ నుంచి రాయ్పూర్కు తరిమివేసారు. బిబిసి విలేఖరిని కూడా చత్తీస్గడ్ నుంచి తరిమివేసిన ఘటన చత్తీస్గడ్

ప్రభుత్వానిది. ఆ తరిమివేయడంలో భాగంగా అనేక స్థానిక సాల్వాజుడుం గ్రూపుల సహకారాన్ని ప్రభుత్వం తీసుకుంది. జర్నలిస్టు మాలిని సుబ్రహ్మణ్యం ఇంటిపైకి అగ్ని పేరుతో పనిచేస్తున్న గ్రూపును పంపించి ఆమె కారును, ఇంటిని ధ్వంసం చేసిన స్థితిని మనందరం చూశాం. చివరికి ఆ ఇంటి నుంచి మాలిని సుబ్రహ్మణ్యంను ఖాళీ చేపించిన స్థితి కొనసాగింది. ఈ స్థితులపై విచారణ చేపట్టిన ఎడిటర్స్ గిల్డ్ కూడా ఇక్కడ విషయ సేకరణ పత్రికా స్వేచ్ఛ పూర్తిగా ప్రమాదరకంగా ఉందని తన నివేదికలో తెలియపరచాడు. కనీసం అక్కడ ఆదివాసీల పక్షాన, న్యాయం పక్షాన మాట్లాడడానికి ఎవరూ లేకుండా చేసే పరిస్థితిని ప్రభుత్వాలు కొనసాగించాయి. కానీ ఆదివాసీ ప్రాంతాల్లో 2006 అటవీ హక్కుల చట్టం, 1996 పేసా చట్టం, గ్రామ సభ తీర్మానాలే అంతిమ తీర్మానాలుగా అమలు కావల్సిన స్థితి పూర్తిగా లేకుండా పోయింది. చట్టము, న్యాయము ఆదివాసీలకు అమలు కాకుండా పోయాయి. 2016 వచ్చే సరికి మిషన్ 2016 పేరుతో అక్కడి డిజిపి ఎస్ఆర్పి కల్లూరి స్థానిక, జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలపై తీవ్రమైన నిర్బంధాన్ని కొనసాగించాయి. స్థానిక విలేఖరులందరిపై అక్రమ కేసులు అనేకం మోపబడ్డాయి. సోనిసోరి లాంటి ఆదివాసీ హక్కుల కార్యకర్త కేసులు, అరెస్టులే కాకుండా ఆమె ముఖంపై రసాయనక దాడి కూడా ప్రభుత్వం చేసింది.

2017 వచ్చే సరికి ఆపరేషన్ సమాధాన్ పేరుతో ఆధునిక సాంకేతికతను డ్రోన్లను సైనిక హెలికాప్టర్లు ఉ పయోగిస్తూ ఆదివాసీ గ్రామాలపై దాడులు చేసే విధానాలు కొనసాగాయి. అదే సమయంలో ఆదివాసీల వైపు గొంతెత్తిన వారందరిపై క్రూర నిర్బంధ చట్టమైన ఊపా చట్టాన్ని అమలు చేస్తూ, దీర్ఘకాలంల జైల్లో బంధించే స్థితి కొనసాగింది. ఈ స్థితిలోనే 2016 బెజ్జంకి ఎన్ కౌంటర్లో 28 మందిని, 2018లో గడ్చిరోలి కసం సూర్ ఎన్ కౌంటర్లో 42 మందిని ప్రభుత్వం హత్య చేసింది. ఈ ఎన్ కౌంటర్లో గట్టేపల్లికి చెందిన 8 మంది గ్రామస్తులు పెళ్ళికి వెళుతున్న వారిని పట్టుకొని చంపేసి ఎన్ కౌంటర్ గా ప్రకటించారు. ఈ 8 మందిలో ఒక్క శవం మాత్రమే గుర్తించబడింది. మిగతా శవాలన్ని కూడా గుర్తించడానికి అవకాశమే లేకుండా పోయింది.

ఎంతటి అమానవీయమైన హింస ఆదివాసీలపైన అమలు జరుగుతుంటే విషయాలు అర్థమైతే మనకు తెలుసు. కానీ ప్రభుత్వాలు ఎన్ కౌంటర్ హత్యలపై సత్యశోధనకు కూడా హక్కుల సంఘాలకు అవకాశం ఇవ్వడం లేదు. తునికాకు కూలీలను పట్టుకొని హత్యచేసి ఎన్ కౌంటర్ అంటున్న విధానం కొనసాగుతుంది. ఇన్ని ఆపరేషన్ల తరువాత ఇన్ని ఏండ్ల నిర్బంధం తర్వాత కూడా ఆదివాసీ ప్రాంతాల్లో శాంతి నెలకొనని పరిస్థితి ఏర్పడింది. ఎందుకు శాంతి లేదని ప్రభుత్వాలు ఎప్పుడు కూడా ఆలోచించలేదు. ఒక మిలిట్రీ ఆపరేషన్ తరువాత మరొకటిగా అమలు చేస్తూ బస్తర్ మొత్తాన్ని 115 మిలిట్రీ క్యాంపులను బంధీగా మార్చేసారు. ఇప్పుడు ఈ ఏడాది జనవరి నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటికే 130 మందిని హత్య చేసింది డబుల్ ఇంజన్ సర్కార్. ఈ ఎన్కౌంటర్ హత్యాకాండల పై హక్కుల సంఘాల నాయకులు బేలా బాటియా, సోని సూరిలు ఆదివాసీ కుటుంబాలను తీసుకొని బీజాపూర్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, ఘటనలపై నిజ నిర్ధారణ చేసి వాస్తవాలను ప్రపంచాలనికి తెలియజేసాయి. జరిగిన ఎన్ కౌంటర్ హత్యల్లో సగానికి పైగా ఆదివాసీ మరణాలే ఉన్నాయి. అంతేకాక ఈ హత్యల పై ప్రశ్నిస్తున్న మూలవాసీ బచావో మంచ్ నేతలైన సునీత పొట్టంను రఘుమిడియామిని సోడి బీమాలను ఇంకా ఇతరులను అరెస్టు చేసి తప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మూలవాసి బచావో మంచ్ 2021లో సిలింగేర్ మిలిట్రీ క్యాంపుకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజాస్వామిక శాంతియుత పోరాటాలను మూలవాసీ బచావో మంచ్ నిర్వహిస్తూ వస్తున్నది. కనీసం వారితో నైనా చర్చలు జరిపి ఆదివాసీ జీవితాల్లో శాంతి నెలకొల్పే ప్రయత్నం ప్రభుత్వాలు చేసే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వాలు శాంతి పట్ల గాని, శాంతి చర్చల పట్ల గాని చిత్తశు ద్ధితో, నిబద్ధతతో వ్యవహరించనందువలననే ఇప్పటికీ నరసంహారం కొనసాగుతూ వస్తున్నది. రెండు దశాబ్దాలకు పైగా ఆదివాసీ జీవితాలు అశాంతిని మోస్తున్నాయి. కేవసం కోట్లాది విలువ కలిగిన వనరులు వాళ్ళ కాళ్ళ కింద ఉ న్నందుకే విలువైన అటవీ సంపదను కలిగి ఉన్నందుకే సైనిక అణచివేతను ఆకృత్యాలను ఆదివాసీ జీవితాలో మోయాల్సి వస్తున్నాయి. దీనికి ప్రభుత్వం అణచివేతను పరిష్కారంగా భావించకుండా బుద్ధిజీవుల మధ్యవర్తిత్వంతో అక్కడ శాంతి నెలకొనే పరిస్థితిని ఏర్పాటు చేయడం ఒక్కటే పరిష్కారంగా పౌరహక్కుల సంఘం భావిస్తున్నది.

నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి పౌర హక్కుల సంఘం

## తడి లేనికళ్లు

వడి తెలుసు
గుడి తెలుసు
బడి తెలుసు
మడి తెలుసు
తడి తెలుసు
వాడికి అన్నీ తెలుసు
కాడిమోయకుండా
బతకడం తెలుసు
కాని...
అమ్మవడి తెలియదు
గుండె తడి తెలియదు
కళ్లతడి తెలియదు
వాడివి తడి లేని కళ్లు
బాగ బలసిన వళ్లు

రేడియమ్
9291527757

## కనులు మూతపడితే కదా..

మనసు కలలు గనేది
నిద్రే లేనప్పుడు కలలెక్కడివి
నిద్రలో వచ్చే కలలు నిజం కావాలంటే
నిద్రమాని సాకారం చేసుకోవాలి

సాయి

# హజ్రత్ ఇబ్రాహీం.. ఇస్మాయిల్ అలైహివసలాంలా స్మృతి చిహ్నామే బక్రీద్?

*ఎన్నో అందాలు, అద్భుతాలతో సుందర స్వరూపంతో కళకళలాడే ఈ ప్రపంచం నిజానికి పరీక్షాస్థలం. మానవ సమాజ సాఫల్యం కోసం పనిచేసే వారికి, గళమెత్తే వారికి ఇక్కడ అడుగడుగునా పరీక్షలు ఎదురైనా, ఎన్ని కష్టాల పర్వతాలు విరుచుకుపడినా, అదరక, బెదరక చెక్కుచెదరని మనోనిబ్బరంతో ఇసుమంతైనా సడలని ఆత్మ విశ్వాసంతో మొక్కవోని ధైర్యస్థయిర్యాలతో ఏటికి ఎదురీదుతూ ముందుకు సాగిన వారే విజయకేతనాన్ని ఎగురవేయగలరని మానవ చరిత్ర సాక్ష్యం పలుకుతుంది. మానవ ఇతిహాసంలో కనీవినీ ఎరుగని ఇలాంటి ఓ పరీక్ష సంఘటన దాదాపు ఐదువేల ఏండ్ల క్రితం సంభవించింది.*



మానవ చరిత్రలో ఎవరు ఎదుర్కొనటువంటి పరీక్షను హజ్రత్ ఇబ్రహీం అలైహివసలాం ఎదుర్కొన్నారు. కన్నతండ్రి ఆయన్ని ఇంట్లోంచి గెంటేశాడు. ఊరివాళ్ళు తరిమేశారు. చివరికి పాలకులు కూడా అగ్నిపరీక్ష పెట్టి దేశ బహిష్కరణ చేశారు. ఇంతకూ ఇబ్రహీం చేసిన నేరమేమిటి తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న దురాచారాలను ఎదిరించాడు. అన్యాయాలను ప్రశ్నించాడు. అక్రమాలకు ఎదురుతిరిగాడు. బహు దైవారాధన, విగ్రహారాధన పాపమని చాటాడు. బలహీనవర్గాల గుండె గొంతుకగా మారాడు. అంటరానితనం సామాజిక నేరమన్నాడు. పుట్టుకతో ఎవరూ ఉన్నతులు, నీచులు కారని మానవులంతా సమానమేనని ప్రకటించాడు. పాలకుల అణిచివేత, పక్షపాతం, అధికార దర్పాన్ని నిర్భయంగా ప్రశ్నించాడు. కుల మతాలు, ప్రాంతీయ అసమానతలు, భాషా భేదాలు, లింగభేదాలు, రంగు రూపు లాంటి సమస్త వ్యత్యాసాలకు అతీతంగా మానవులందరికీ సమాన న్యాయం కావాలని నినదించాడు. వీటన్నింటికి ఇబ్రహీం కన్నతండ్రి అజర్ సహించలేకపోయాడు. సమాజం హర్షించలేకపోయింది. పాలకులు జీర్ణించుకోలేకపోయారు.

ఎంతమంది ఎన్ని కష్టాలు పెట్టినా అల్లాపై భారంవేసి స్థిరచిత్తంతో ముందుకు సాగారు. ఈ కష్టాల కడగండ్లన్ని ఇబ్రహీం వజ్ర సంకల్పం ముందు వెలవెలబోయాయి. ఏ పరీక్ష అయినా ఆయనను సన్మార్గం నుంచి ఇసుమంతైనా కదిలించలేక పోయింది. మానవత్వాన్ని, దేవుని ఏకత్వాన్ని ప్రచారం చేస్తూ దేశదిమ్మరిగా కాలం గడుపుతూ సంకల్పించిన కార్యాన్ని హజ్రత్ ఇబ్రహీం సాధించారు. దైవ పరీక్షల్లో నెగ్గిన ప్రియ ప్రవక్తలు తర్వాత ఇబ్రహీంకు మరో పరీక్ష ఎదురైంది. ఈసారి మానవుల నుంచి, పాలకుల నుంచి కాదు. మానవుల యావత్తు ప్రకృతి సృష్టికర్త, పాలకులకే పాలకుడైన సర్వాధికారి విశ్వ ప్రభువు అల్లాహ్ నుంచి, తొలి పరీక్షలో భార్య, కొడుకు ఇస్మాయిల్ అలైసలాంను ఎలాంటి జన సంచారం లేని, నిర్జన ఎడారిలో వదిలేసి రమ్మని ఆదేశించాడు. అల్లాహ్ దైవాదేశ పాలనలో ప్రభువు ఆదేశాన్ని శిరసావహించి అలాంటి ఎడారి ప్రదేశంలో వదిలేసి వెళ్లారు. ఇబ్రహీం కనీసం గొంతు తడుపుకుందామంటే చుక్కనీరు దొరకని స్థితిలో, వారి సహన స్థైర్యాలకు దైవంపై అచంచల విశ్వాసానికి ప్రసన్నుడైన దైవం వారి ఆకలి దప్పులను సమానంగా తీర్చగల ఒక చెలిమెను ప్రత్యక్షపర్చాడు. నేడు యావత్తు ప్రపంచ ముస్లింలు తీర్థ జలంగా సేవిస్తున్న ఊటబావి నీటి పేరే 'జమ్‌- జమ్'. మానవజాతి ఇతిహాసం కనివిని ఎరుగని పరీక్ష. విశ్వాస పరాకాష్టకు అనుపమాన సంకేతం. ఈసారి కన్న కొడుకు దైవమార్గంలో త్యాగం చెయ్యామని అల్లాహ్ హజ్రత్ ఇబ్రహీంను ఆదేశిస్తాడు. ఈ దైవాజ్ఞకు హజ్రత్ ఇబ్రహీం సంతోషంగా తలదాల్చాడు. క్షణమాత్రం కూడా ఆలస్యం చేయకుండా తనకు 90 ఏళ్ల వయసులో కలిగిన ప్రియ కొడుకు ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టేశారు. ఇబ్రహీం దీంతో సమస్త కారుణ్యకడలి పొంగిపోయింది. తన ప్రియదాసుడు హజ్రత్ ఇబ్రహీం పట్ల ప్రసన్నత పతాకస్థాయిలో ప్రచురించింది.

అప్పుడు విశ్వకారుణ్య మూర్తి అల్లాహ్ ఇలా అన్నారు.. నువ్వు స్వప్నంలో లీలామాత్రంగా చూసిన నా సూచనను నిజం చేసి చూపించావు. నీవు, నీ తనయుడు నా ఆజ్ఞపాలన కోసం మానసికంగా సిద్ధమైన క్షణంలోనే నేను మీతో ప్రసన్నుడయ్యాను. నా ఈ పరీక్షలో మీరిద్దరూ ఘనమైన ఉత్తీర్ణులయ్యారు. భౌతికకార్యంగా మిగిలిపోయిన బలి తతంగంతో నాకేమాత్రం నిమిత్తం లేదు. ఇప్పుడు మీ విశ్వాసం పరిపూర్ణతను సంతరించుకొని, నా ప్రతి ఆదేశ పాలనలో అది నిరూపితమైంది. ఈ శుభ సందర్భంగా మీ త్యాగనిరతికి చిహ్నంగా, గుర్తింపుగా స్వర్గం (జన్నత్) నుంచి పొట్టేలును పంపిస్తున్నాను అని పలికింది. అప్పుడు ఇస్మాయిల్ స్థానంలో స్వర్గ పొట్టేలు జిబాహ్ ఖుర్బానీ చేశారు ఇబ్రహీం అలైసలాం. ఈతండ్రి కొడుకులైన ఇబ్రహీం, ఇస్మాయిల్ అలైసలాంల దైవ త్యాగస్మరనే, త్యాగనిరతికి ప్రతీకగానే ప్రపంచవ్యాప్తంగా జిల్హజ్ మాసంలో 10వ తేదీన యావత్తు ముస్లింలు ఈదుల్‌- అజ్హ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఆ రోజే పవిత్ర మక్కా నగరంలో హజ్ ఆరాధన జరుగుతుంది. ప్రపంచ ముస్లింలు మక్కాలోని కాబా గృహం చుట్టూ తవాఫ్ (ప్రదిక్షణలు) చేస్తూ అల్లహ్ ప్రార్థనలు చేస్తూ వేడుకుంటూ, మంచి జీవన ఫలాలను అందించి, సన్మార్గంలో నడిపించాలని వేడుకుంటాడు.

(ఈనెల 17న ఈదుల్ అజ్హ సందర్భంగా ప్రత్యేక వ్యాసం)



ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ (ఎం.ఎ..ఎంఫిల్)
ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్.
అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్.

# సమస్యలకు తక్షణ పరిష్కారం

## డయల్ యువర్ ఎండీ' పునఃప్రాంభం

### హర్షం వ్యక్తం చేసిన వినియోగదారులు..ఎండీకి కృతజ్ఞతలు




**హైదరాబాద్ జూన్ 15 (జనం సాక్షి)**
జలమండలిలో డయల్ యువర్ ఎండీ కార్యక్రమానికి పునఃప్రారంభించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభించి.. వినియోగదారుల నుంచి నేరుగా ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యల్ని తెలుసుకున్నారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన సమస్యల్ని అత్యవసరంగా పరిష్కరించాలన్నారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాలను తక్షణమే సంబంధిత డీజీఎంలు, మేనేజర్లు సందర్శించి.. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. కొవిడ్ అనంతరం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎండీ సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం సాయంత్రం సరిగ్గా 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. అప్పటి నుంచి.. 5.30 గంటల వరకు అనగా గంటన్నరపాటు కొనసాగింది. ఈ సమయంలో 36 మంది వినియోగదారులు ఫోన్ చేసి తమ సమస్యల్ని నివేదించారు. నగరంలోని ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, నాగోల్, షేక్ పేట్, ఓల్డ్ సిటీ, గౌలిపుర, బాలానగర్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, నాంపల్లి తదితర ప్రాంతాల నుంచి ఫోన్ చేసి వారి సమస్యల్ని వివరించారు. సమస్యల్లో ఎక్కువగా తాగునీటి సరఫరా, కలుషిత నీరులో ప్రెజర్, సీవరేజి ఓవర్ ఫ్లో, పైపు లైన్ల నుంచి లీకేజీలు, డ్రైనేజీ సమస్యలున్నాయి. జీహెచ్ఎంసీ అవతల, ఓఆర్ ఆర్ లోపలి ప్రాంతాల నుంచి కొత్త కనెక్షన్ల కోసం ఫోన్ చేశారు. ఈ పరిధిలో ఓఆర్ఆర్ ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా రిజర్వాయర్లు పూర్తి కాగా.. డిస్ట్రిబ్యూషన్ లైన్ల నిర్మాణం పూర్తయిన వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదుల్ని సంబంధింత జీఎం, సీజీఎంలు నోట్ చేసుకుని.. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్.ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి జూన్ 15 (జనం సాక్షి)**
వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని బాక్స్ డ్రైనేజీ పనులు త్వరితగతన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని కాకతీయ నగర్ రోడ్ నంబర్ 10లో 50 లక్షల వ్యయంతో జరుగుతున్న బాక్స్ డ్రయిన్ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాక్స్ డ్రైనేజీ పనులు వేగవంతం చేయాలని, కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా సీవరేజ్ లైన్లు త్రాగునీటి పైప్లైన్‌లను జాప్యం లేకుండా వెంట వెంటనే పునరుద్ధరిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈ సత్య లక్ష్మి, వర్కు ఇన్స్పెక్టర్ వెంకటేష్, బిజెపి నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్, గోపాల్ కాలనీ వాసులు శివ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




**మల్కాజిగిరి, జూన్ 15 (జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నేరెడ్ మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వినయ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కో చైర్మన్ గోపాల్ రావు,రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, మహిళా అధ్యక్షురాలు మంగమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ రూ.6000 వృధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ.4000 చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా పెంచిన పెన్షన్ అమలు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే పెన్షన్ అమలు చేయకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించిన విధంగా వికలాంగులకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏంఆర్ పిఎస్ కళ మండలి అధ్యక్షులు బచ్చలికూర స్వామి మాదిగ, చందర్ మాదిగ, లక్ష్మి, షేక్ షబానా, మల్లేష్, రమేష్ కుమార్, హాజరత్ రెడ్డి,అబ్దుల్ జబ్బార్, నాగలింగం, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్ జూన్ 15 (జనం సాక్షి) :**
విద్యార్థులు తరగతి గదిలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తేనే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి తాము ఎంచుకున్న రంగాలలో రాణించాలన్నారు. గ్రామాలలో రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికంటే విద్యకే అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో విద్యాశాఖపై ప్రత్యేక దృష్టిని సాధించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పాఠశాల విద్యార్థులను అభినందించారు. గ్రామంలో పాఠశాలల అభివృద్ధి కోసంమాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల చిన్నారులతో అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, తహసీల్దార్ ఆజాం అలీ, ఇంచార్జ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఇంచార్జ ఎంఈఓ మనోహర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులు కరుణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గిరి యాదవ్, శ్రీధర్ రెడ్డి, అంజయ్య, మల్లేష్ యాదవ్, కోడూరు రాములు, భాస్కర్ గౌడ్, రావుల పెంటయ్య, లక్ష్మయ్య, పర్వతాలు, కిషన్ నాయక్, నరసింహారెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండు, భాస్కర్, శంకర్, అంజయ్య, జంగయ్య, లాలమోని చంద్రయ్య, నరేందర్ రెడ్డి, దర్శన్, లింగం యాదవ్, శ్రీధర్, ముత్యాలు, అంజయ్య గౌడ్, గణేష్, నేదునూర్ శ్రీను, నవీన్, మహేష్ గౌడ్, రమేష్, శ్రీధర్, అమేర్, అఖిల్, కృష్ణ, పాల్గొన్నారు.



# ఏఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కును అందించిన కమిషనర్

**మల్కాజిగిరి, జూన్ 15 (జనం సాక్షి)**
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాచారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ జంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఏఎస్ఐ జంగయ్య కుమారులు ప్రవీణ్ కుమార్,సందీప్ కుమార్‌లకు కమిషనర్ తరుణ్ జోషి నేరెడ్ మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో వారికి ఏడు లక్షల తొంభైమూడు వేల ఎనిమిది వందల తొంబై ఎనిమిది రూపాయల భద్రత చెక్కును అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హై క్లాస్ దొంగ అరెస్ట్..!

- గాలి మోటార్‌లో దొంగతనాలు
- ఒంటరి మహిళలే అతని టార్గెట్
- 110 రోజుల్లో 200 సార్లు విమాన ప్రయాణం
- కిలో బంగారం స్వాధీనం



**శంషాబాద్, జూన్ 15 (జనం సాక్షి)**
విమానంలో ఒంటరి మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. శంషాబాద్ జోన్ డిసిపి కార్యాలయంలో డిసిపి కె. నారాయణ రెడ్డి వివరాలను వెల్లడించారు. న్యూ ఢిల్లీలోని పహాడ్ గంజ్ కు చెందిన రాజేష్ కపూర్ (40) గతంలో రైళ్లలో ప్రయాణిస్తూ దొంగతనాలు పాల్పడడం జరిగింది. అతను విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి విమానాల్లో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకోని, మరో వ్యక్తి దినేష్ గుప్తా సాయం తీసుకుని విమానాల్లో ప్రయాణించడానికి అతనికి టికెట్లను బుక్ చేస్తూ ఉండేవాడు. ప్రస్తుతం దినేష్ గుప్తా పరారీలో ఉన్నాడు. ప్రధాన నిందితుడు ఢిల్లీ నుంచి హైదరాబాద్ వయా బెంగళూరు విమానాల్లో ప్రయాణించేవాడు. విమానం ఎక్కి ఒంటరి ధనవంతులైన మహిళలను టార్గెట్ చేసేవాడు. అతను వాళ్ళ సీటు పక్కన సీటు ఎంచుకొని వాళ్ళు పెట్టే లగేజీ దగ్గర ఇతని లగేజ్‌ని పెట్టి ప్రయాణం చేసేవాడు. విమానాల్లో ప్రయాణిస్తున్న మహిళలు తమ విలువైన పర్సులను లేదా బ్యాగులను తమ సీటు వద్ద పెట్టి టాయిలెట్స్‌కు వెళ్లేవారు. ఈ సమయంలో అతను అందులో ఉన్న బంగారం లేదా వజ్రాలను ఇతర విలువైన వస్తువులను చోరీ చేసేవాడు. పైన క్యాబిన్‌లో ఉన్నా ఆ మహిళల లగేజ్‌ని తెరిచి అందులో ఉన్న బంగారం చోరీ చేసి యదాస్థితిలో కూర్చునేవాడు. ఇలా కేవలం 110 రోజుల్లోనే 200 విమాన ప్రయాణాలు చేసి ఒంటరి మహిళల బ్యాగులో నుంచి విలువైన బంగారం ఆభరణాలు దొంగతనం చేశాడు. ఈ విషయంపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి నిందితున్ని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి కిలో బంగారం స్వాధీనం చేసుకున్నారు. అతనిపై ఇప్పటికే పది కేసులు నమోదయ్యాన్నారు. అరెస్టు చేసి రిమాండ్కు తరలించమన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ కే. రామ్ కుమార్, ఏసీపీ కే. శ్రీనివాసరావు, సిఐకే బాలరాజు, డిఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బిజెంఎంసిలో రూ.2.12 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### మేయర్ ఎం. లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 15 (జనం సాక్షి)**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మద్దెల లతా ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని 7,16,18 వార్డుల్లో యుజిసి, సీసీ రోడ్డు అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల 12 లక్షల వ్యయంతో స్థానిక కార్పొరేటర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి కమిషనర్ బి.శరత్ చంద్ర, డిఇ యాదయ్య కార్పొరేటర్లు సంతోషి రాజి రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, భూపాల్ గౌడ్, ప్రశాంత్ నాయక్, అస్లం బిన్ అబ్దుల్లా, రాము, పుష్ప శ్రీనివాస్ రెడ్డి నాయకులు సంగారెడ్డి, సయ్యద్ కాజా, గోకరి సురేష్ గౌడ్, శ్రీఎల్ ముత్తరాజ్, డప్పు నవీన్ గోపాల్, టింకు, నరేందర్ బాబు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**కాప్రా, జూన్ 15 (జనం సాక్షి)**
కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్ నగర్, వినాయక్ నగర్ ఫేస్ -3లో 40 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పనుల్లో జాప్యం జరిగింది అని నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, జలమండలి డీజీఎం సతీష్, ఏఈ రోహిత్ కాలనీల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలవాలి




### ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్ జూన్ 15 (జనం సాక్షి)**
గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులకు ఇంకా కొలువులు ఇవ్వలేదని, ఉద్యోగ నియామక పత్రాలు అందుకొని దాదాపు నాలుగునెలలు కావొస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని, సత్వరమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి ర్యాలీగా ప్లకార్డులు చేతబూని వై జంక్షన్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ ు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల సొసైటీల పరిధిలో 9వేలకు పైబడి ఉద్యోగాల భర్తీకి అర్హత పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను ప్రకటించిన తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు (టీఆర్ ఈఐఆర్బీ) 8,600 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసిందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నియామక పత్రాలు ఇచ్చేందుకు గురుకుల బోర్డు చర్యలు చేపట్టిందని, ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దాదాపు 7,100 మందికి రెండు దఫాలుగా నియామక పత్రాలు అందజేసిందన్నారు. నియామకపత్రాలు అందించిన వారికి ముందుగా పోస్టింగ్ ఇవ్వాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అటు ప్రైవేటు జాబులలో జాయిన్ కాలేక వచ్చిన ఉద్యోగానికి పోస్టింగ్ లేక కుటుంబాన్ని నడపడానికి డబ్బులు లేక అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అభ్యర్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, వంశీ, బాలు, నాగరాజు,విశాల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌గా విజయేంద్ర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌గా విజయేంద్ర బోయిని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది . దీంతో ఆమె సోమవారం పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహిస్తూన్న విజయేంద్ర బోయి బదిలీపై మహబూబ్ నగర్ కలెక్టర్‌గా వచ్చారు. ఇక్కడ కలెక్టర్‌గా పనిచేస్తున్న జి. రవి నాయక్‌ను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జి. రవి నాయక్ ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్టు చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ అయినట్లు తెలిసింది.



# కాలనీలో పర్యటించిన మేయర్

**మహేశ్వరం, జూన్ 15 (జనం సాక్షి)**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ గుఱ్ఱంగూడాలోని ఆదిత్య నగర్ కాలనీలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పర్యటించారు. అనంతరం ఎక్కొని కుంట చెరువు ను పరిశీలించారు. కాలనీలో పర్యటించి హెచ్ఎండిఏ నిధులతో నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించి త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కొని కుంట చెరువు వద్ద కట్ట మరమ్మతులు పనులు త్వరలో ప్రారంభించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, డీఈఈ యాదయ్య, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఐలమని, పందుల వెంకట్ గౌడ్, విగ్నేష్ రెడ్డి, రమేష్ గౌడ్, కాలనీ వాసులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆదుకోవాలి



## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో జూన్ 15 (జనం సాక్షి)

దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం స్థానిక వికలాంగుల పునరావాస కేంద్రంలో "బ్రింగ్ ఏ స్మైల్" ఫౌండేషన్ తరపున 26 మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. దివ్యాంగుల కోసం జిల్లాలోని 7 వికలాంగుల పునరావాస కేంద్రాలు (నైబర్ హుడ్ సెంటర్లు ) గొప్ప సేవలు అందిస్తున్నాయని ప్రశంసించారు. ఈ కేంద్రాల్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. కేంద్రాల్లో ఏవైతే అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులకు చేయూత అందించడంలో భాగంగా నేడు బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున వీల్ చైర్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ కూడా ఎల్లప్పుడూ దివ్యాంగుల సేవలో ముందుంటుందని, వారి సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. వారి సేవలు రాబోయే కాలంలో కూడా ఇలాగే కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగేంద్ర, అడిషనల్ డిఆర్డి ఓ భీమయ్య, బ్రింగ్ ఏ స్మైల్ ప్రతినిధులు రాజశేఖర్, వినోద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సెర్ప్, దివ్యాంగుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ప్రతినిధులపై ప్రభుత్వం చిన్నచూపు

## వేతనాలు 2023 నవంబర్ నుంచి పెండింగ్



**వనపర్తి జూన్ 15, (జనం సాక్షి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా సంస్థల కోఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనాలు చెల్లించడం లేదు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యల సాధనకు కృషి చేస్తున్న సామాన్య ప్రజా ప్రతినిధుల ఖర్చుల నిమిత్తం గత ప్రభుత్వం గౌరవ వేతనాలను వారి అకౌంట్లలో నేరుగా జమ చేసింది. కాని ప్రభుత్వం మారిన నాటి నుంచి వాటి చెల్లింపులు చేయకుండా ఆపివేయడాన్ని బట్టి చూస్తే పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లుగా ఉందని పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సర్పంచులు ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్లకు నెలకు రూ.6,500లు జెడ్పీటీసీలకు నెలకు రూ.13,000 చొప్పున గౌరవ వేతనాలు ఇచ్చే వారు. కాని నవంబర్ మాసం నుంచి పెండింగ్ లో ఉంచడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.బడ్జెట్ కొరత వల్ల నిలిపి వేశారా..! లేక కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఆనవాళ్ళు లేకుండా చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో గౌరవ వేతనాలు విడుదల చేయడం లేదా అని అనుకుంటున్నారు.

**ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించాలి**

కాగా ఫిబ్రవరి 1వ తేదీన సర్పంచుల పదవీ కాలం ముగిసింది జూలై నెల మొదటి వారంలో ఎంపీటీసీలు జెడ్పీటీసీల టర్మ్ కూడా ముగియనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతిరాజ్ శాఖా మంత్రి స్పందించి పార్లమెంటు ఎన్నికల కోడ్‌ను ఎత్తి వేసినందున తమ గౌరవ వేతనాలను విడుదల చేయాలని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

### వేతనాలు చెల్లించక పోవడం తగదు

**సీపీఎం జిల్లా నేత మండ్ల రాజు**

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల గౌరవ వేతనాలను చెల్లించక పోవడం ప్రభుత్వానికి తగదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గతంలో ఉన్న వెసులుబాట్లను పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవ వేతనాలు విడుదల చేయాలి.

### వేతనాలు విడుదల చేయండి

**వి.సుబ్బయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షుడు**

నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నాం. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజల అవసరాలు తీరుస్తున్నాము. అందుకోసమే మా ఖర్చుల నిమిత్తం గత ప్రభుత్వం అమలు చేసిన గౌరవ వేతనాలు వెంటనే అందజేయాలి.



## ఫిర్యాదుల పరిష్కార సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**గద్వాల నడిగడ్డ, జూన్ 15 (జనం సాక్షి)**

గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీలో కార్యాలయంలో ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల ఫిర్యాదుల పరిష్కార సెంటర్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 37 వార్డులకు సంబందించిన ప్రజలు ఆరు గ్యారంటీలపై ఎలాంటి సమస్యలు ఉన్న మున్సిపాలిటీ కార్యాలయంలో నందు ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కౌంటర్‌ను సంప్రదించగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలం

**బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రాష్ట్రంలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందునామాజీ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. అందుకు నిదర్శనం నారాయణపేట జిల్లాలో అందరూ చూస్తుండగా కర్కశంగా ఒక వ్యక్తిని చంపడం, పోలీసుల భయంతో మరో వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం పెద్దపల్లిలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేయడమేనని అన్నారు. అంతే కాకుండా పట్టపగలే దోపిడీలు జరుగుతున్నాయని తెలిపారు. భూతగాదాలతో నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం చిన్నపొర్లలో సంజప్ప అనే యువకుడిని భూమి తగాదాలతో అందరూ చూస్తుండగా కర్రలు రాళ్లతో అందరూ చూస్తుండగా పాశవికంగా హత్య చేసిన సంఘటనకు, నర్వ మండల కేంద్రానికి చెందిన శేఖర్ రెడ్డి ఆత్మహత్యకు, ఆరేళ్ల బాలిక హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హోమ్ శాఖను తనవద్దే ఉంచుకున్న సిఎం జవాబు చెప్పాలని అన్నారు. ఇకనైనా శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలనీ అన్నారు. పోలీసుల తీరును మార్చాలని డిమాండ్ చేశారు.

# క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**పటాన్చెరు జూన్ 15 (జనం సాక్షి)**



చాప కింద నీరులా విస్తరిస్తున్న క్షయ వ్యాధి పట్ల కార్మికులు, విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిబి అలర్ట్ ఇండియా ప్రతినిధి మరియు జిల్లా ఫీల్డ్ అధికారి కృష్ణ అన్నారు. జిల్లా క్షయ నిర్మూలన సిబ్బంది మరియు టిబి అలర్ట్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంలో శనివారం నాడు ఉదయం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పరిధిలోని ఇస్నాపూర్‌లోని హింద్ వేర్ లిమిటెడ్ పరిశ్రమలో టిబి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టిబి అలర్ట్ ఇండియా మరియు జిల్లా క్షయ నిర్మూలన కార్యక్రమం సిబ్బంది ఆధ్వర్యంలో (ఐయాం ఫర్ టిబి) ప్రాజెక్టు సిబ్బంది టిబి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి యొక్క తీవ్రత రాష్ట్రంలో మరియు దేశంలో అధికంగా ఉందని, రాష్ట్రంలో మరియు దేశంలో చాప కింద నీరులా విస్తరిస్తుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దాని బారిన మనం పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అలాగే రెండు వారాలకు మించిన దగ్గు, ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తెమడలో రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, ఇలాంటి లక్షణాలు ఎవరికైనా కనిపించినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నిర్మూలన కార్యక్రమం సిబ్బంది ఎం. దేవేందర్ రాజ్, టిబి అలర్ట్ ఇండియా డిస్టిక్ ఫీల్డ్ ఆఫీసర్ జె. శ్రీకాంత్, అడ్మిన్, ఐఆర్, హింద్ వేర్ లిమిటెడ్ సెక్యూరిటీ టీమ్ (ఫైప్స్ డివిజన్) తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను దగా చేస్తున్న ప్రభుత్వం



- **యువతను మోసం చేస్తే తిరుగుబడుతాం**
- **బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి**

**వనపర్తి, జూన్ 15 (జనం సాక్షి):**

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న కాంగ్రెస్ ఆ దిశగా ఎలాంటి ప్రక్రియ చేపట్టడం లేదని సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి ఆరోపించారు. శనివారం వనపర్తి పట్టణ కార్యాలయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ వాల్మీకి మాట్లాడుతూ అధికారం చేపట్టి 7 నెలలు కావస్తున్నా ఉద్యోగాల ఊసెత్తకుండా కాలయాపన చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యగులను దగా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి రూ. 4000 వెంటనే అమలు చేయాలని, తక్కువ పోస్టులతో ఇచ్చిన నోటిఫికేషన్‌కు అదనంగా పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ బిసి, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, 18 ఏళ్లు పైబడిన చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవ్వాలని, యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షలు వరకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని, ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేటు కంపెనీలో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ నిర్ధారించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా మాటిచ్చిన ప్రకారం పాఠశాలలు, కాలేజీలు మరియు యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పీడీ, పీఈటీ పోస్టులు, ఎప్పుడు భర్తీ చేస్తారో,ప్రతి జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఎప్పుడు నెలకొల్పుతారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. నిరుద్యగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా యువతను మోసం చేస్తే తిరుగుబడుతామని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్‌లో వనపర్తి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సూర్యవంశం గిరి, నాయకులు నందిమల్ల సుబ్బు, అడ్వకేట్ రాజు సాగర్, అలీమ్, నాగరాజు, భాష పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు జూన్ 15(జనం సాక్షి)**

పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 168 దుకాణాల సముదాయం పనులను వేగవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మార్కెటింగ్ శాఖ అధికారులతో కలిసి మార్కెట్ యార్డులో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రైతులు, వ్యాపారులు మార్కెట్ యార్డులో క్రయయవిక్రయాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎందుకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో 168 దుకాణాల సముదాయం నిర్మిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ మూలంగా నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడిందని, త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూరగాయలు, ఉల్లితో పాటు మేకలు, గొర్రెల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎడి మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా దోపిడీని అరికట్టాలి



- **ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి**
- **డిఆర్వోకు సిపిఎం ప్రతినిధి బృందం వినతి**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 15(జనం సాక్షి)**

నూతన విద్యా సంవత్సరం మొదలుకాక ముందే ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్య వ్యాపారాన్ని ప్రారంభించేశాయని, కొన్ని కార్పొరేట్ పాఠశాలల్లో ఎల్కేజీలో పిల్లలను అడ్మిషన్ చేయాలంటే రూ. లక్ష వరకు చెల్లించాల్సినా పరిస్థితి ఏర్పడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. శనివారం సంగారెడ్డి డిఆర్ఓకి సిపిఎం ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ..ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నాయన్నారు. మెరుగైన ఉచిత విద్య, వైద్యం ప్రతి కుటుంబానికి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. అనేక మంది పేద కుటుంబాల తల్లి తండ్రులు తమ పిల్లల విద్య కోసం తాహతుకు మించి ఖర్చు చేస్తూ అప్పులు పాలవుతున్నారన్నారు. ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవలన్నారు. ఇదో వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో అద్భుతంగా పనిచేసేలా ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం కార్పోరేట్ విద్యా సంస్థలలో ప్రోత్సహించే విధంగా చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్ లో పేదలకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుక్స్ స్టేషనరీ యూనిఫామ్ షూలు అమ్ముతూ వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేవు, బాలికలకు టాయిలెట్లు లేవు, ఉన్నా నీటి వసతి లేదు, వాటిని రోజు శుభ్రం చేసేవారు సరిపడ లేరన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతి పాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, నాయకులు అశోక్, కృష్ణ, రమేష్, రాములు తది తరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచాలి

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి**



**కొండాపూర్ జూన్ 15: (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానంలో భాగంగా కులాల వారీగా జనాభా లెక్కలు తీసి పంచాయతీరాజ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 42 శాతంకు పెంచాలని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి సిరిగిరి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కోరారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనాభా లెక్కల అనంతరం సర్పంచ్, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు 22 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.



## మక్తల్ వాసికి 'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్'

**మక్తల్ జూన్ 15 (జనం సాక్షి)**

ప్రతి వ్యక్తిలోని దైవత్మాన్ని మేలు కోలుపుటకు, పుట్టపర్తి సాయిబాబా చూపిన మార్గంలో పయనిస్తూ, ఆధ్యాత్మిక తత్వమును భోధిస్తూ, ప్రతి మనిషిలోను చైతన్యం కల్గిస్తు, ఏన్నోన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు, ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపుతూ సమసమాజ నిర్మాణంలో తనవంతు పాత్ర పోషిస్తున్న నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త "డా. లక్ష్మీనారాయణ (సాయిరాం) సేవలకు గుర్తుగా ప్రఖ్యాత ఉత్తర భారతదేశ స్వచ్ఛంద సంస్థ మై ఇండియా – మై ఫ్రైడ్ వారు హైదరాబాద్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును మరియు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత "డాక్టర్ సి.లక్ష్మీ నారాయణ (సాయిరాం) మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులతో నా శాయాశక్తుల ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నానని, ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించానని, ఆ భగవంతుని ఆశీర్వాదంతో ప్రతిభగల ఎందరో విద్యార్థులకు పై చదువులకు కావలసిన చేయూతను అందించానని, ప్రతి వేసవిలో భగవాన్ సత్యసాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, సేవా కార్యక్రమాలు చేశానని ఇలాంటి కార్యక్రమాలన్నీ నాకు ఎంతో శక్తిని, ఉత్సాహాన్ని, ఆనందాన్ని, కలిగిస్తాయని భగవాన్ సత్యసాయి ఆశీస్సులు ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. మక్తల్ పట్టణం నుండి అవార్డు అందుకున్న డాక్టర్ సి లక్ష్మీనారాయణని బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.





# నాన్న.. సూపర్ హీరో

నాన్న... ప్రతి ఒక్కరికి ఒక సూపర్ హీరోనాన్న... ప్రతి ఒక్కరికి ఒక సూపర్ హీరో.. పిల్లలు తమ జీవితంలో ఎవరినైనా అనుసరిస్తారు,అనుకరిస్తారు,ఆదర్శంగా తీసుకుంటారు అంటే అది నాన్ననే .. ఎవరూ తెలియని ఈ లోకంలో ఒక ముద్దు యువరాజుగానో, యువరాణి గానో మనల్ని పరిచయం చేసి, మన తప్పటడుగులను , తప్పటడుగులను దిద్ది , మనల్ని పోషించి, చదివించి సమాజానికి మనల్ని ఉన్నతంగా పరిచయం చేసే నాన్నే మన సూపర్ హీరో. అలాంటి నాన్నలందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు .ఇక ఫాదర్స్ డే విషయానికి వస్తే అమెరికాకు చెందినసోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ తండ్రి గొప్పతనాన్ని తెలియజేయడానికి, నాన్నకు గౌరవార్థం గా ఒకరోజు ఉండాలని మొదలు పెట్టిన ప్రచారం కార్యరూపం దాల్చి ఫాదర్స్ డే గా మారింది. ఇక ఆమె ఆలోచనలకు ప్రతిరూపంగా 1910 వ సంవత్సరంలో మొదటి సారిగా ఫాదర్స్ డే జరుపుకున్నారు. ఇక అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం ఫాదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.ఫాదర్స్ డే... ప్రతి సంవత్సరం జూన్ నెలలోని మూడవ ఆదివారం నాడు ప్రపంచ వ్యాప్తంగా 52 దేశాలలో తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.అమ్మ కోసం మదర్స్ డే లాగా, నాన్న కోసం కూడా ఒక రోజు కావాలని ఫాదర్స్ డే ని నిర్వహిస్తున్నారు. అయితే మనదేశంలో ఫాదర్స్ డే ను జరుపుకోవడం అంత అవసరమా అంటే ప్రస్తుత కాలంలో తమ పిల్లల జీవితం కోసం, భవిష్యత్తు కోసం ఎంతో త్యాగం చేస్తున్న తండ్రులను చాలామంది నిర్లక్ష్యంగా చూస్తున్నారు. తండ్రి గొప్పతనాన్ని చాలామంది గుర్తించడం లేదు.ఇక చాలామంది వృద్ధాప్యంలోకి వచ్చిన తండ్రులను నిర్దాక్షిణ్యంగా అనాధాశ్రమాలకు చేరుస్తున్నారు. ఇలాంటి సమయంలో ఫాదర్స్ డే జరుపుకోవడం, నాన్న గొప్పతనాన్ని గుర్తుచేసుకోవడం, ఆయన వల్లే మనం ఈరోజు గొప్పగా బ్రతుకుతున్నాము అనే విషయాన్ని గుర్తించడం అవసరమేమో అనే భావన కలుగుతుంది. కుటుంబ బాధ్యతను, బిడ్డల ఉన్నతిని కాంక్షించి నిత్యం శ్రమించే శ్రమజీవి నాన్న. పిల్లలు అడిగితే, తనకు కష్టసాధ్యమైనప్పటికీ తెచ్చి ఇచ్చే నాన్న గొప్పతనం ఇంత అని చెప్పడానికి సాధ్యం కాదు.పిల్లల కళ్ళల్లో ఆనందం కోసం, వారి ముఖంలో చిరునవ్వు చూడడం కోసం నాన్న తన సర్వస్వాన్నీ త్యాగం చేస్తాడు. పిల్లల ఉన్నతి కోసం వెట్టిచాకిరీ చేస్తాడు. బాధ్యతగా చివరివరకూ బిడ్డల కోసం అండగా నిలిచే గొప్ప వ్యక్తిత్వం నాన్నది. అలాంటి నాన్న త్యాగ జీవి. తనకంటే తనవారి క్షేమాన్ని కాంక్షించి అనుక్షణం పనిచేసే కష్టజీవి. అందుకే ప్రతి ఇంట్లో పిల్లలు సూపర్ హీరో నాన్నే. ఈ రోజు ప్రతి ఒక్కరూ తాము సాధించిన ఘనత గురించి చెప్పుకుంటూ, సమాజంలో ఉన్నతంగా బ్రతుకుతున్నారు అంటే అందుకు మూలం నాన్న ఇచ్చిన స్ఫూర్తి.గుర్తించాల్సింది తండ్రి గొప్పతనం చెప్పడం మాత్రమే కాదు,తన కోసం ఎన్నో కష్టాలు పడి పెంచి పెద్ద చేసిన తండ్రి పట్ల కాసింత ప్రేమాభిమానాలను చూపించడం. అందరూ తమ జీవితంలో గొప్పగా ఎదగడానికి కారణమైన, చిన్నప్పటి నుండి మన కోసం కష్ట పడిన తండ్రిని గౌరవిస్తే, వారిని ప్రేమిస్తే, వారి త్యాగాలను గుర్తిస్తే, వృద్ధాప్య దశలో వారికి చేదోడుగా నిలిస్తే ఆ తండ్రికి కావాల్సింది ఇంకేముంది.తండ్రిని గౌరవించడం, ప్రేమించడం తప్ప ఫాదర్స్ డే సందర్భంగా మన నాన్న కు ప్రత్యేకంగా ఇవ్వాల్సిందేముంది. ప్రపంచానికి చెప్పాల్సిందేముంది. నాన్నను గౌరవించటానికి ఫాదర్స్ డే అవసరం లేదు . నాన్న గొప్పతనం చెప్పటానికి ఇది ఒక సందర్భం మాత్రమే .. నాన్నను ప్రేమించటానికి ఒక్కరోజు మాత్రమే చాలదు, ప్రతిరోజు మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మనం కృతజ్ఞులమై ఉండాలి. మనం ఎంతో ప్రేమానురాగాలతో పెంచిన వారిపట్ల మనం చూపించాల్సింది కూడా ప్రేమే కదా . జన్మనిచ్చిన అమ్మను , నీడగా నిలిచి రక్షించిన నాన్నను ఆదరించి మీరు నడిచే మార్గమే రేపు మీ పిల్లలకు ఆదర్శం .. ఇంకేం నాన్నను సూపర్ హీరోగా చూసి మీరు కూడా మీ పిల్లలకు సూపర్ హీరోలవ్వండి . ఇక అందరూ అలాగే ఉంటే అప్పుడు ప్రతి రోజూ హ్యాపీ ఫాదర్స్ డేనే !!నన్ను తన భుజాలపై మోస్తూ మొదటిసారి ఈ లోకాన్ని నాకు పరిచయం చేసింది నాన్నే.. ఫాదర్స్ డే శుభాకాంక్షలు నాన్న.నాన్న ఓర్పుకు మారుపేరు, మార్పుకు మార్గదర్శి. నీతికి నిదర్శనం.. హ్యాపీ ఫాదర్స్ డేనాన్నా, మీరే నా సూపర్ హీరో. ఐ లవ్యూ డాడీ.. హ్యాపీ ఫాదర్స్ డేనాన్న ఇంటిపేరునే కాదు, సమాజంలో మంచి పేరునూ ఇస్తాడు.. హ్యాపీ ఫాదర్స్ డే నాన్నా. నాన్న చూపిన బాటలో విజయం ఉంటుందో లేదో తెలియదు కానీ.. అపజయం మాత్రం ఉండదు. నాన్నా.. నా మొట్టమొదటి గురువు, నా బెస్ట్ ఫ్రెండ్ మీరే.. హ్యాపీ ఫాదర్స్ డే.గెలిచినప్పుడు 10 మందికి చెప్పి, ఓడిపోయినప్పుడు భుజం తట్టి దగ్గరగా తీసుకొని గెలుస్తావులే అని చెప్పే వ్యక్తి నాన్న.భగవంతుని నుంచి పొందే అత్యుత్తమ బహుమతి పేరు నాన్న.. ఫాదర్స్ డే శుభాకాంక్షలుపిల్లల కళ్లలో సంబరాన్ని చూసి మురిసిపోయే కర్మయోగి అతడు. కన్నబిడ్డలనే జీవితంగా బతికే నాన్నకు మనం ఏమిచ్చిన ఆ రుణం తీరదు. నాన్న అంటే ఒక నమ్మకం,నేను ఉన్నాను అన్న భరోసా ప్రతి నిత్యం మన వెన్నంటే ఉంటుంది,ఏ స్వార్థమూ లేని నిజమైన ప్రేమను అందించేది ప్రపంచంలో తల్లి తర్వాత స్థానం తండ్రిది,అలాంటి తండ్రి ప్రేమకు వెలకట్టగలమా.సంవత్సరంలో వచ్చే ఒక్కరోజు నీ ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ చేసుకోవడం కాదు మన శ్వాస ఉన్నంత వరకు కూడా ప్రతి రోజూ ప్రతి నిమిషం ప్రతి క్షణం తన తండ్రి తపన, నాన్నకు ప్రేమతోనీవు కొవ్వొత్తిలా కరిగే మా జీవితాలలో వెలుగు నింపడానికినీ జీవితం మొత్తం మాకై శ్రమిస్తూ మా విజయానికి వెన్నంటే నడుస్తున్న ఓ నాన్న నీకు వందనం.మా నాన్న కు ప్రేమతోహ్యాపీ ఫాదర్స్ డే



– వెంకటేశ్వర ప్రసాద్
.. మీ కూతురు వీరవెల్లి శ్రీలత నేరేడుచర్ల

# బాధ్యత బరువు మోసేది నాన్న..



ఫాదర్స్ డే అనేది తండ్రిని గౌరవించే రోజు అంటే మిగిలిన రోజులలో గౌరవించకూడదు అని కాదు, ఇది నేటి సమాజంలో తండ్రుల ప్రభావాన్ని జరుపుకునే వేడుకగానే చూడాలి. ఇది సాధారణంగా జూన్ మూడవ ఆదివారం నాడు జరుపుకుంటారు. ఫాదర్స్ డేని వాషింగ్టన్‌లోని స్పోకేన్‌లో సోనోరా స్మార్ట్ డాడ్ అనే ఆమె మొట్టమొదటిగా దీనిని స్టార్ట్ చేసింది అని చెప్పవచ్చును. మదర్స్ డే విజయంతో స్ఫూర్తి పొంది, ఆరుగురు పిల్లలను సింగిల్ పేరెంట్‌గా పెంచిన అంతర్యుద్ధ అనుభవజ్ఞుడైన తన తండ్రిని గౌరవించాలని ఆమె కోరుకుంది. మొదటి ఫాదర్స్ డేని జూన్ 19, 1910 న జరుపుకున్నారు. అమెరికా మరియు పశ్చిమ దేశాల సంస్కృతి, ఆచారాల ప్రకారం తన తండ్రికి టైలు, గాడ్జెట్‌లు, క్రీడా పరికరాలు,గ్రీటింగ్ కార్డులు బహుమతులుగా ఇచ్చి ప్రత్యేక భోజనం తయారుచేసి స్వయంగా వడ్డిస్తారు. అంతేకాకుండా ఆరోజు ఫిషింగ్, హైకింగ్, గోల్ఫ్, సినిమా చూడటం వంటివి చేయటం ద్వారా తండ్రిని ఆనందపరిచే కార్యక్రమాలు చేసి తమ సంతోషాన్ని వెలిబుచ్చుతారు.ఈ ఫాథర్స్ డే అనేది మన జీవితంలో కీలకమైన పాత్రలు పోషిస్తున్న తల్లి తండ్రులను గౌరవించుకోవటానికి ఒక ముఖ్యమైన సందర్భం. వారి యొక్క ప్రేమ, త్యాగాలకు మన వైపునుండి కృతజ్ఞత చూపించడానికి ఇది ఒక అవకాశం. భారతదేశంలో కూడా ఈమధ్య ఫాదర్స్ డే ని బాగానే సెలెబ్రేట్ చేస్తున్నారు. ఇది ఇక్కడ లోతుగా పాతుకుపోయిన సాంప్రదాయిక ప్రాముఖ్యతను కలిగి ఉండకపోయినా, తండ్రుల పట్ల ప్రేమ, కృతజ్ఞత మరియు గుర్తింపును ప్రకటించటానికి ఇది ఒక ముఖ్యమైన రోజుగా మారింది.నా విషయానికి వచ్చేసరికి..... నా చిన్నతనంలో మా తండ్రి మా కుటుంబాన్ని పోషించడానికి అవిశ్రాంతంగా పనిచేశాడు, మా అవసరాలను తన అవసరాల కంటే ఎక్కువగా తీర్చాడు. కుటుంబం పట్ల అతని అంకితభావం, కృషి వలన మాకు ఒక సౌకర్యవంతమైన జీవితాన్ని ఏర్పాటుచేయటాన్ని నేను మర్చిపోలేను. మా మామగారు కూడా నాకు తండ్రి తో సమానం, మా వారు తన తండ్రి గురుంచి ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటూ వుంటారు. తనకు తన తల్లితండ్రులు అంటే ఎంత ప్రేమ ఉందొ తరుచు అతని మాటల ద్వారా వ్యక్తపరచటం సంతోషాన్నిస్తుంది. తాను అమెరికాలో వుద్యోగం చేస్తున్నన్నాళ్లు ప్రతి రోజు తల్లి తండ్రులతో మాట్లాడటం, ఆరోగ్యం గురుంచి కేర్ చేయటం చేస్తూ వుండి తల్లి ఆకస్మిక మరణంతో తండ్రిని చూసుకోవటం కోసం అమెరికాలో వున్న పెద్ద ఉద్యోగాన్ని సైతం వదిలేసి స్వగ్రామానికి వచ్చి తండ్రి బాగోగులు చూసుకోవటం ద్వారా తండ్రి ఋణం కొంతైనా తీర్చుకొన్న మహానుభావుడు నా భర్త కావటం నా అదృష్టం. ప్రస్తుతం ముగ్గురు పిల్లల తండ్రి గా వున్న నా భర్త, పిల్లల పెంపకం లో కూడా ఉత్తమ తండ్రిగా వుంటూ నాకు నా పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న నా భర్తకి హ్యాపీ ఫాథర్స్ డే!! అలాగే ప్రపంచం లోని అందరి తండ్రులకు హ్యాపీ ఫాథర్స్ డే!!.

– ఇట్లు ఇమ్మడి సంధ్య సతీష్ కోదాడ

# ఉద్యోగం అంటూ ఉదయాన్నే లేచివెళ్లే 'నాన్న'..



ఇంటిపట్టున ఉండలేడు.. కంటి నిండా నిద్రపోలేడు. ఇంటి బాధ్యతలను ఒంటి స్తంభంలా మోస్తూ తన సంపాదనంతా కుటుంబానికే వెచ్చిస్తాడు. పిల్లల భవిష్యత్తు నిరంతరం తాపత్రయ పడతాడు. అటువంటి నాన్నకు కూడా అమ్మతో సమానమైన గుర్తింపు ఉండాలనే తలంపుతో 1910 జూన్‌లో మూడో ఆదివారం తొలిసారిగా ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్స్ డే ఎలా వచ్చిందో తెలుసుకుందాం..!ఒక అమ్మాయికి వచ్చిన ఆలోచనతోనే 'ఫాదర్స్ డే'పిల్లల్ని కనిపెంచి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులిద్దరికీ సమాన పాత్ర ఉన్నప్పటికీ తల్లికి లభించిన గుర్తింపు తండ్రికి లభించడం లేదని భావించి.. తండ్రి పాత్రకు తగిన గుర్తింపుకోసం ఒక కూతురు పడిన తపన నుంచి పుట్టిందే ఈ ఫాదర్స్ డే (తండ్రుల దినోత్సవం). దీన్ని ప్రత్యేకంగా జరుపుకోవాలన్న అవసరాన్ని తొలిసారిగా గుర్తించి.. ఆ దిశగా ప్రయత్నాలు చేసింది వాషింగ్టన్‌కు చెందిన 'సొనారా'. ఈ విషయంలో ఆమె ఎంతగానో పోరాడి ఫాదర్స్ డే ఏర్పాటయ్యేలా చేసింది. ఈ ఉత్సవాలను మొదలుపెట్టింది అమెరికా అయినప్పటికీ కాలక్రమేణా అన్ని దేశాలకు పాకింది. హెన్నీ జాక్సన్ స్మార్ట్, విలియమ్ స్మార్ట్ దంపతులు వాషింగ్టన్‌లోని 'స్పొకనే' అనే గ్రామంలో నివాసముండేవారు. వారికి ఆరుగురు సంతానం. అందులో చివరి సంతానం సొనారా. సొనారాకి 6 నెలల వయసున్నప్పుడే తల్లి మరణించింది. అందరికన్నా పెద్ద కూతురు వయసు 12 ఏళ్లు. ఇదీ అప్పటి (1895) పరిస్థితి. అప్పుడు కూడా పురుషుడుగా విలియమ్‌కు మరో భార్యను తెచ్చుకునే హక్కు, అవకాశం సమాజంలో ఉన్నాయి. కానీ తన సుఖం కన్నా తండ్రిగా త న పాత్రకు న్యాయం చేయడానికే ఆయన మక్కువ చూపారు. వ్యవసాయం చేస్తూ తన బిడ్డలకు తల్లి లేని లోటు తెలియకుండా పెంచారు. ముఖ్యంగా చిన్నదైన ఆరు నెలల సొనారాకు ఆయనే తల్లి, తండ్రి. ఆరు నెలల పసిపాపకు పాలు పట్టడం, స్నానం చేయించడం, జోలపాడి నిద్రపుచ్చడం.. ఇలా అన్నీ విలియం చేశారు. తల్లి ఉంటుందని కూడా ఆ చిన్న వయసులో సొనారాకి తెలియదు. ఆమెకు తెలిసింది కంటికి రెప్పలా చూసుకునే తండ్రి మాత్రమే.ఇదంతా చూస్తూ పెరిగిన సొనారాకి 27 ఏళ్ల వయసులో ఒక ఆలోచన వచ్చింది. తండ్రులందరిలో తన తండ్రే అత్యుత్తముడని భావించి ఆయన పుట్టిన రోజునే తండ్రులందని జన్మదినంగా జరపాలని ఆమె భావించింది. అయితే తన తండ్రి జన్మించింది జూన్‌లో అని తెలుసుగానీ, ఏ రోజునో సొనారాకి తెలియదు. దీంతో తన తండ్రి జన్మించిన జూన్‌లో ఏదో ఒక రోజు ఈ వేడుకలను జరపాలని భావించింది. అనుకున్నట్టు ఆ నెలలో ఒక రోజు ఆ ఊరిలో వారందరినీ ఆహ్వానించింది. ఇది కేవలం తన తండ్రి పుట్టినరోజు కాదనీ.. తండ్రులు పోషించే పాత్రను మొత్తం సమాజానికి, ఇతర పిల్లలకు తెలియ చేప్పే రోజని అందుకే ఈ రోజును ఫాదర్స్ డేగా జరుపుకొందామని సొనారా ప్రకటించింది. ఆ ఆలోచన గ్రామస్తులకు కూడా నచ్చడంతో అప్పటి నుంచి వారు ఆ గ్రామంలో ఈ వేడుకలు జరుపుకోవడం ప్రారంభించారు. తర్వాత ఇది పక్క గ్రామాలకు కూడా పాకింది.తల్లుల కోసం ఒక రోజు కేటాయించినప్పుడు.. తండ్రుల కోసం ఎందుకు కేటాయించకూడదని ఆమె తన పోరాటాన్ని ప్రారంభించారు. ఈ పోరాట ఫలితంగా 1910 జూన్ 19న ప్రపంచంలోనే తొలిసారిగా అమెరికాలో ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. నిజానికి ఆమె జూన్ 5న ఈ వేడుకలను నిర్వహించాలని అనుకున్నా.. అనుకోని కారణాల వల్ల ఆలస్యం అవడంతో చివరికి జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా నిశ్చయించారు. 1916లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ దీన్ని అధికారికంగా ఆమోదించారు. 1966లో జూన్ మూడో ఆదివారం ఫాదర్స్ డే జరుపుకోవాలంటూ దీనికి సంబంధించిన తీర్మానంపై అధ్యక్షుడు 'లిండన్ జాన్సన్' సంతకాలు చేశారు. తర్వాత దీన్ని నిర్వహించేందుకు శాశ్వత జాతీయ ప్రతిపత్తిని రిచర్డ్ నిక్సన్ కల్పించారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ ఫాదర్స్ డే ప్రసిద్ధి చెందింది.ఇది ఫాదర్స్ డే యొక్క చరిత్ర, కాగా నా విషయానికి వస్తే మా నాన్న నా లైఫ్ లో సూపర్ హీరో , మమ్మల్ని మా నాన్న గారు చాలా కేరింగ్ మరియు ప్రేమతో పెంచారు మా నాన్న గారి మమ్మల్ని చూసుకునేట్టు మారేవారు చూసుకోలేరు అంటే ఆఖరికి దేవుడు వచ్చి పెంచిన లోటు ఏమైన చేస్తాడు ఏమో కాని మా నాన్న మాత్రం ఎ లోటు లేకుండ మమ్మల్ని పెంచారు. అసలు పిల్లలకి అంత ప్రేమ అలా ఇవగలుగుతారు తల్లితండ్రులు , నిజమా గా మనం తల్లిదండ్రులు ఇతే కానీ అది మనకి అర్థం కాదు అనుకుంటా కదా! మా నాన్న గారి గురించి ఎంత చెప్పిన తక్కువ అంతా చేసారు మా నాన్న గారు మా కోసం మా నాన్న గారి రుణం మేము ఈ జన్మ కి కాదు కదా మరి 100 జన్మలు ఎత్తినా తీర్చలేము . ఎన్ని జన్మలు ఉన్నా ప్రతి జన్మలో మా నాన్న ఎ నాకు నాన్న గా కావాలి అని ఆ దేవుడు ని కోరుకుంటాను.భరణి గారు ఒక కవితలో చెపిమట్టు నాన్న మన కోసం ఎంత చేసిన దానికి అంత గుర్తింపు రాధూ , అమ్మ మనల్ని 9 నెలలు మోస్తే నాన్న తన జీవితాంతం మనల్ని మన బాధ్యత ని మోస్తాడు అలాంటి గొప్ప మనసు, భధ్యత నాన్నకి మాత్రమే సొంతం , అలాంటి నాన్నలు అందరికి మీ ప్రేమకు మా పాదాభివందనాలు ఇట్లు, నాన్న ప్రేమకు దాసి,

– దుర్గ సోము




# వెల్‌కమ్ టు పారమిత

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా పునఃప్రారంభ స్వాగతసభ

**కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా నూతన విద్యా సంవత్సర పునఃప్రారంభ సమావేశాన్ని పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడినీది. పాఠశాల పునఃప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులను స్వాగతించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు మాట్లాడుతూ... విద్య యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కొత్త విద్యాసంవత్సరంలో విధ్యార్థిని, విధ్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను విద్యార్థులకు వివరిస్తూ నూతన విద్యాసంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఆటలు, పాటలు, నృత్యాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపి, రాబోయే విద్యా సంవత్సరానికి శుభారంభం పలికింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డీహెచ్‌పీఎస్ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు..

## కరపత్రం విడుదల చేసిన నాయకులు




**గోదావరిఖని, జూన్ 15, (జనంసాక్షి) :** తరతరాలుగా అణిచివేత..అంటరానితనం, వివక్షత, దోపిడీ, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భవించింది దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, రామగుండం నగర కార్యదర్శి ఎర్రాల రాజయ్య అన్నారు.శనివారం భాస్కర్‌రావ్‌భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి నగర సమితి ఆధ్వర్యంలో జూన్ 18, 19, 20న జరిగే రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కరపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా అంటరా నితనం అనే అవమానసీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి, అణచివేతలను ఎదిరించి, సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యవంతం చేయటానికి ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్నాయన్నారు.500 మంది ప్రతినిధులతో జూన్ 18,19,20 తేదీలలో లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) తెలంగాణ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరగనున్నాయన్నారు.కార్యక్రమంలో శనిగరపు తిరుమల, రాజయ్య, కుమారస్వామి, కనకయ్య, లక్ష్మణ్, నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండిని కలిసిన నాయకులు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 15 (జనం సాక్షి) :** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షులు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు పూల బొకే ఇచ్చి, శాలువాతో సన్మానం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత అత్యున్నత భాద్యతాయుతమైన శాఖ ను కేటాయించడం పై కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల అధ్యక్షులు సంజయ్ తో పేర్కొన్నారు. ఇలాంటి గౌరవాన్ని కల్పించిన పార్టీ జాతీయ నాయకత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంజయ్ ను కలిసిన వారిలో సైదాపూర్, తిమ్మాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ పట్టణం, మానకొండూర్, చిగురుమామిడి, కమలాపూర్ మండలాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, జీడీ మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, గంగిశెట్టి రాజు, రాపాక ప్రవీణ్, పైడిపల్లి శ్రీనివాస్, కట్కూరి అశోక్ రెడ్డి లతో పాటుగా ఎగ్గెటి హరీష్, కోట శ్రవణ్ రెడ్డి, మల్లారెడ్డి, అక్కతి వాసు ఉన్నారు.

## నులిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ముస్తాబాద్ (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల వైద్యాధికారి బత్తుల గీతాంజలి నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా పనిచేయాలని అన్నారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో నులి పురుగుల నివారణ పై సంబధిత ఉద్యోగులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నుంచి ఈనెల 20 వ తేదీ న ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వలంటీర్‌లు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నులి పురుగుల ని వారణ మాత్రలు వేస్తారని అన్నారు. గర్భిణులు, పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారికి తప్ప 2సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ మాత్ర లను పంపిణీ చేస్తామన్నారు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునన్నారు. నులిపురు గుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవరు నిర ?లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వ యంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలన్నారు. ఎంపీడీఓ రాజేందర్.ఎం పీవో శ్రీనివాస్ హెచ్ ఈ ఓ యాదగిరి, హెల్త్ సూపర్ వైజర్ ప్రసాద్,ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



మంథని, (జనంసాక్షి) : మంథని నియోజకవర్గ అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 700 కోట్ల రూపాయలతో కోకా కోలా కంపెనీ తో ఒప్పందం చేసుకొని మంథని ప్రాంత నిరుద్యోగ యువతకు, ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా పెద్ద సంఖ్యలో ఉపాధి కలిపిస్తున్న ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఈ ప్రాంత ప్రజలు రుణ పడి ఉంటారని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలోని కమాన్ పూర్ బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆద్వర్యంలో ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలిక కుటుంబానికి సత్వరమే న్యాయం చేకూరుస్తాం

**బాలికపై అత్యాచారం, హత్య మానవీయ చర్య**



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో 6 ఏళ్ల బాలికపై అత్యాచారం, హత్య అనాగరిక, అమానవీయ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా తెలిపారు. ఈగ్భ్రాంతికరమైన సంఘటన తనను కలిచి వేసిందని అన్నారు. పోలీసులు సత్వరమే చర్యలు తీసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారన్నారు. బాలిక కుటుంబానికి సత్వర న్యాయం జరిగేలా కేసును త్వరితగతిన విచారించాలని కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
16 జూన్ 2024
తెలంగాణ

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

**విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ.22 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు**

**మెరుగైన విద్యా బోధన అందించాలి**

**నియోజకవర్గంలో కొత్త రోడ్ల నిర్మాణం,**

**పాత రోడ్ల మరమ్మతులకు నిధుల మంజూరు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యానందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నూతనకల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఆచార్య జయ శంకర్ సర్ బడిబాట కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యానందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ.22 వేల కోట్లు కేటాయించిందన్నారు.పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6 వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని అన్నారు. దశల వారిగా రూ.600 కోట్లతో అన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.రాష్ట్రంలో అభయ హస్తంలో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికీ అందిస్తామని, అలాగే రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చెల్లిస్తామని స్పష్టం చేశారు.పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించి పిల్లలకు బంగారు భవిష్యత్ కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గాల వారీగా పేదలైన అర్హులకు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో పాత రోడ్లకు రూ.75 కోట్లతో మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రెండు సంవత్సరాల్లో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లిఫ్టులు చేపట్టి వ్యవసాయ రంగానికి సాగునీరు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. నూతనకల్ పాఠశాలకు 10 కంప్యూటర్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు అందించనున్నట్లు తెలిపారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు ఇష్టంగా చదివే విధంగా నాణ్యమైన విద్యానందించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 536 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 336 గుర్తించిన పనులను పూర్తి చేయడం జరిగిందని, అలాగే మిగిలిన పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.ప్రభుత్వ లక్ష్య దిశగా పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించామని అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు.ముందుగా విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, డిఆర్డిఏ పిడి మధుసూదన రాజు, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భాస్కర్ రావు, డిడబ్ల్యుఓ వెంకటరమణ, ఎంపీపీ కళావతి, జడ్పీటీసీ కె.దామోదర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తేవడమే ప్రభుత్వ లక్ష్యం..

- విద్యా వ్యవస్థ బలోపేతానికి 22 వేల కోట్ల బడ్జెట్ ..
- నియోజకవర్గంలో కొత్త రోడ్లు, పాత రోడ్లకు మరమ్మతులకు నిధులు మంజూరు..
- రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫి శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

**తుంగతుర్తి జూన్ 15 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు గుణాత్మక విద్య నందించి విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమిటి రెడ్డి వెంకట రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని జెడ్పి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఆచార్య జయ శంకర్ సర్ బడిబాట కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా దుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు లు తెచ్చిందని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యానందించ నున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ. 22 వేల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6 వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని అన్నారు. దశల వారిగా రూ. 600 కోట్లతో అన్ని పాఠశాలను మోడల్స్కూల్స్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్రంలో అభయ హస్తం లో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికీ అందిస్తామని అలాగే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చెల్లిస్తామని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించి పిల్లలకు బంగారు భవిష్యత్ కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజక వర్గాల వారీగా పేదలైన అర్హులకు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో పాత రోడ్లకు రూ. 75 కోట్లతో మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రెండు సంవత్సరాల్లో కొత్త రోడ్ల నిర్మాణం చెప్పట్ట నున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిదంగా ఈ ప్రాంతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లిఫ్టులు చేపట్టి వ్యవసాయ రంగానికి సాగునీరు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. నూతనకల్ పాఠశాలకు 10 కంప్యూటర్లు అదేవిదంగా మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అలాగే విద్యకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులకు ఇష్టతతో చదివేవిదంగా నాణ్యమైన విద్యానందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 536 అమ్మ ఆదర్శ పాఠశాలలో 336 గుర్తించిన పనులను పూర్తి చేయడం జరిగిందని అలాగే మిగిలిన పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని అలాగే ప్రభుత్వ లక్ష్య దిశగా పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించామని అన్నారు. ఈ మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఈ సందర్భంగా అందచేశారు. ముందుగా విద్యార్థులు చేసిన నృత్యాలను ఎం.పి., జిల్లా కలెక్టర్ తో కలసి తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, పి.డి. మధుసూదన రాజు, డి.ఈ. ఓ అశోక్, డి.పి.ఓ సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ భాస్కర్ రావు, dwo వెంకట రమణ, ఎంపీపీ కళావతి, జడ్పీటీసీ కె. దామోదర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ గోదారి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**సినిమ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి**



**మర్రిగూడ, జూన్ 15, జనంసాక్షి:** ప్రణయ గోదారి సినిమ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర సినీ %డ% ఆటో గ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైదారాబాద్ లోని ఆయన నివాసంలో పోస్టర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు , ఈ పోస్టర్ ఆవిష్కరణలో నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ చిన్న సినిమాలకు ప్రజలల్లో మంచి ఆదరణ లభిస్తుందని మా ప్రోత్సాహం కూడా ఉంటుందని తెలిపారు భవిష్యత్తులో ఇంకా చాలా సినిమాలు తీయాలని అన్నార.. మర్రిగూడ మండలం వెంకేపల్లి గ్రామానికి చెందిన ప్రణయ గోదారి సినిమ నిర్మాత పారమల్ల లింగయ్య ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,మరియు జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకేపల్లీ మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, పందుల పాండు గౌడ్, సినిమ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారులదే పెత్తనం..

**నానాటికీ దిగజారిపోతున్న దేశ ఆర్థిక స్థితిగతులు..**

**ప్రభుత్వ రంగ సంస్థలు పతనం : ప్రొ.యుగల్ రాయలు..**






**కొత్తగూడెం, జూన్ 15 (జనంసాక్షి)** పాల్వంచ ప్రజలచేత ఎన్నోకబడిన పాలకులు దేశాన్ని నవ్వులపాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లో పెట్టుబడి దారులు పెరిగిపోయి పెత్తనం మొదలు పెట్టారని ప్రొ.యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి ప్రిన్సిపల్గా వ్యవహరించగా, జరుగుతున్న సిపిఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం అనే అంశంపై మాట్లాడారు. దేశంలో వ్యవస్థ గాడితప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని చెప్పారు. సంపద కొందరి చేతుల్లోనే ఉందని, దాని ఫలాలు వారికి మాత్రమే దక్కుతున్నాయని చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారు సైతం కొద్దిపాటి జీతాల కోసం కొలువులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. దేశభవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని, అలాంటి యువత బ్రతుకులు గాల్లో దీపాలుగా మారిపోయాయని చెప్పారు. పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయని, ప్రపంచ ఆర్థిక సూచిలో భారతదేశం అడుగుభాగానికి చేరుతోందని చెప్పారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించాల్సిన పాలుకులు ప్రతీ అంశానికి రాజకీయాలను ముడిపెట్టడం బాధాకరమని, మత, కుల ఆధారంగా పాలుకులు పావులు కదుపుతున్నారని, బడుగులు, బలహీలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. పేదల నుండి ముక్కు పిండి వసూళ్లు చేస్తూ అయిన వారికి కోటాను కోట్ల రుణ మాఫీలు చేస్తున్నారని ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు. దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమన్యాయం.

**ప్రజా సమస్యలు ముందుకు తెస్తాం**

**-పరిష్కరించకుంటే ప్రశ్నించక మానం ఎసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

దేశం భవిష్యత్కు కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు ఒప్పుకుంటున్నారని, కమ్యూనిస్టులు దేశంలో బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషాలి అన్నారు. నరాటి ప్రసాద్ ప్రిన్సిపల్గా వ్యవహరించగా, మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జరుగుతున్న సిపిఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన మాట్లాడారు. మతం పేరిట రాజకీయాలు సరైనవి కావని దేశ ప్రజలు చెప్పకనే చెప్పారని, దేశంలో బిజెపికి 400 లకు పైగా సీట్లు వస్తాయని భావించినప్పటికీ చతికల పడ్డారని, మతాధరంగా చేసే రాజకీయాలు తాత్కాలికమే అని అన్నారు. దేశ ప్రజలకు అభివృద్ధి అవసరమని, మతం రాజకీయాలు అవసరం లేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనైనా కేంద్రప్రభుత్వ వైఖరిలో మార్పు తెచ్చుకుని సరైన పాలన సాగించాలన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదాన్ని పదేపదే చెప్పే మోడి ఆచరణలో మాత్రం సొంత ఎజెండాను పాటిస్తూ కార్పోరేట్లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు ప్రస్తుత డిజైన్ జిల్లాకు పెద్దగా ఒరిగిందేమీ లేదని, ఈ పాలకులైనా దాని డిజైన్ మార్చి పంట పొలాలకు గోదావరి జలాలు అందించాలన్నారు. గత పాలకుల వైఫల్యంతో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వాటిని ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామని, సమస్యలు పరిష్కరించకుంటే ప్రశ్నించక మానమన్నారు.ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎసి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భుక్యా ధ్రస్, డి సుధాకర్, పద్మానాభరాజు, గుగులోత్ రామచందర్, బంధం నాగయ్య, బొర్రా కేశవులు, జి. రామకృష్ణ, ఉయికే నారాయణ, ఎండి యూసఫ్, పి సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**పశువులను అక్రమ రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలి:జిల్లాఎస్పీ చందనా దీప్తి**



నల్గొండటౌన్, జూన్ 15(జనంసాక్షి) బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఈద్గా సందర్శించి భద్రతా ఏర్పాట్లును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, లేగదూడల అక్రమ రవాణాను చేయవద్దని, జంతు అక్రమ రవాణాను చెక్ పెట్టుటకు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏవరైనా పశు వులను అక్రమరవాణా చేస్తున్నట్టు సమాచారం తెలిస్తే సంబంధిత పోలీస్ అధికారులకు గాని డైయల్ 100 కి గాని సమాచారం అందించాలని, అలా కాకుండా వారిపై భౌతికంగా దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి బాలు నాయక్ విషెస్**

**దేవరకొండ జూన్ 15 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మంత్రి నివాసానికి వెళ్లిన బాలు నాయక్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మల్లు బట్టి విక్రమార్క సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని, ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

# పోలీస్ పహారా మధ్య నేషనల్ హైవే భూ సర్వే

- తెల్లవారుజామున సర్వే చేపట్టిన రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులు
- రైతులను వారి భూముల్లోకి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్న పోలీసులు
- పలువురు రైతులు అరెస్ట్ రఘునాధపాలెం స్టేషన్ కి తరలింపు
- అక్రమ సర్వేని వ్యతిరేకిస్తూ వైరా రహదారి పైన ఆందోళన చేసిన రైతులు
- వ్యవసాయ మంత్రి ఇలాకాలో రైతులను నిర్బంధిస్తారా? - సీపీఐ(ఎం)



**ఖమ్మం, జనంసాక్షి:** రఘునాథపాలెం మండల పరిధి వి.వెంకటాయపాలెం రెవెన్యూ పరిధిలో నాగపూర్ టు అమరావతి నేషనల్ హైవే ల కోసం శనివారం నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు పోలీస్ పహారా మధ్య భూసేకరణ నిర్వహించారు. తెల్లవారు జామున ఐదు గంటలకే పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో మోహరించారు. సంబంధిత అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి సర్వే చేపట్టారు. విషయం తెలుసుకున్న రైతులు కనీసం నోటీస్ ఇవ్వకుండా సర్వేలు చేపడుతున్నారని అధికారులను నిలదీశారు. రైతు లను అరెస్ట్ చేసి రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో తరలిం చారు. మరికొందరు రైతులు అక్రమ సర్వేను వ్యతిరేకంగా వైరా రహదారి వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులకు రైతు లకు మధ్య తోపులాట జరిగింది. ఆందోళన చేస్తున్న రైతు లను పోలీసులు చదరగొట్టారు. మా సమస్యలను వినండి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు సమయం ఇవ్వడం లేదని పలు తపాలుగా మా అభ్యంతరాలు తెలియజేస్తూ భూసేకరణ అధికారికి వినతలు కూడా అందజేశామని కనీసం రైతును పిలిచి సమావేశం కూడా ఏర్పాటు చేయ లేదని రైతులు మొరపెట్టుకున్నారు. చాలా విలువైన భూము లను ఆ భూమిని ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నామని రైతులు ఆవేదన చెందారు. అయిన ప్పటికీ రైతుల వినతులను పట్టించు కోకుండా సర్వేని నిర్వహించారు. అక్రమ నిర్బంధ భూ సర్వే ని రైతులు వేములపల్లి సుధీర్, నాగండ్ల శ్రీధర్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, నల్ల మోతు శ్రీను, కిషోర్, పుల్లయ్య, సత్యనారాయణ, నరసయ్య, మందనపు రవీందర్, వెంపటి బాబు, కుతుంబకా నగేష్, అనంతని మాధవ్, పుల్లయ్య , మచ్చ రమేష్ ,రాము ఎర్ర ప్రగడ వెంకట రాఘవ తదితరులు ఆందోళన చేపట్టారు.

**నిర్బంధ సర్వే సరికాదు..**

వ్యవసాయ మంత్రి ఇలాకాలో రైతులను నిర్బంధిస్తారా....?లి – లిసీపీఐ(ఎం)లి పోలీసులను అడ్డు పెట్టుకొని కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా రెవిన్యూ అధికారులు, నేషనల్ హైవే అధికారులు రైతులతో సంబంధం లేకుండా వాళ్ళ భూముల్లోకి వెళ్లి కొలతలు నిర్వహించడం సరైన పద్ధతి కాదని సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి విమర్శించారు భూసేకరణ సందర్భంగా జిల్లా పోలీసులు వ్యవహరించిన తీరు ఆశ్చర్యంగా ఉందన్నారు. తెల్లవారుజామున వందల మంది పోలీసులు వ్యవసాయ భూములపై పడి, రైతులను భయభ్రాంతుల గురి చేయటం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కులను జిల్లా పోలీసు యంత్రాలను కాల రాసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కూడా రఘు నాథపాలెం మండలంలో ఇదే పద్ధతిలో వ్యవహరించా రని వారు గుర్తు చేశారు. రైతుల పేరు చెప్పే అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను నిర్బంధించడం సిగ్గుచేటు అన్నారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి ప్రాతి నిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో రైతులను నిర్బంధించి స్టేషన్లో పెట్టి బలవంతపు సర్వే నిర్వహించడం దారుణం అన్నారు. దీనిపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పందించా లని, తక్షణమే జిల్లాలోని నాయకులపక్ష పార్టీలను రైతులను పిలిచి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# విపణి

## ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డ్‌లు కొనుగోలు చేయొచ్చు..?

కొందరు ఎప్పటికప్పుడు నంబర్లు మార్చేస్తుంటారు. పాత నంబర్ పక్కన పడేసి కొత్తది ఎంచుకుంటూ ఉంటారు. కనీసం వాటిని బ్లాక్ కూడా చేయరు. ఒకవేళ మీరూ ఈ కోవకు చెందినవారే అయితే ఇంకోసారి మీరు కొత్త సిమ్ కార్డు కోసం వెళితే మీ అభ్యర్థన తిరస్కరణకు గురికావొచ్చు. ఎందుకంటే సిమ్ కార్డుల జారీపై పరిమితి ఉంది కాబట్టి! ఇంతకీ ఎన్ని సిమ్ కార్డులు ఓ వ్యక్తి తీసుకోవచ్చు?



**తన పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నదీ ఎలా తెలుసుకోవాలి?**

ఫ్రీగా లభిస్తుండడంతో చాలామంది సిమ్ కార్డులను వాడేసి వాటిని బ్లాక్ చేయకుండానే పక్కన పడేస్తుంటారు. ఒక్కోసారి ఇలాంటివి సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతుంటాయి. అంతేకాదు ఒక్కోసారి మనకు తెలియకుండానే మన పేరుపై కొందరు సిమ్ కార్డ్‌లు తీసుకుంటుంటారు. ఆధార్ దుర్వినియోగం చేసి ఈ తరహా మోసాలకు పాల్పడుతుంటారు. సిమ్ స్వాప్, మోసపూరిత సిమ్ కార్డుల జారీ వల్ల సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈనేపథ్యంలో సిమ్ కార్డ్ జారీ నిబంధనల్ని డాట్ కఠినతరం చేసింది. దీని ప్రకారం సామాన్యులు ఒక ఆధార్ కార్డుతో గరిష్ఠంగా 9 సిమ్‌కార్డులు తీసుకొనే సదుపాయం మాత్రమే ఉంది. బల్క్‌లో సిమ్ కార్డులు తీసుకోవడాన్ని కూడా నిషేధించింది

**సిమ్ కార్డులు ఎన్ని ఉన్నాయి?**

తమ ఆధార్ కార్డు పేరిట ఎన్ని సిమ్‌కార్డులు ఉన్నాయో తెలుసుకునేలా డాట్.. టెలికాం అనలిటిక్స్ ఫర్ ఫ్రాడ్ మేనేజ్‌మెంట్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అనే ప్లాట్‌ఫామ్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో మీ ఆధార్ కార్డ్‌పై ఎన్ని సిమ్ కార్డులు జారీ చేశారో తెలుసుకోవచ్చు. అంతేకాదు మొబైల్‌ను ఎవరైనా చోరీ చేసినా, పోగొట్టుకున్నా దాన్ని బ్లాక్ చేసుకునేలా అవకాశం ఉంది. ఇందుకోసం ముందుగా వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. అందులో ' కింద కనిపించే ఆప్షన్లలో 'Know your mobile connections పై క్లిక్ చేయండి. తర్వాత మీ మొబైల్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేయగానే మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయగానే ఆ యూజర్ పేరిట ఉన్న మొబైల్ నంబర్ల జాబితా ప్రత్యక్షమవుతుంది. అందులో ఉన్న ఫోన్ నంబర్లు మీవేనా? కాదా? చెక్ చేసుకోండి. ఒకవేళ మీవి కాకపోతే వెంటనే అక్కడే బ్లాక్ చేసేయొచ్చు.

## గృహ రుణాన్ని ఆమోదించే ముందు
# బ్యాంకులు ఏమేం చూస్తాయ్?






సొంత ఇంటిని పొందడానికి చాలా బడ్జెట్, దీర్ఘకాలిక ప్రణాళిక, దూరదృష్టి లాంటివి ఎంతో అవసరం. సాధారణంగా ఎక్కువ మంది బ్యాంకు రుణంతో ఇంటిని కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తారు.

భారత్‌లో ఇంటిపై రుణం పొందడం అంత తేలికైన పనికాదు. ఇంటి రుణం అనేది చాలా పెద్ద అప్పు. కాబట్టి బ్యాంకులు రుణం ఇచ్చేటప్పుడు దరఖాస్తుదారుడి చాలా ఆర్థిక విషయాలను పరిగణనలోకి తీసుకుంటాయి. కొన్నిసార్లు ఒకే క్రెడిట్ స్కోర్ ఉన్న ఇద్దరు వ్యక్తులు తమ ఇంటి రుణ దరఖాస్తుల విషయంలో వేర్వేరు ఫలితాలను పొందొచ్చు. ఇంటి రుణం ఒక్క క్రెడిట్ స్కోరుతోనే కాకుండా అనేక అంశాలతో ముడిపడి ఉంటుంది. ఇంటి రుణం ఆమోదించే ముందు బ్యాంకులు పరిగణించే ముఖ్యమైన విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ముందే రుణాలుంటే..**

ఇంటి రుణ దరఖాస్తుదారుడు ఇప్పటికే రుణాలు కలిగి ఉండి, ఈఎంఐలు చెల్లిస్తున్నట్లయితే అతని ఇంటి రుణ అర్హత తగ్గుతుంది. రుణాలు తీసుకుని రీపేమెంట్స్ సరిగ్గా చేయనివారిని ఆర్థిక సంస్థలు అనుమానాస్పదంగా పరిగణిస్తాయి. అందుచేత సమయానికి %జువీ×% చెల్లించడం ఎంతో ముఖ్యం.

**వయసు**

ఇంటి రుణం మంజూరు చేసే సమయంలో ఆర్థిక సంస్థలు పరిగణించే ముఖ్యమైన అంశం వయసు. 30-50 సంవత్సరాల వయసు గల వ్యక్తులను రుణం పొందడానికి ఉత్తమ అభ్యర్థులుగా బ్యాంకులు పరిగణిస్తాయి. ఎందుకంటే వారికి రుణాన్ని తిరిగి చెల్లించడానికి తగిన సంఖ్యలో పని సంవత్సరాలు మిగిలి ఉంటాయి. రుణాన్ని తిరిగి చెల్లించే ఆదాయ శక్తి సామర్థ్యాలు ఈ వయసులో ఉన్నవారికి అధికంగా ఉంటాయని బ్యాంకుల నమ్మకం.

**స్థిరత్వం**

ఇంటి రుణాన్ని ఆమోదించే ముందు ఆర్థిక సంస్థలు వ్యక్తి స్థిరత్వం కోసం చూస్తాయి. ఉద్యోగాలు మారుతూ ఉండే వ్యక్తుల పట్ల బ్యాంకులు ప్రతికూల అభిప్రాయాన్ని కలిగి ఉంటాయి. సందేహాస్పదమైన ట్రాక్ రికార్డు ఉన్న కంపెనీలో పనిచేసే వ్యక్తులకు రుణాలు ఇవ్వడానికి ఆర్థిక సంస్థలు వెనకాడతాయి. కనీసం 3 సంవత్సరాలు ఒకే సంస్థలో పనిచేస్తున్న వ్యక్తులను ఇష్టపడతాయి. ఒక వ్యక్తి సంస్థలో ఎంత ఎక్కువ కాలం పనిచేస్తే, రుణం పొందే అవకాశాలు అంత మెరుగ్గా ఉంటాయి.

**వృత్తి**

గృహ రుణాన్ని అంచనా వేసేటప్పుడు పరిగణనలోకి తీసుకునే ముఖ్యమైన అంశాలలో వృత్తి ఒకటి. ఎందుకంటే, తిరిగి చెల్లించే సామర్థ్యం వ్యక్తికి సంబంధించిన ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. స్థిరమైన ఉద్యోగం, స్థిర ఆదాయం ఉన్న వ్యక్తులకు రుణం ఇవ్వడంలో ప్రాధాన్యం ఉంటుంది. ప్రభుత్వ/ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు.. వారి ఉద్యోగాల స్థిరత్వం కారణంగా బ్యాంకులు ప్రాధాన్యం ఇస్తాయి. అలాగే, ప్రముఖ సంస్థల్లో పనిచేసే వైద్యులు, లాయర్లు, ఇంజనీర్లు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు ఇంటి రుణాన్ని పొందేవారిలో రెండో వరుసలో ఉంటారు. స్వయం ఉపాధి పొందే వ్యక్తులు, కాంట్రాక్టర్లకు రుణం మంజూరు చేసేటప్పుడు ఆర్థిక సంస్థలు తగు జాగ్రత్తలు తీసుకుంటాయి. అలాంటి వారు అకౌంట్ పుస్తకాలూ, గత కొద్ది ఏళ్ల %×=% లాంటివి సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడి ప్రస్తుత జీతంతో పాటు రాబోయే సంవత్సరాల్లో వేతనం పెరుగుదల ఇంటి రుణం పొందడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

**జీవిత భాగస్వామి ఆదాయం**

దరఖాస్తుదారుడి జీవిత భాగస్వామి ఆదాయాన్ని బట్టి, ఉమ్మడి ఇంటి రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనివల్ల రుణ అర్హత పెరగడమే కాకుండా, రుణం కూడా అధికంగా మంజూరయ్యే అవకాశం ఉంటుంది. మీకు ఒకటి కంటే ఎక్కువ ఆదాయ వనరులు ఉన్నందున, ఇది మెరుగైన రీపేమెంట్ సామర్థ్యాన్ని సూచిస్తుంది. భార్య పేరు మీద ఇంటి రుణం మంజూరయితే.. వడ్డీ సాధారణ రేటు కంటే ఐదు బేసిస్ పాయింట్లు తక్కువ ఉంటుంది.

**ఆస్తి ఉండే ప్రదేశం..**

రుణం వేగంగా మంజూరు చేయడానికి ఆస్తి (ఇల్లు) ఉండే ప్రాంతం/ ప్రదేశం కూడా బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటాయి. త్వరగా విక్రయించగల ప్రదేశంలో ఉన్న ఆస్తిని బ్యాంకులు మేలైనదిగా చూస్తాయి. దూరంగా ఉన్న నివాసాలతో పోలిస్తే.. పాఠశాలలు, షాపింగ్ ప్లాజాలు, రైల్వే స్టేషన్, ఆసుపత్రులకు సమీపంలో సౌకర్యంగా ఉండే ఆస్తులపై రుణం పొందే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఆస్తి చాలా దూరంలో ఉంటే, బ్యాంకులు రుణాన్ని ఆమోదించడంలో వెనకాడతాయి. వీటితో పాటు దరఖాస్తుదారుడి క్రెడిట్ స్కోరు, డౌన్ పేమెంట్ మొత్తం, రుణ కాలవ్యవధి లాంటివి కూడా రుణ ఆమోదంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.01 | ₹ 5.12 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹66,500 (22 క్యారెట్లు) | ₹72,550 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹67,050 (22 క్యారెట్లు) | ₹73,150 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 95,600

## 56 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీకి ఆమోదం.. సంతోషంలో మస్క్ డ్యాన్స్

టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కు 56 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీని ఇచ్చేందుకు ఇన్వెస్టర్లు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల జరిగిన సాధారణ వార్షిక సమావేశంలో దీనికి ఆమోదముద్ర పడటంతో.. ఆయన సంపద భారీగా పెరగవచ్చని తెలుస్తోంది. దీనితర్వాత మస్క్ సంతోషంతో డ్యాన్స్ చేస్తోన్న వీడియో ఎక్స్‌లో వైరల్ అయింది. ఆ క్లిప్‌లో వేదిక పైన ఆయన ఎంతో సంతోషంగా కనిపించారు. అక్కడున్నవారు మస్క్, మస్క్ అంటూ కేకలు వేస్తుంటే.. స్టేజ్‌పై కాలు కదిపారు.ఎలాన్ మస్క్ 2018లో అన్నిరకాల ప్రయోజనాలు కలిపి 55 బిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుకున్నారు. కార్పొరేట్ చరిత్రలో ఇదే అత్యధిక పారితోషికం. దీంతో ఆయన ప్రపంచ కుబేరుల్లో ఒకడిగా నిలిచారు. మస్క్‌కు మరీ అధిక వేతనం చెల్లించారంటూ, టెస్లా వాటాదార్లలో ఒకరైన రిచర్డ్ టోర్నెట్టా.. డెలావర్ కోర్టును ఆశ్రయించారు. 'ప్రపంచంలోనే అత్యంత ప్రతిభావంతుడైన పారిశ్రామికవేత్త, తన విలువైన సమయాన్ని కంపెనీ కోసం వెచ్చించాలనే ఉద్దేశంతోనే అంత మొత్తం చెల్లించామ'ని టెస్లా డైరెక్టర్ల తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. అయితే కోర్టులో ఆయనకు వ్యతిరేకంగా తీర్పు వెలువడింది. అంత వేతనానికి ఆయన అనర్హుడని ఆదేశాలు ఇచ్చింది. కొద్దినెలల క్రితం వచ్చిన ఆ తీర్పు నేపథ్యంలో అదే భారీ ప్యాకేజీని ఇచ్చేందుకు ఇప్పుడు ఇన్వెస్టర్లు ఆమోదించడం గమనార్హం.



## మైక్రోసాఫ్ట్ విజయం వెనుక భారత్..

భారత్‌తో తనకున్న అనుబంధం గురించి ప్రతీ సందర్భంలోనూ చెబుతుంటారు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తాజాగా జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ విషయంపై మాట్లాడారు. మైక్రోసాఫ్ట్ విజయం వెనక భారతీయుల కృషి ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కొన్ని ఇతర అంశాలపైనా వీరు చర్చించుకున్నారు.నిఖిల్ కామత్ తాజాగా ఓ పాడ్‌కాస్ట్ సిరీస్‌ను ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్ మొదటి గెస్ట్‌గా వచ్చిన బిల్‌గేట్స్ మాట్లాడుతూ "భారత్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఇక్కడినుంచే నైపుణ్యమున్న గ్రాడ్యుయేట్లను మైక్రోసాఫ్ట్‌లో నియమించుకున్నాం. వారిని సియాటెల్ తీసుకెళ్లాం. తర్వాత వారు మళ్లీ భారత్‌కు ఇచ్చి డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పారు. ప్రస్తుతం ఇవి నాలుగు ప్రదేశాల్లో ఉన్నాయి. ఇందులో 25వేల మంది విధులు నిర్వర్తిస్తున్నారు. మైక్రోసాఫ్ట్ విజయంలో భాగమైన చాలామంది అద్భుతమైన వ్యక్తులు భారత్ నుంచి వచ్చినవారే" అని బిల్‌గేట్స్ అన్నారు."ఇలా వచ్చినవారిలో నేడు అగ్రస్థానంలో ఉన్న సత్య నాదెళ్ల ఇప్పుడు మైక్రోసాఫ్ట్ సీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నా డిజిటల్ కెరియర్ ప్రారంభంలో భారత్‌తో ఉన్న అనుబంధం ఇప్పుడు కీలకంగా మారింది" అని గేట్స్ అన్నారు. అయితే ఇప్పటికీ భారత్ పేదరికాన్ని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. కృత్రిమ మేధ వినియోగం గురించి మాట్లాడుతూ.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగంపై ఏఐ ప్రభావం ఉంటుందని వస్తున్న వాదనలను గేట్స్ తోసిపుచ్చారు. కీలకమైన రంగాల్లో ఏఐ తోడు నిలవడమే కాకుండా, ఉత్పాదకతను పెంచడంలో సాయపడుతుందని ఏఐ గురించి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## ఐపీఓకు హ్యుందాయ్ రెడీ.. సెబీకి పత్రాల సమర్పణ

దిల్లీ: దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుందాయ్ భారత విభాగం పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు సిద్ధమైంది. 3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.25,000 కోట్లు) సమీకరణ నిమిత్తం మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది.
సెబీ ఆమోదం లభిస్తే.. ఎల్ఐసీ ఐపీఓ (రూ.21,000 కోట్లు)ను అధిగమించి దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా ఇది నిలుస్తుంది.
హ్యుందాయ్ ఐపీఓ మొత్తం ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన జరగనుంది. ఐపీఓలో భాగంగా 142,194,700 (14.21 కోట్ల) ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఫ్రెష్ షేర్ల జారీ ఉండదు. 1996లో భారత్‌లో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ ప్రస్తుతం 13 మోడళ్లను విక్రయిస్తోంది. గత ఏడాది మేతో పోలిస్తే ఈ ఏడాది మేలో 7% వృద్ధితో 63,551 వాహనాలను ఇది విక్రయించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లలోకి వస్తున్న తొలి వాహన కంపెనీ కూడా ఇదే అవుతుంది. 2003లో జపాన్ వాహన దిగ్గజం మారుతీ సుజుకీ ఎక్స్ఛేంజీల్లో నమోదైన సంగతి తెలిసిందే.

# తొలిసారి బయటకు కేట్ మిడిల్టన్.. క్యాన్సర్ చికిత్సపై భావోద్వేగ పోస్టు..!



లండన్: బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ (%ఖ్వ వీఅఎఎ్రీవ్‌శీఅ%) క్యాన్సర్ (%ఋఅఎవతీ%) బారినపడిన సంగతి తెలిసిందే. మార్చిలో ఈ వ్యాధి నిర్ధరణ ప్రకటన చేసినప్పటినుంచి ప్రజా జీవితానికి దూరంగా ఉన్న ఆమె..

తొలిసారి బయటకు వచ్చారు. దేశ రాజధాని లండన్‌లో నిర్వహించిన 'ట్రూపింగ్ ది కలర్' వేడుకలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పరేడ్‌లో తన పిల్లలతో కలిసి బగ్గీలో కూర్చుని కనిపించారు. అంతకుముందు 'ఎక్స్' వేదికగా ఆమె ఓ భావోద్వేగ పోస్టు పెట్టారు.

"క్యాన్సర్ చికిత్స మరికొన్ని నెలలు కొనసాగే అవకాశం ఉంది. ఇప్పటికే పురోగతి కనిపిస్తోంది. కానీ, కీమోథెరపీ చేయించుకుంటున్న వారికి తెలుసు.. జీవితంలో మంచి, చెడ్డ రోజులు ఉంటాయని. కొన్ని రోజులు బలహీనంగా, అలసిపోయినట్లు అనిపిస్తుంది. శరీరానికి విశ్రాంతి అవసరమవుతుంది. మరికొన్ని సందర్భాల్లో ఆరోగ్యంగా, బలంగా ఉన్నప్పుడు.. మంచి అనుభూతిని సొంతం చేసుకోవాలనుకుంటా. ఈ క్రమంలోనే రాజు అధికారిక పుట్టిన రోజు పరేడ్‌కు హాజరవుతున్నా. మరికొన్ని ప్రజా కార్యక్రమాల్లోనూ భాగం కావాలనుకుంటున్నాను. అయితే.. నేనింకా కష్టాల నుంచి బయటపడలేదని తెలుసు. అనిశ్చిత పరిస్థితుల్లో ఎలా ఓపికగా ఉండాలో నేర్చుకుంటున్నాను. నా శరీరం చెప్పే మాటలు వింటున్నా. నయం కావడానికి సమయం పడుతుందనే విషయం అర్థంచేసుకున్నా. ఈ కష్టకాలంలో అండగా నిలుస్తోన్న అందరికీ కృతజ్ఞతలు. మీ తోడ్పాటు నా ప్రపంచాన్ని మార్చేసింది' అని కేట్ మిడిల్టన్ పేర్కొన్నారు.

క్యాన్సర్‌తో పోరాడుతున్నవారు, వారి కుటుంబీకుల విషయంలో ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ ప్రకటన అర్థవంతంగా ఉందని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు. "తాము అదేవిధమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు కేట్ మాటల్లో వారు గుర్తిస్తారు. ఆమె నుంచి జీవితంపై ఆశ, ప్రేరణను పొందుతారు" అని కేట్ పోస్టుపై స్పందించారు. దేశం మొత్తం ఆమె వెనక ఉందన్న విషయం తెలుసని చెప్పారు.

ఏంటీ ట్రూపింగ్ ది కలర్..?

'ట్రూపింగ్ ది కలర్' అనేది ఏటా నిర్వహించే పరేడ్. బ్రిటన్ రాజు అధికారిక పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. రాజ కుటుంబానికి చెందిన దాదాపు అందరూ దీనికి హాజరవుతారు. సైనిక సంపత్తి, రాజ వైభవాన్ని ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తోంది. బకింగ్ హామ్ ప్యాలెస్ నుంచి హార్స్ గార్డ్స్ పరేడ్ వరకు కవాతు సాగుతుంది. ఈనేపథ్యంలో ఇప్పటికే లండన్ వీధుల్లో సందడి నెలకొంది.

## పుణె కారు ప్రమాదం.. మైనర్‌కు బెయిల్ మంజూరులో లోపాలు!



మహారాష్ట్రలోని పుణెలో నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా ఇద్దరు ఐటీ ఉద్యోగుల మృతికి కారణమైన బాలుడికి (17) జువనైల్ జస్టిస్ బోర్డు %15 గంటల్లోనే బెయిల్ మంజూరుచేయడం తీవ్ర విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. 300 పదాల్లో ప్రమాదంపై వ్యాసం రాయాలని, 15 రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులతో పనిచేయాలంటూ విధించిన బెయిల్ షరతులు చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే బోర్డులోని ఇద్దరు నాన్‌జ్యుడీషియల్ సభ్యుల పనితీరుపై విచారణ చేపట్టేందుకు రాష్ట్ర మహిళాశిశు అభివృద్ధి (%ఔజణ%) విభాగం ఏర్పాటుచేసిన కమిటీ నివేదికలో పలు విషయాలు వెలుగుచూశాయి. బెయిల్ వ్యవహారంలో అనేక విధానపరమైన లోపాలు, నిబంధనలు పాటించకపోవడం వంటివి కమిటీ గుర్తించినట్లు ఓ అధికారి వెల్లడించారు.

**పుణె వైద్యుడి వెనుక పెద్ద నెట్‌వర్క్**

"నిందితుడికి బెయిల్ మంజూరు సమయంలో జేజేబీలో ఒక్క సభ్యుడు మాత్రమే ఉన్నారు. మరుసటిరోజు మరొకరు తన సమ్మతి తెలియజేశారు. నిబంధనలు పాటించకపోవడం, దుష్ప్రవర్తన వంటివి ఈ ఇద్దరు సభ్యుల విషయంలో కమిటీ గుర్తించింది. లోపాలు స్పష్టంగా ఉన్నందునే జేజేబీ బెంచ్ మరుసటిరోజు బెయిల్‌ను రద్దు చేసినట్లు విచారణలో తేలింది" అని అధికారి తెలిపారు. సభ్యులిద్దరి వాంగ్మూలాలనూ కమిటీ నమోదు చేసిందని చెప్పారు. ఈ క్రమంలోనే ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేశామని, నాలుగైదు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించామని డబ్ల్యూసీడీ కమిషనర్ తెలిపారు. జేజేబీలో ఒక జ్యుడీషియల్, ఇద్దరు నాన్‌జ్యుడీషియల్ సభ్యులు ఉంటారు. నాన్‌జ్యుడీషియల్ సభ్యులను రాష్ట్ర మహిళాశిశు అభివృద్ధి విభాగం నియమిస్తుంది.

జనంసాక్షి
# జాతీయం అంతర్జాతీయం

## 'మౌస్ జిగ్లింగ్' చేస్తున్నారని ఉద్యోగులపై కంపెనీ వేటు..
### ఇంతకీ ఏంటిది?

ఉద్యోగం చేస్తున్నట్లు నమ్మిస్తున్న వారిపై అమెరికాకు చెందిన ప్రముఖ బ్యాంక్ వెల్స్ ఫార్గో కఠిన చర్యలు తీసుకుంది.
విధులు నిర్వర్తిస్తున్నట్లు నమ్మించేందుకు చాలామంది ఉద్యోగులు "మౌస్ జిగ్లింగ్" కు పాల్పడినట్లు గుర్తించింది. దీంతో వెంటనే వారిని విధుల నుంచి తొలగించింది. ఇంతకీ ఏంటా మౌస్ జిగ్లింగ్? ఈతరహా మోసానికి పాల్పడిన ఉద్యోగులను సదరు కంపెనీ ఎలా గుర్తించింది?
ఎక్కువసేపు స్క్రీన్ వాడకుండా ఉంటే సిస్టం స్లీప్ మోడ్‌లోకి వెళ్తుంది. అయితే ఇలా స్లీప్ మోడ్‌లోకి వెళ్లకుండా నియంత్రించే పరికరమే ఇది. మానవ ప్రమేయం లేకుండానే మౌస్ కర్సర్‌ని యాక్టివేట్ చేస్తుంటుంది. ఐటీ కంపెనీల్లో ఉద్యోగులకు ఇంటినుంచి పని చేసే సదుపాయం ఉంది. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏదైనా పని మీద ఎక్కువసేపు బయటకు వెళ్లాల్సివచ్చినా లేదా ఇంకేదైనా పని ఎదురైనా కంప్యూటర్‌ను యాక్టివేట్‌గా ఉంచేందుకు దీన్ని ఉపయోగిస్తుంటారు. ఇది నిరంతరంగా మౌస్‌ను కదిలిస్తుంటుంది. దీంతో ఉద్యోగులు పనిచేస్తున్నారని కంపెనీ భ్రమించే అవకాశం ఉంది. కంపెనీకి సంబంధించిన కంప్యూటర్‌లో మౌస్ జిగ్లింగ్‌కి సంబంధించి ఎలాంటి అనధికార యాప్‌లు ఉన్నాయో, లేదో తనిఖీ చేయండి. మౌస్ జిగ్లర్‌లు కేవలం మౌస్‌ను మాత్రమే కదిలిస్తాయి. ఎటువంటి సందేశాలకు ప్రతిస్పందించవు. కాల్‌లో పాల్గొనడం వంటి పనులు చేయలేవు. మౌస్ కదలికలను ప్రత్యేకమైన యాప్‌లు, సాఫ్ట్‌వేర్‌ల ద్వారా ట్రాక్ చేయొచ్చు.



# సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్ లకు స్పందించ వద్దు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం,జూన్15(జనంసాక్షి):** ఎస్బీఐ యూనో అప్లికేషన్స్ ఉపయోగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్ లను స్పందించి మోస పోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఏ బ్యాంక్ అయినా అప్ డేట్ కోసం వివరాలు అడగవని, మోసపూరిత మెసేజీలలో వచ్చిన లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాగాళ్లు డాటాలో ఉన్న ఫోన్ నంబర్ల అధారంగా మీ అకౌంట్ లో రివార్డ్ నగదు జామ అవుతుందని, మీ కేవైసీ అప్‌డేట్ కాలేదని.., మీ ఎస్బీఐ యోనో అకౌంట్ బ్లాక్ అయిందని, అన్ బ్లాక్ కోసం పాన్ కార్డ్ నంబర్ లింకులో నమోదు చేస్తే అప్ డేట్ అవుతుందని మెసేజ్ పంపిస్తూ మోసం చేస్తున్నారని తెలిపారు. మెసేజ్ లకు స్పందించి లింక్ ఓపెన్ చేసిన బాధితుల యూజర్ ఐడీ, పాస్ వర్డ్ ఎంటర్ చేసున అనంతరం వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయడంతో 60 శాతం అప్ డేట్ అయిందని తర్వాత పాన్ నంబర్ ఎంటర్ చేయగా 70 శాతం అని చూపిస్తుందని,ఆ తర్వాత మళ్ళీ ఓటిపి రావడంతో ఓటీపీ ఎంటర్ చేయడంతో 90 శాతం చూపించి కొద్దిసేపటి తర్వాత 100 శాతం అప్ డేట్ అయినట్టుగా చూపిస్తుందని తెలిపారు. 100 శాతం అప్ డేట్ చూపగానే విడతల వారీగా బాధితుని అకౌంట్ నుంచి నగదు కట్ అయినట్టుగా మెసేజ్ వస్తుందని తెలిపారు. దింతో డబ్బులు పోయినట్లు తేరుకుంటున్న బాధితులు తాము మోసపోయామని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్‌నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే నగదును రికవరీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# ఖమ్మం నూతన కలెక్టర్ గా బదిలీ పై ముజామిల్ ఖాన్



**ఖమ్మం , జూన్ 15 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన కలెక్టర్ గా పెద్దపల్లి కి చెందిన ముజామ్మిల్ ఖాన్ నియమితు లయ్యారు. కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి పాటిల్ నియమితులయ్యారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ సురభి బదిలీ అయ్యారు. వనపర్తి జిల్లా కలెక్టర్ గా వెళ్ళనున్నారు.ఖమ్మం అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఖమ్మం నుండి బదిలీపై జగిత్యాల కలెక్టర్ గా వెళ్ళనున్నారు..

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ అభినందన సభ



**కరీంనగర్ బ్యూరో, జూన్ 15 (జనంసాక్షి) :** తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల సమస్యల సాధనకు తన వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెచ్.వేణుగోపాల్ హామి యిచ్చారు. కరీంనగర్ శ్వేత వేడుకల మందిరంలో ఉత్తర తెలంగాణ ఇండేన్ వంటగ్యాస్ డీలర్ల అధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. రామగుండం శ్రీమయి గ్యాస్ నిర్వహకునిగా గత మప్పై సంవత్సరాల కాలంలో కష్టమర్ల అభీష్టానికి అనుగుణంగా సేవలందించి తమ సంస్థ మంచి పేరు తెచ్చుకుందని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులతో వున్న సహచర్యం వల్ల అయిల్ కంపనీకి చెందిన సమస్యలతో పాటు డీలర్ల సమస్యల పరిష్కా రానికి క్రుషి చేసానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలకు గాను రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చొరవతో ప్రభుత్వ సలహాదారుగా అవకాశం పొందానని ఈ అవకాశాన్ని పూర్తిగా ప్రజా శ్రేయస్సుకు ఉపయోగిస్తానని తెలిపారు. ఉత్తర తెలంగాణ ఇండేన్ డీలర్లు సాటి డీలరుగా పదోన్నతి పొందిన సందర్భంగా ఘన సత్కారం అందించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. సభాధ్యక్షులు సీనియర్ ఇండేన్ డీలర్ పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ... వేణుగోపాల్ యల్పీజి రంగానకి ఇతోధికంగా సేవలు అందించడమే కాక ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక సంవత్సరాల కాలం సేవచేశారని సుదీర్ఘ కాల కాంగ్రెస్ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రభుత్వ పదవి పొందారని వివరించారు. ఈ సందర్భంగా గ్యాస్ డీలర్లు వెణుగోపాల్‌కు ఘన సత్కారం అందించారు.ఈ సమావేశంలో సికింద్రాబాద్ ఇండేన్ ఏరియా డివిజనల్ మేనేజర్ సీతేష్ కిషన్, చీప్ మేనేజర్ యన్.సుబ్బారావు, కరీంనగర్ విక్రయ విభాగం ఒకటి, రెండు అధికారులు మిట్ట మహేశ్, సురేశ్, సీనియర్ డీలర్లు పనకంటి శ్రీధర్, రాంరెడ్డి, శ్రీచరణ్, రాధక్రిష్ణ, భాగ్యలత, సుభాష్ రావు, గట్టు రాజయ్య, ప్రవీణ్, వామన్ రావు, సుభాష్ రావు, వెంగలరావు, వెంకటేశ్వర్ రావు (బుజ్జి) వెంకట్, భాస్కర్, రాజ్ కుమార్, రాజిరెడ్డి, మేనేజర్లు మధుసూదనరావు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల అంశం ఆర్థికం కాదు.. సామాజికం

## ఆయేశా సుల్తానా

### రిజర్వేషన్ల చరిత్ర, నేపథ్యం, అమలు నేడు రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళు అంశంపై సదస్సు



**ఖమ్మం అర్బన్, జూన్ 15 (జనంసాక్షి):** స్వాతంత్ర్యం కన్నా పూర్వం, స్వాతంత్ర్యం అనంతరం కూడా మన దేశంలో రిజర్వేషన్లు అమలు అయ్యేవి. వాడూ-నేడూ కూడా రిజర్వేషన్లు కేవలం ఆర్థికం అనే స్థితిగతులు చూసి, ఆయా వర్గాలకు ఇవ్వలేదు. శతాబ్దాల సామాజిక అణచివేత, వివక్షతకు గురైనా బడుగు, బలహీన వర్గాలకు సాధికారత కోసం కల్పించబడ్డవి రిజర్వేషన్లు..ప్రస్తుతం రిజర్వేషన్ల ఉద్దేశ్యం, అర్థాన్ని పాలకులు వేరే వరమార్థం అనగా ఆర్థికం మాత్రమే అని వరిమితం చేశారు. రిజర్వేషన్లు అంటే, రిజర్వేషన్లు తీసుకొనని వర్గాలు అంటే ద్వేషం ప్రబరి-రిజర్వేషన్లు రద్దు కోసం డిమాండ్ చేసే కుట్రను కొన్ని దశాబ్దాల నుంచే దేశంలో అగ్రవర్ణాలు, అగ్రవర్ణాల చేతుల్లోని పార్టీలు అమలు చేస్తూ వస్తున్నారు. ఉదాహరణకు మండల్కు పోటీగా తలెత్తిన కమండల్ ఉద్యమం మంచి తార్కాణం. ఈ సోదంతా దేనికీ? అంటే... రిజర్వేషన్లను నిర్వీర్యం చేయడం గురించి రిజర్వేషన్లు రద్దు చేస్తే తలెత్తే వరిణామాలు ఎదుర్కొనే బదులు రిజర్వేషన్లనే నిర్వీర్యం చేస్తే పోలా? ఓ గీతను చెరిపేయకుండా దానిని చిన్నగీతగా చూపించాలంటే ఆ ప్రక్కనే మరో పెద్ద గీత గీయడం వరిష్కారం. ఈ విధంగానే పాలకులు రిజర్వేషన్లను ఇప్పుడిప్పుడే రద్దు చేయకుండా దానిని నిర్వీర్యం చేసే క్రమంలో, ప్రణాళికతో భాగంగా - అగ్రవర్ణాల పేదలకు సైతం రిజర్వేషన్లు ఎ ప్రకటించడం, అమలు చేయడం మనం చూస్తూ ఉన్నాము.ఇదిలా ఉంచితే రిజర్వేషన్లు అనలు SC, ST ఇతర BC వర్గా లకు వారి దామాషా ప్రకారం లభిస్తున్నాయా? లేదు కదా... అలాగే అనేక కమిటీలు, కమీషన్లు, ముస్లిం, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాల్సి ఆవశ్యకత ఉందంటే మతవరంగా ఇవ్వం పైగా రద్దు చేస్తాం... అంటున్నారు మన పాలకులు. కాబట్టి రిజర్వేషన్ల పరిరక్షణకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల పెంపుదలకు, ముస్లిం, మైనారిటీల సాధికారతకు రిజర్వేష్ణ కల్పనకు దేశంలో కులగణన కార్యక్రమం వెంటనే చేపట్టాల్సి ఉంది.కావున మనం దీని కోసం ఓ కార్యాచరణ, ఉద్యమం, పోరాటంకు రూపకల్పన చేయాలి. రిజర్వేషన్లు ఆర్థికం కాదు... సామాజికం అని స్పష్టం చేయాలి. అదే విధంగా ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్లు ప్రకటించిన విధంగా ఎ అమలు చేస్తున్న చందంగా వారి జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలలో తగిన సీట్లు కేటాయించాలి. ప్రస్తుతం గిరిజన (లంబాడీ) రిజర్వేషన్లపై అలుముకుంటున్న ఎ నీలినీడలపై స్పష్ట. పారదర్శకత రావాల్సిన ఆవశ్యకత ఉంది.ఈ చారిత్రక పరిస్థితుల నేపథ్యంలో SC, ST ల వలే BC మైనార్టీలు సంఘటితం కావాలి. రిజర్వేషన్ల పరిరక్షణ, పెంపుదల, ఎవరి జనాభా ఎంతో అంతేశాతం ఎరిజర్వేషన్లు పంపిణీ కావాలి. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత మన ఎజెండాగా ఎ సాగాలి. అలాగే త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో SC, ST ల వలే BC లకు రిజర్వేషన్ల సముచిత, సమంజనమైన తరహాలో అమలు చేయాలి.

**డిమాండ్లు:**
జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి.,సామాజిక అంశంగా మాత్రమే ఆర్థికం ప్రతిపాదికపై రిజర్వేషన్లు ఇవ్వకూడదు , రిజర్వేషన్లపై 50% వరిమితి ఎత్తి వేయాలి.,స్థానిక సంస్థలలోబి.సి.ల రిజర్వేషన్లు పెంచాలి. , రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలి.

# నిరంకుశ ఉపా చట్టాన్ని రద్దు చెయ్యాలి

**హుజురాబాద్, జూన్ 15 (జనంసాక్షి):** అభివృద్ధికి ఆమడ దూరంలో అట్టడుగున దుర్భర జీవితాలను కొనసాగిస్తున్న ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిధిలో పోరాడుతున్న పౌరహక్కుల నేతలు, రచయితలు, సామాజిక ఉద్యమకారులపై "ఉపా"చట్టం క్రింద అక్రమాకేసుల్లో అరెస్టులు చేస్తూ సంవత్సరాల తరబడి జైలు లో బంధిస్తూ, ప్రభుత్వాలు కక్షసాధింపు ధోరణులకు పాల్పడుతున్నాయి హుజురాబాద్ జనసాహితీ కన్వీనర్ ఆవునూరి సమ్మయ్య, సభ్యులు ముక్కెర రాజు, పల్కల ఈశ్వర్ రెడ్డి, రవిశంకర్ శుక్లా లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ...ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతులకు అడ్డుకట్ట వేసేందుకే పాలకులు"ఉపా"చట్టాన్ని ఆయుధంగా చేసుకుని రాజ్యాంగం ద్వారా లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. "ఉపా" చట్టం కింద అరెస్టు కాబడి ఏళ్ళ తరబడి అక్రమంగా నిర్బంధించిన వారిపై చేసిన ఆరోపణలను ప్రభుత్వాలు కోర్టుల్లో నిరూపించ లేకపోతున్నాయి.14 ఏళ్ల క్రితం నాటి అంశాన్ని ఇప్పుడు తిరగదోడి ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్, కాశ్మీర్ కేంద్రీయ విశ్వవిద్యాల యంలో అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్ షౌకత్ హుస్సేన్ లతో పాటు మరికొందరి పై "ఉపా"చట్ట కింద కేసు నమోదుచేసేందుకు అనుమతినివ్వడం అప్రజాస్వామికం, అన్యా యమని అన్నారు. దేశంలోని ప్రజాస్వామికవాదులను, రచయితలను, మేధావులను, హక్కుల కార్యకర్తలను, ప్రగతిశీల విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసేందుకు పాలకులు దుర్వినియోగ పరుస్తున్న"ఉపా" చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన మహిళా హెూంగార్డ్ కు సన్మానం



**ఖమ్మం బ్యూరో,జూన్ 15 (జనంసాక్షి):** ఉద్యోగ విరమణ పొందిన బి.సంధ్యారాణి మహిళా హెూంగార్డు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా పోలీస్ కమిషనర్ కార్యాలయం లోని ఇన్ వర్డ్ సెక్షన్ లో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,%రా=% ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రెటరీ నీరజ మరియు హెూంగార్డ్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండగ పూట పస్తులేనా?

- కాంట్రాక్టు బోధన సిబ్బంది జీతాలు విడుదలగాక ఇక్కట్లు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా



**కొత్తగూడెం, జూన్ 15 (జనంసాక్షి):** ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో కాంట్రాక్ట్ ప్రాదిపదికన పనిచేస్తున్న బోధన సిబ్బంది బక్రీద్ పండుగపూట కూడా పస్తువులుండే పరిస్థితి నెలకొందని, తక్షణమే వారి బకాయి వేతనాలను విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటి అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కూడా జీతాల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసిన బోదన సిబ్బంది ప్రభుత్వం మారితే వారి బ్రతుకులు మారుతాయనుకున్నారు, కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా జీతాలందక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు ప్రాదిపదికన పని చేస్తున్న బోదన సిబ్బందికి జీతాలు అందకపోవటంతో పండుగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెండు నెలల బకాయిలను విడుదల చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి, డీయంఇ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

# మార్క్సిజంతోనే పురోగమనం..

## సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా కార్యాచరణ

## శిక్షణా తరగతుల్లో కూనంనేని

## ప్రజా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి.. బాగం




**ఖమ్మం అర్బన్, జూన్ 15 (జనంసాక్షి):** మార్క్సిజంతోనే దేశం పురోగమిస్తుంది తప్ప మరో ప్రత్యామ్నాయ మార్గం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు -తెలిపారు. కమ్యూనిజం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజున ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సిపిఐ అనే అంశాన్ని కూనంనేని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పలు అంశాలు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని ప్రజల నిస్పష్ట అభిప్రాయం ఎన్నికల సందర్భంగా బహిర్గతం కావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఎన్నికల సందర్భంలోను ఏదో ఒక అంశం రాజకీయాలను ప్రభావితం చేసి గెలుపోటములను నిర్దేశిస్తుందన్నారు. ఒకసారి సానుభూతి ఓట్లు, మరోసారి మతపరమైన ఓట్లు కొన్ని పార్టీలను అధికారంలోకి -తీసుకువస్తున్నాయన్నారు. పాలన పద్ధతులు పేద, అట్టడుగు వర్గాల సంక్షేమం, ఆర్థిక విధానాలు, అభివృద్ధి ఎన్నికల్లో దురదృష్టవశాత్తు ఎజెండా అంశాలుగా రావడం లేదన్నారు. సిద్ధాంతం లేకుండా కొన్ని బూర్జువా పార్టీలు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు సిద్ధాంతం మాత్రమే ప్రజల అవసరాలను గుర్తిస్తుందన్నారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని ఇది తీవ్ర అశాంతికి దారి తీయడంతో పాటు ఆందోళన కలిగిస్తుందని కూనంనేని తెలిపారు. కమ్యూనిజం మాత్రమే ఈ దేశానికి ప్రత్యామ్నాయమని పార్టీని మరింత మరింత విస్తరించాల్సి ఉందని ఆయన తెలిపారు, కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న -నేపథ్యంలో అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షించాలంటే సంస్థాగత నిర్మాణం ప్రధానమైందని ఒకపక్క "ఆందోళనలు, మరో పక్క సైద్ధాంతిక శిక్షణ, సైద్దాంతిక ప్రచారం పార్టీని బలోపేతం చేయనున్నాయని ఆయన తెలిపారు. సువిశాల భారతదేశంలో కుల, మత, ఆర్థిక పరిస్థితులకు అతీతంగా ప్రజలందరినీ ఏక దృష్టితో చూడగలిగిన సిద్ధాంతం కమ్యూనిజం మాత్రమే అన్నారు. పార్టీ బలానికి అనుగుణంగా పోరాట కార్యక్రమం రూపొందించబడాలని ఆయన సూచించారు.

**ప్రజా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి : బాగం**
కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే కమ్యూనిస్టు పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ తరహాలోనే ప్రజా సంఘాలు దైనందిన కార్యాచరణ రూపొందించుకుని అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు. పార్టీ నిర్మాణం పై కేంద్రీకరించి కార్యక్రమాల రూపకల్పన జరిపి అమలు చేయాలని అప్పుడే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందన్నారు. రెండవ ఆరోజు సిపిఐ శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం పార్టీ నిర్మాణం నూతన సవాళ్లు అనే అంశాన్ని ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువా పార్టీల విధానాలు అధికారం లక్ష్యంగా పనిచేస్తున్నాయని అధికారం కోసం ప్రజలను వంచిస్తున్నారని ఆయన తెలిపారు. అచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీలను మరచిపోవడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మరి కొంత కాలం బూర్జువా పార్టీలతో పొత్తు తప్పక పోవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. అతి త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని గ్రామ పంచాయితీలు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, మున్సిపాలిటీలు, సొసైటీలకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ప్రతి ఎన్నికలోను బలానికి అనుగుణంగా విజయం సాధించే దిశగా ఆలోచన చేయాలని హేమంతరావు కోరారు. ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ కార్యక్రమాలపై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రసంగించగా శిక్షణా తరగతులకు జమ్ముల జితేందర్రెడ్డి ప్రిన్సిపాల్గా, శింగు నర్సింహారావు వైస్ ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టంపై అవగాహన

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ నందు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్ర డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మాల్ నందు పని చేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.పది మందికి మించి పనిచేస్తున్న ప్రతి ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు, స్థానిక ఫిర్యాదుల కమిటీ యొక్క అవశ్యకత, దాని యొక్క పరిధిని తెలిపారు.ఆ కమిటీల పని తీరును వివరించారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ సతీష్, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని, షాపింగ్ మాల్ అసిస్టెంట్ మేనేజర్ కాశీ విశ్వనాథ్, డివిజన్ మేనేజర్ సంయుక్త, సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

**మధిర ఆర్.సి జూన్ 15. (జనంసాక్షి)** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మధిర పట్టణంలో మరియు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు మదన పట్నంలో వివిధ ప్రాంతాల్లో మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మధిర అంబేద్కర్ సెంటర్ నందు మాజీ మునిసిపల్ చైర్మన్ మొండితోక నాగరాణి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మొదట అంబేద్కర్ కి పూలమాల వేసి అనంతరం మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణ గుప్తా కేక్ కట్ చేసి జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పిమ్మట వినాయక ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.15వ వార్డులో కోన సుచరిత ఆధ్వర్యంలో బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను వినూత్న రీతిలో నిర్వహించారు దెందుకూరు, ఖమ్మంపాడు చిలుకూరు మాటూరు పేట తదితర గ్రామాల్లో డిప్యూటీ సీఎం బట్టి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం నుండి భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం గా ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రిగా ఉండటం మధిర ప్రజల అదృష్టమని అంతేగాక రానున్న రోజుల్లో మధిర అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కి రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా ఉండడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కో ఆప్షన్స్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, దేవి శెట్టి రంగా, యన్నం కోటేశ్వరరావు, పారుపల్లి విజయకుమార్, మువ్వ వెంకయ్య బాబు, బోల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు,ఆడిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, రంగా శ్రీనివాసరావు, బిట్రా ఉద్దండయ్య, పగిడిపల్లి దేవిడ్,12వా వార్డ్ మాజీ కౌన్సిలర్ పుల్లారి బాబు, చిరపంగి ఆశీర్వాదం, చిరాపంగి శ్యామ్,రెడిపంగి కృష్ణ, గద్దల నాగరాజు( రిటైర్డ్ ఆర్మీ జవాన్ )కటుకూరి రఘు, పల్లె పోగు బుజ్జిబాబు, గట్టిగుండె క్రాంతి, గట్టిగుండె దానయ్య, నన్నేపోగు శీను, కొమ్ము మస్తాన్ గద్దల శివకృష్ణ,కంటి ధరణి, గడ్డం ప్రశాంత్, గద్దల రాకేష్ నందిపాటి చిన్నబాబు మారపోగు వెంకట్, కొత్త పవన్‌కోన సుచరిత, బహటం వనజ,మైలవరపు లక్ష్మి,తేజస్విని, గద్దల రూతమ, మేదర యశోద మొదలవారు పాల్గొన్నారు.






# డబుల్ జోష్‌లో అమెరికా..!

## మరో వరల్డ్‌కప్ బెర్తు ఖరారు

పొట్టి ప్రపంచకప్‌లో ఆతిథ్య అమెరికా జట్టు చరిత్రను తిరగరాసింది. సొంతగడ్డపై సంచలన విజయాలతో క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచిన యూఎస్ఏ జట్టు.. సూపర్ 8లో అడుగుపెట్టి రికార్డు సృష్టించింది. ఫ్లోరిడాలో వాన కారణంగా ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దు కావడంతో మొనాక్ పటేల్ బృందం దర్జాగా రెండో రౌండ్‌కు చేరింది. అంతేకాదు ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టు.. రెండేండ్ల తర్వాత జరుగబోయే టీ20 వరల్డ్ కప్ 2026 పోటీలకు సైతం యూఎస్ఏ అర్హత సాధించింది. అవును.. భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో అమెరికా ఆడనుంది. తొమ్మిదో సీజన్‌లో సూపర్ 8కు క్వాలిఫై అయిన ఎనిమిది జట్లకు నేరుగా బెర్తు దక్కనుంది. 20 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో.. మిగతా 12 బెర్తులు వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీల ద్వారా ఖరారు కానున్నాయి.



### అమెరికా గెలుపు గుర్రం

ఇంతకుముందు ఆటల్లో అమెరికా అంటే ఒలింపిక్స్ మెడల్స్ బాస్కెట్ బాల్, బేస్‌బాల్, ఫుట్‌బాల్ రగ్బీ వంటివే గుర్తుకొచ్చేవి. కానీ, ఇప్పుడు అమెరికా క్రికెట్‌లో సంచలనాలకు కేంద్రమైంది. టీ20 వరల్డ్ కప్ టోర్నీలో ఆ జట్టు ఆటగాళ్ల ప్రదర్శన, వాళ్ల పోరాట పటిమ అందర్నీ అబ్బురపరిచింది. ముఖ్యంగా అండర్ 19లో భారత్‌కు ఆడిన సౌరభ్ నేత్రావల్కర్ అమెరికా గెలుపు గుర్రంగా పేరొందాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన సౌరభ్ ఒరాకిల్ కంపెనీలో జాబ్ చేస్తూనే బౌలర్‌గా ఎదిగాడు. పాకిస్థాన్‌పై 8 పరుగులకే రెండు వికెట్లు తీసిన ఈ స్పీడ్‌స్టర్.. భారత్‌పైనా తన ప్రతాపం చూపించాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే విరాట్ కోహ్లీని.. ఆ తర్వాత రోహిత్ శర్మను ఔట్ చేసి ప్రపంచ స్థాయి బౌలర్ అనిపించుకున్నాడు. దాంతో, 111 పరుగుల ఛేదనలో టీమిండియా టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. అయితే.. స్టాప్ క్లాక్ రూల్స్ ప్రకారం అమెరికాకు ఐదు పరుగుల పెనాల్టీ విధించడం ఆ జట్టు అవకాశాల్ని దెబ్బతీసింది. మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీతో చెలరేగగా.. శివం దూబే సమయోచిత ఇన్నింగ్స్‌తో ఓటమిని తప్పించారు.





# పొరుగు జట్టుకు మెంటార్‌గా.. నయాపైసా తీసుకోని భారత దిగ్గజం

హదరాబాద్ జూన్ 15 (జనం సాక్షి)

పసికూనగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన అఫ్గనిస్థాన్ సంచలనాలకు కేరాఫ్ అయింది. నిరుడు భారత గడ్డపై వన్డే వరల్డ్ కప్‌లో ఆ జట్టు సాధించిన అద్భుత విజయాలు ఓ ఉదాహరణ మాత్రమే. ఆ టోర్నీలో మాజీ చాంపియన్లకు షాకిచ్చిన అఫ్గనిస్థాన్ అబ్బురపరిచే ప్రదర్శన వెనక ఉన్నది ఎవరో తెలుసా.. టీమిండియా మాజీ క్రికెటర్. పేరు అజయ్ జడేజా అవును.. జడేజా 2023లో అఫ్గన్ జట్టుకు మెంటార్‌గా సేవలందించాడు. అయితే.. ఆ పదవితో అతడు భారీగానే ఆర్జించాను అనుకుంటే మాత్రం మీరు పొరపడినట్టే. ఎందుకంటే.. మెంటార్‌గా పనిచేసినందుకు జడేజా అఫ్గన్ బోర్డు నుంచి నయా పైసా తీసుకోకపోవడం గమనార్హం. మెంటార్‌గా జడేజా ఒక్క రూపాయి అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు నసీబ్ ఖాన్(%చీఙంవవఎ ఖష్టుఅ%) ఈమధ్యే వెల్లడించాడు. 'మెంటార్‌గా ఉన్నందుకు డబ్బులు తీసుకోవాల్సిందిగా మేము పలుమార్లు జడేజాను కోరాం. కానీ, అతడు మాత్రం సున్నితంగా తిరస్కరించాడు. మీరు బాగా ఆడడమే నాకు ఇవ్వాలనుకున్న డబ్బు.. పెద్ద రివార్డు అని అంటుండేవాడు' అని నసీబ్ తెలిపాడు. భారత క్రికెట్‌లో గొప్ప ఆటగాడైన జడేజా 8 ఏండ్లు జాతీయ జట్టుకు ఆడాడు. 1992 నుంచి 2000 మధ్య అతడు ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు.

# సెయిలింగ్ రెగెట్టా విజేత నార్తర్న్ కమాండ్

హైదరాబాద్, జూన్ 15 (జనం సాక్షి)

హుసేన్‌సాగర్ వేదికగా జరిగిన ఈఎమ్ఈ సెయిలింగ్ రెగెట్టా చాంపియన్‌షిప్‌లో నార్తర్న్ కమాండ్ జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారంతో ముగిసిన టోర్నీలో నార్తర్న్ కమాండ్ 7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా, సౌత్ వెస్టర్న్ కమాండ్(8), సదరన్ కమాండ్(11) వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఐఎల్‌సీఏ7 విభాగంలో గోవింద్ బైరాగి స్వర్ణ పతకంతో మెరువగా, విష్ణు, యమన్‌దీప్ రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఐఎల్‌సీఏ 6 కేటగిరీలో కిరణ్‌కు పసిడి దక్కగా, ధర్మేందర్‌కు రజతం, గౌతమ్‌కు కాంస్యం లభించాయి. విజేతలకు మేజర్ జనరల్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ శర్మ ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'టోర్నీలో పాల్గొన్న సెయిలర్లందరికీ శుభాకాంక్షలు. దేశంలోని వివిధ ఆర్మీ యూనిట్ల నుంచి ఈ రెగెట్టా టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఇది కేవలం అనుభవం కల్గిన సెయిలర్లకే కాదు.. కొత్త వాళ్లు తమ నైపుణ్యాన్ని పెంచుకు నేందుకు బాగా ఉపయోగపడుతుంది. రానున్న హైదరాబాద్ సెయిలింగ్ వీక్‌లో రాణించడం ద్వారా ఆర్మీ, భారత జట్టులో చోటు దక్కించుకునేందుకు మంచి అవకాశముంది' అని అన్నారు.

# పసికూనపై విజయం..!

## న్యూజిలాండ్ స్టార్ పేసర్ వీడ్కోలు..?



ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్ కప్ టోర్నీని న్యూజిలాండ్ విజయంతో ముగించింది. చివరి లీగ్ మ్యాచ్‌లో పసికూన ఉగాండాపై సూపర్ విక్టరీతో కివీస్ ఇంటిదారి పట్టింది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన న్యూజిలాండ్ చెత్త ఆటతో వెనుదిరగడం ఆ దేశ అభిమానులకు గుండెకోత మిగిల్చింది. కేన్ విలియమ్సన్ సేన సూపర్-8కు క్వాలిఫై కాకపోవడంతో.. ఆ జట్టు స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఉగాండాతో మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన బౌల్ట్ .. ఇదే నా ఆఖరి వరల్డ్ కప్ అని చెప్పేశాడు. దాంతో.. 34 ఏండ్ల బౌల్ట్ టీ20 కెరీర్ ముగిసిందనే వార్తలు ప్రచారమవుతున్నాయి. 'బహుశా ఇదే నాకు చివరి టీ20 వరల్డ్ కప్ టోర్నీ. నేను మీతో చెప్పదలచుకున్నది ఇదొక్కటే. మెగా టోర్నీలో మేము అనుకున్నట్టుగా శుభారంభం దక్కలేదు. ఈ వైఫల్యాన్ని జీర్ణించుకోవడం కష్టమే. రెండో రౌండ్ (సూపర్ 8)కు వెళ్లలేకపోయామేనే బాధలో ఉన్నామంతా. అయితే.. దేశానికి ప్రాతినిధ్యం వహించే చాన్స్ రావడం నా అదృష్టం. ఇది నిజంగా గొప్ప క్షణం' అని బౌల్ట్ భావోద్వేగంతో చెప్పాడు. టీ20 స్పెషలిస్ట్ అయిన బౌల్ట్.. ఐపీఎల్‌లో సూపర్ హిట్ అయ్యాడు. ఫ్రాంచైజీ క్రికెట్ కోసం సెంట్రల్ కాంట్రాక్ట్ సైతం వదులుకున్నాడు. అయితే.. దేశం తరఫున టీ20 వరల్డ్ కప్‌లో ఆడాలనుకున్న బౌల్ట్‌కు న్యూజిలాండ్ క్రికెట్ చాన్స్ ఇచ్చింది. కానీ, ఈ స్టార్ పేసర్ విండీస్ పిచ్‌లపై తన మార్క్ చూపించలేకపోయాడు. ప్రస్తుతం 34 ఏండ్లున్న బౌల్ట్ మరో రెండేండ్లు ఫిట్‌గా ఉండడం, టీ20 జట్టులో ఆడడం అనుమానమే. అందుకనే అతడు ఆఖరి వరల్డ్ కప్ ఆదేశానని చెప్పి ఉంటాడు.



# ముగిసిన భారత్ పోరాటం

## క్వార్టర్స్‌లోనే వెనుదిరిగిన షట్లర్లు

సిడ్నీ జూన్ 15 (జనం సాక్షి)

ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్-500 టోర్నీలో భారత షట్లర్ల టైటిల్ వేట క్వార్టర్స్ పోరుతోనే ఆగిపోయింది. శుక్రవారం జరిగిన పురుషుల, మహిళల, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో మన షట్లర్లు ఓడటంతో భారత్‌కు నిరాశ తప్పలేదు. పురుషుల సింగిల్స్‌లో అగ్రశ్రేణి ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్.. 21-19, 21-13తో నరొక (జపాన్) చేతిలో ఓటమి పాలయ్యాడు. సమీర్ వర్మను 12-21, 13-21తో లిన్ చున్ యీ (చైనీస్ తైపీ) బోల్తా కొట్టించాడు. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 17-21, 12-21 తో పై యు-పొ (చైనీస్ తైపీ)కు తలవంచగా మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కిరెడ్డి జోడీ 12-21, 12-21తో జెన్ బంగ్- వీయా జిన్ (చైనా) చేతిలో ఓడింది.

# పాకిస్థాన్ క్రికెటర్ల 'జీతాలు కట్'..!



## 'సెంట్రల్ కాంట్రాక్ట్' పోయినట్టే..?

పొట్టి వరల్డ్ కప్ టోర్నీ నుంచి నిష్క్రమించిన పాకిస్థాన్ జట్టుకు మరో షాకింగ్ న్యూస్. న్యూయార్క్‌లో భారత్ చేతిలో ఓటమితో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న బాబర్ సేనపనై ఆ దేశ బోర్డు కఠిన చర్యలకు ఉపక్రమించింది. టీమిండియాపై అలవోకగా గెలవాల్సిన మ్యాచ్‌లో చేజేతులా ఓడడంపై మండిపోతున్న పీసీబీ ఆటగాళ్ల జీతాలు కట్ చేసేందుకు సిద్ధమైంది. అంతేకాదు సెంట్రల్ కాంట్రాక్ట్‌లోనూ భారీ మార్పులు చేసేందుకు పూనుకుంటోంది. అమెరికా చేతిలో ఓటమి తర్వాత పాక్ జట్టుకు చిన్న సర్జరీ అవసరం అని చెప్పిన పీసీబీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ.. భారత్‌పై పాక్ ఓటమిని తట్టుకోలేకపోయాడు. బాబర్ బృందానికి పెద్ద ఆపరేషనే చేయాలని మ్యాచ్ అనంతరం అతడు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

### ఎవరెవరికి ఎంత?

ప్రస్తుతం సెంట్రల్ కాంట్రాక్ట్ ద్వారా పాక్ ఆటగాళ్లు భారీగానే ఆర్జిస్తున్నారు. ఎవరెవరికి ఎంత వస్తుందంటే..? గ్రేడ్ -ఏలో ఉన్న బాబర్ ఆజాం, రిజ్వాన్, పేసర్ షాహీన్ అఫ్రిదిలు నెలకు రూ.13.53 లక్షలు సంపాదిస్తున్నారు. గ్రేడ్-బిలో ఉన్న షాదాబ్ ఖాన్, ఫఖర్ జమాన్, హ్యారిస్ రవుఫ్, నసీం షాలకు పీసీబీ నెల నెల రూ.9 లక్షలు ముట్టజెప్తుతోంది. ఇక గ్రూప్ సీ, గ్రూప్ డిలోని ఆటగాళ్లకు రూ.2.25 లక్షల నుంచి రూ.4.5 లక్షలు అందుతున్నాయి.

### స్వల్ప ఛేదనలో..

చిరకాల ప్రత్యర్థి భారత్‌పై అందివచ్చిన విజయాన్ని బాబర్ సేన చేజేతులా వదిలేసింది. బుమ్రా(3/14), పాండ్యా (2/24)ల విజృంభణతో స్వల్ప ఛేదనలో చతికిలబడి తన పరాజయాల పరంపరను కొనసాగించింది. సూపర్ 8 ఆశలు మిణుకుమిణుకుమంటున్న వేళ కెనడా, ఐర్లాండ్ మ్యాచ్‌పై పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ, ఆ పోరు కాస్త వాన కారణంగా రద్దు కావడంతో అమెరికా సూపర్ 8కు వెళ్లగా.. పాకిస్థాన్ ఎలిమినేట్ అయింది. నామమాత్రమైన చివరి లీగ్ మ్యాచ్‌లో బాబర్ బృందం జూన్ 16 ఆదివారం నాడు ఐర్లాండ్‌తో తలపడనుంది.

# పేట జిల్లా కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):
నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో బాగంగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన కలెక్టర్‌గా ప్రభుత్వం సిక్టా పట్నాయక్ నిమమితులయ్యారు.



# కన్నకొడుకునే కడతేర్చిన తల్లి

పటాన్చెరు జూన్ 15 (జనం సాక్షి)

అక్రమ సంబంధాలకు అడ్డుగా వస్తున్నాడని కన్న కొడుకునే కడతేర్చింది తల్లే అని తెలియడంతో స్థానికులంతా ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యారు. ఎవరికైనా ఇస్తే కనీసం పెంచుకునే వారని అలాంటిది కొడుకుని చంపడానికి దానికి చేతులు ఎలా వచ్చాయి అని దుమ్మెత్తి పోశారు. పటాన్ చేరు పోలీసు స్టేషన్ పరిధిలోని ముత్తంగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ నుండి కర్దనూర్ గ్రామానికి పోవు సర్వీస్ దారిలో రాంకీ కన్ స్ట్రక్షన్ ప్రక్కన, ఇంటర్ నేషనల్ స్కూల్ దగ్గరలో ఈ నెల 11న ఉదయం 09.00 గంటల సంయమున గుర్తు తెలియని బాలుని శవము చెట్ల పొదలలో పడి ఉన్నదని ముత్తంగి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు పటాన్ చేరు క్రైమ్ ఇన్స్ పెక్టర్ కేసు నమోదు చేశారు. పటాన్చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, అట్టి గుర్తు తెలియని బాలుని ఆచూకీ గురించి పత్రిక ప్రకటన, సోషల్ మీడియాలో మరియు అన్నీ గ్రూప్ లలో షేరింగ్ చేయగా 13నాడు గుర్తు తెలియని బాలుని ఆచూకీ రామచంద్రపురం అని తెలిసినది. కన్న తల్లే హంతకురాలు అని తెలిసి ఎట్టకేలకు ఆమెను మరియు ఆమె రెండవ భర్తను పోలీసు కస్టడీలోకి తీసుకొని విచారించగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినవి. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోల్కంపేట గ్రామానికి చెందిన కర్రి స్వాతి భర్త కుమార్ గత కొన్ని సంవత్సరాలు క్రితం రామచంద్రాపురం వలస వచ్చి కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం చీమకుర్తి గ్రామానికి చెందిన దొంతూ అనిల్ తో కలిసి కన్నతల్లి తను చేయుచున్న అక్రమ సంబందాలకు అడ్డుగా వస్తున్నాడని అడ్డు తోలగించుకొనుటకు కన్న కొడుకును ఈనెల 10వ తేదీన సాయంత్రము 5.30 గంటల సమయమున గొంతు నులిమి చంపి, తను రెండవ పెండ్లి చేసుకున్నా అనిల్ ను నమ్మించడానికి ఉరివేసుకొని చనిపోయినాడని చెప్పి, ఇద్దరు కలిసి శవాన్ని వారి స్కూటిపై తీసుకొని వచ్చి ముత్తంగి గ్రామ శివారులోని సర్వీస్ రోడ్ ప్రక్కన చెట్ల పొదలలో రాత్రి 11.30 గంటల సమయమున పడవేసి వెళ్ళినట్లు ఒప్పుకున్నారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# పరిశ్రమలకు అనుమతులను నిర్దేశిత సమయంలో అందించాలి

## జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)




జిల్లాలో టిఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయం లోగా అందజెయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఆయన జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న పరిశ్రమ ప్రోత్సహక కమిటి ద్వారా జిల్లాలో టి.ఎస్. ఐ పాస్ చట్టం 2014 ప్రకారం ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా జారీ చేయాల్సిన అనుమతులలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో టి.ప్రైడ్ ద్వారా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన ట్రాన్స్పోర్ట్ యూనిట్లకు పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు. ఎస్సీలకు ట్రాన్స్పోర్ట్ సెక్టార్ లో 13 మందికి, ఎస్టిలకు 45 మందికి, పిహెచ్‌సి కేటగిరీకి చెందిన ఇద్దరికీ పెట్టుబడి సబ్సిడీ మంజూరు చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బాబు రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, భూగర్భ జలవనరుల శాఖ డిడి.రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే సాధ్యం

## ప్రత్యేక అధికారి భూపాల్

న్యాల్ కల్, జూన్ 15, (జనం సాక్షి)




మండల, గ్రామ స్థాయి అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సమస్యలను పరిష్కరించే ఆస్కారం మరింత వేగవంతం చేయవచ్చని మండల తహసిల్దార్, మెటల్ కుంట, మిర్జాపూర్(బి) గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారి భూపాల్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఉత్తరువుల మేరకు ప్రత్యేక అధికారిగా విధుల్లో చేరిన భూపాల్ ఆయా గ్రామాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని, నీటి ఎద్దడి లేకుండా వెను వెంటనే చర్యలు తీసుకోవాలని, స్థానికులు అంటు రోగాల భారిన పడకుండా గ్రామంలో మరింత దృష్టి సారించాలని స్థానిక పంచాయతీ అధికారులకు ఆదేశించారు. తహసీల్దార్ వెంట స్థానిక ఎంపీటీసీ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి ఉన్నారు.

# భాజపా పటిష్టతకు అదెల్లి సేవలు అమోఘం

## హర్యానా గవర్నర్ బండారు దత్తత్రేయ ప్రశంస

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 15(జనం సాక్షి)



సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు నియోజకవర్గ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పటిష్టతకు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ సేవలు అమోగమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. శనివారం చండీగఢ్‌లోని రాజ్ భవన్‌లో అదెల్లి రవీందర్ గవర్నర్ బండారు దత్తాత్రేయని కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. గత 25 సంవత్సరాలుగా పార్టీలు మారకుండా భారతీయ జనతా పార్టీలోనే ఉంటూ పార్టీకి విశేష సేవలు అందించారని గుర్తు చేస్తూ అదెల్లిని గవర్నర్ దత్తాత్రేయ అభినందించినట్లు తెలిపారు. అనంతరం రవీందర్ గవర్నర్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఆయన వెంట రవీంద్రన్నా యువసేన సభ్యులు సాయిరెడ్డి, అదేల్లి శంకరప్రసాద్, పవన్, రాంరెడ్డి, అదేల్లి మహేష్ కుమార్ ఉన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చిన మంత్రి జూపల్లి

వీపనగండ్ల, జూన్ 15 (జనం సాక్షి)



వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి గ్రామంలో ఇదివరకు ఉన్న 90 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నుండి 20 వేల లీటర్ల వాటర్ ట్యాంకు అనుసంధానం చేయడానికి జెసిబి సహాయంతో కాలువ తీసి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడానికి శనివారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరులు సోషల్ మీడియా ఇంచార్జ్ నరసింహ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఇంకా అన్ని విధాల అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని కాంగ్రెస్ మండల నాయకులు మరియు కార్యకర్తలు తెలిపారు.

